



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 16 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | సోమవారం 6 అక్టోబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## తిరుమల తరహాలో
# శ్రీశైలం అభివృద్ధి

- పుణ్యక్షేత్ర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు
- ఏటా లక్షల మంది భక్తులు వస్తున్నారు
- తదనుగుణంగా వసతులు పెంచాలి
- ప్రధాన రహదారులతో అనుసంధానం
- 2 వేల హెక్టార్ల అటవీ భూమి కేటాయించాలని కేంద్రాన్ని అడుగుదాం
- ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దాలి: సీఎం
- 16న ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ఉన్నతాధికారులకు సూచనలు
- వర్చువల్‌గా పాల్గొన్న డిప్యూటీ సీఎం
- శబరిమల, ఇతర ఆలయాలను పరిశీలించి అభివృద్ధి చేద్దామని పవన్ సూచన



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆదివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం అభివృద్ధిపై సమీక్షించారు. దేవదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఏటా లక్షల సంఖ్యలో శ్రీశైలం ఆలయానికి భక్తులు వస్తున్నందున మెరుగైన సదుపాయాలు ఎలా కల్పించాలి, మాస్టర్‌ప్లాన్, అటవీ శాఖ అంశాలపై సమావేశంలో చర్చించారు. ఆలయ అభివృద్ధికి 2 వేల హెక్టార్ల అటవీభూమి కేటాయించాల్సిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ శ్రీశైలానికి వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా, పర్యావరణహితంగా అన్ని రకాలుగా ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు. అందుకోసం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రధానంగా శ్రీశైలానికి జాతీయ రహదారులను అనుసంధానం చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. భక్తులు పెరుగుతున్నందున ఆలయ సమగ్రాభివృద్ధికి సత్వర చర్యలు అవసరమని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల నుంచీ లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున సౌకర్యాలు విస్తరించాలన్నారు. శబరిమల, ఇతర ప్రముఖ దేవాలయాల్లో సౌకర్యాలు పరిశీలించి అభివృద్ధి చేద్దామని సూచించారు. శ్రీశైలాన్ని - మిగతా2లో



## వాయుసేన ముందు సవాలు

- స్టెల్త్ విమానాలపై ఎటూ తేల్చుకోలేని స్థితి
- చైనా వద్ద 300 జె-20 స్టెల్త్ విమానాలు.. జె-35ల తయారీలో బిజీ
- 2030 నాటికి పాక్‌కు జే-35లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న డ్రాగన్
- ఐదేళ్లలో ఇరు దేశాల నుంచీ పెను ముప్పు.. మన వద్ద ఉన్నవి రాఫెల్‌లే!
- ఏఎంసీఏ విమానాలు తయారుచేసుకోవాలన్నా మరో పదేళ్లు
- మనకున్న ప్రత్యామ్నాయాలు ఎఫ్ 35 లేదా ఎస్‌యూ 57లు కొనడమే
- ఎఫ్-35ల స్టెల్త్ సామర్థ్యం అద్భుతమే కానీ.. కొనాలంటేనే షరతులు
- వాటితో పోలిస్తే ఎస్‌యూ-57ల స్టెల్త్ సామర్థ్యం అంతంత మాత్రమే
- కొనాలన్నా అవి అందుబాటులోకి వచ్చేసరికి పదేళ్ల దాకా పట్టొచ్చు

5

## దగ్గు మందు తయారీపై
# బీ కేర్‌ఫుల్




- రాష్ట్రాలతో అత్యవసర సమావేశంలో కేంద్రం
- కోల్డ్రిఫ్ దగ్గు మందులో డీఈజీ పరిమితి కన్నా అధికం
- చిన్నారులకు దగ్గు మందు వాడాల్సిన అవసరం లేదు
- నిబంధనలు పాటించని కంపెనీల లైసెన్సులు రద్దు

5

## డార్జిలింగ్‌లో
## వరుణుడి బీభత్సం



- భారీ వర్షాలకు వరదలు, విరిగిపడ్డ కొండచరియలు
- వేర్వేరు ప్రాంతాల్లో 20 మంది దుర్మరణం
- ఒక్క మిరిక్ ప్రాంతంలోనే 11 మంది ప్రాణాలు కోల్పోగా ఏడుగురికి గాయాలు
- కొండచరియలు విరిగి పడడంతో పెద్ద సంఖ్యలో ఇళ్లు ధ్వంసం
- పలువురి ఆచూకీ గల్లంతు

3




## ఏపీపీఎస్సీలో
# లీకు వీరుడు!

- అనధికార సోషల్ మీడియాలో అధికారిక సమాచారం
- ముందే లీక్ చేస్తున్న కమిషన్ సభ్యుడు
- గోప్యంగా ఉంచాల్సిన విషయాలూ వెల్లడి
- అభ్యర్థుల అభిప్రాయాలు సేకరణ
- తాజా ర్యాంకింగ్ జాబితాలపై పోల్స్
- వైసీపీ హయాంలో సుధీర్ నియామకం
- సర్కారుకు నిరుద్యోగుల సంఘం ఫిర్యాదు

2

## ఏం స్కెచ్ వేశావ్
# చంద్రబాబూ?

- రాష్ట్రంలో మద్యం అక్రమాలకు ములకలచెరువు ఘటనే నిదర్శనం
- నకిలీ లిక్కర్ వ్యవహారంలో రాష్ట్రాన్ని నంబర్ వన్ చేయాలన్నదే మీ లక్ష్యమా?
- మద్యం దుకాణాలు, ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌లు, బెల్టుషాపులు అన్నీ
- టీడీపీ వాళ్లవే.. అక్రమ మద్యం తయారీదారులు కూడా వీరే
- అలా తయారు చేసిన నకిలీ మద్యాన్ని మీ వాళ్లే, మీ షాపుల ద్వారా, మీ బెల్టుషాపుల ద్వారా అమ్ముతారు
- వచ్చిన ఆదాయాన్ని వాటాలు వేసుకుని అందరూ పంచుకుంటున్నారు
- వ్యవస్థీకృతంగా ఈ దందా కొనసాగుతోంది.. ప్రతి మూడు
- బాటిళ్లలో ఒకటి కల్తీ మద్యమేనన్న వార్తలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

2024-25 ఆర్థిక ఏడాది మొదటి ఐదు నెలల్లో ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా లిక్కర్ అమ్మకాలు ఉన్నప్పుడు రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయం రూ.6,782.21 కోట్లు. ప్రైవేట్ మద్యం షాపులు, ఊరూరా బెల్ట్ షాపులు, ఇతరత్రా విచ్చలవిడి అమ్మకాల నేపథ్యంలో 2025-26 ఆర్థిక ఏడాది మొదటి ఐదు నెలల్లో ఆదాయం రూ.6,992.77 కోట్లు మాత్రమే. అంటే కేవలం - మిగతా2లో

## పారదర్శకత కోసం 17 మార్పులు

- బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో షురూ.. ఇకపై దేశమంతటా అమలు
- అనుమానాలకు తావులేకుండా ఉండటానికే..
- ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,200 కంటే తక్కువ మంది ఓటర్లు
- ఈవీఎంలపై అభ్యర్థులు, పార్టీ గుర్తుల కలర్ ఫొటోలు
- ఓటర్లకు స్పష్టంగా కనిపించేలా పెద్ద అక్షరాలు
- మొబైల్ ఫోన్లు భద్రపర్చుకోవడానికి ప్రత్యేక గది
- వంద శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కవరేజీ
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెల్లడి

3



# ఏం స్కెచ్ వేశావ్ చంద్రబాబూ?

-మొదటిపేజీ తరువాయి

3.10 శాతం వృద్ధి మాత్రమే. ఏటా సహజంగా వచ్చే 10 శాతం పెరుగుదల కూడా రాలేదు. అంటే దీని అర్థం ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని సిండికేట్ల రూపంలో, నకిలీ లిక్కర్ తయారీ రూపంలో మీ ముఠా కొట్టేస్తున్నట్టేగా చంద్రబాబూ?
అన్నమయ్య జిల్లాలో నకిలీ మద్యం మాఫియా వ్యవహారంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. నకిలీ మద్యం తయారీ కేసులో అసలు సూత్రధారులను కాపాడేందుకు సీఎం చంద్రబాబు స్కెచ్ వేసి, రాత్రికి రాత్రే కేసు మార్చేశారని ఆరోపించారు. టీడీపీ నేతల సొంత ఆదాయాల కోసం ఇలా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడటం న్యాయమేనా? అంటూ సీఎం చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. మద్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా చంద్రబాబు, ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నట్టున్నారంటూ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆదివారం పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. చంద్రబాబు గారూ.. మద్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన మీరు, ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నట్టున్నారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో మీ పార్టీ నాయకులు ఏకంగా నకిలీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి సప్లై చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమోకానీ, లిక్కర్ సిండికేట్లతో, నకిలీ మద్యం తయారీల ద్వారా, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి మీ పార్టీ నాయకులు గడించిన అక్రమ సంపాదనను పైనుంచి కింది వరకూ వీరంతా పంచుకుంటున్నారు. వ్యవస్థీకృతంగా ఈ దందా కొనసాగుతోంది.
మీ లిక్కర్ సిండికేట్లకు, గ్రామ స్థాయి వరకూ విస్తరించిన బెల్టుషాపుల మాఫియాలకు, నకిలీ మద్యం వ్యాపారానికి అడ్డు రాకూడదనే ఉద్దేశంతోనే ఒక వ్యూహం ప్రకారం మీరు ప్రభుత్వ మద్యం దుకాణాలపై విష ప్రచారం చేశారు. ఉద్దేశ పూర్వకంగా వాటిని తీసివేసి, వాటి స్థానంలో మీ సిండికేట్లకు అప్పగించారు. మద్యం దుకాణాలు టీడీపీ వాళ్లవే. బెల్టుషాపులు టీడీపీ వాళ్లవే. ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌లు టీడీపీ వాళ్లవే. అక్రమ మద్యం తయారీ దారులు కూడా టీడీపీ నేతలే. వాళ్లు తయారు చేస్తారు.. ఆ తయారు చేసిన దాన్ని మీ వాళ్లే, మీ షాపుల ద్వారా, మీ బెల్టుషాపుల ద్వారా అమ్ముతారు. అలా వచ్చిన డబ్బును వాటాలు వేసుకుని పంచుకుంటారు. రాష్ట్రంలో ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి నకిలీ మద్యమేనన్న వార్తలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి.
లిక్కర్ వ్యవహారంలో మీ వ్యవస్థీకృత నేరాల ద్వారా ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడ్డమే కాదు, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మీరు దోచుకుంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దు చేసి, విచ్చలవిడిగా మద్యం విక్రయాలను పెంచారు. మార్టులు పెట్టారు. తిరిగి మళ్లీ ఇల్లీగల్ బెల్టుషాపులు తెరిచి ప్రతి వీధిలోనూ పెట్టారు.
రాత్రి పగలు అనే తేడా లేకుండా లిక్కర్ అమ్మడం మొదలు పెట్టారు. ఇంత విచ్చలవిడిగా తాగిస్తున్నా సరే, కాగ్ నివేదికల ప్రకారం 2024%–%25 ఆర్థిక సంవత్సరంలో మొదటి ఐదు నెలల్లో, అంటే ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారానే లిక్కర్ అమ్మకాలు ఉన్నప్పుడు రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయం రూ.6,782.21 కోట్లు కాగా, 2025%–%26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఐదు నెలల్లో, విచ్చలవిడిగా లిక్కర్ అమ్మినా సరే ఆదాయం రూ.6,992.77 కోట్లు మాత్రమే వచ్చింది. కేవలం 3.10% వృద్ధి మాత్రమే. ఎక్కడైనా ప్రతి ఏటా సహజంగా వచ్చే 10% పెరుగుదల కూడా రాలేదు. అంటే దీని అర్థం ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని సిండికేట్ల రూపంలో, నకిలీ లిక్కర్ తయారీ రూపంలో మీ ముఠా కొట్టేస్తున్నట్టేగా అర్థం? నకిలీ లిక్కర్ వ్యవహారాలు కొన్ని నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా వెలుగు చూస్తున్నాయి.
ఉత్తరాంధ్రలోనూ, గోదావరి జిల్లాల్లోనూ, ఇప్పుడు రాయలసీమలోనూ ఈ ఘటనలు బయటకు వచ్చాయి. కానీ విచారణ, దర్యాప్తు తూతూ మంత్రంగానే సాగుతున్నాయి. కారణం.. ఈ అక్రమాల వెనుక ఉన్నది మీ బినామీలు అయిన మీ టీడీపీ వాళ్లే. దీన్ని అరికట్టాలన్న చిత్తశుద్ధి ఉండి ఉంటే, ఇవాళ ములకలచెరువు ఘటన తర్వాత సప్లై చేసిన మద్యం షాపుల్లోనూ, బెల్టుషాపుల్లోనూ విస్తృతంగా తనిఖీలు జరిగి, నకిలీ బాటిళ్లను పట్టుకునే వారు. కానీ అలా జరగలేదు. పైగా దీనికి కారకులైన వారిని రక్షించే ప్రయత్నం చేశారు.
అన్నమయ్య జిల్లా స్థాయి ముఖ్య నేత, టీడీపీ ఇన్‌ఛార్జి కనుసన్నల్లో ఈ నకిలీ మద్యాన్ని తయారు చేస్తే, వీరిని తప్పిస్తూ తూతూ మంత్రంగా కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు, టీడీపీ ఇన్‌ఛార్జి అనుచరుడి మద్యం దుకాణం వైపు అధికారులెవ్వరూ కన్నెత్తి చూడలేదు. ఈ నేరాన్నంతటినీ విదేశాల్లో ఉన్న మరో వ్యక్తి పైకి తోసేసే ప్రయత్నం చేస్తున్నారు. అసలు సూత్రధారులను కాపాడేలా స్కెచ్ వేసి, మీరు ఇచ్చిన ఆదేశాల మేరకు మీ కార్యాలయ డైరెక్షన్‌లో రాత్రికి రాత్రే కేసు మార్చేశారు. దీనికి కారణం ఈ దందాకు మీ నుంచి, మీ చెప్పు చేతల్లో ఉన్న వ్యవస్థల నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉన్నాయి కాబట్టే. మీ సొంత ఆదాయాల కోసం ఇలా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడటం న్యాయమేనా?

# పట్టు వీడని వైద్యులు.. రెండో రోజు కొనసాగిన రిలే దీక్షలు

అమరావతి/లబ్బీపేట

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యులు, ప్రభుత్వం మధ్య చర్చలు కొలిక్కి రావడం లేదు. పీజీ మెడికల్ కోర్సుల్లో ఇన్ సర్వీస్ కోటా క్లినికల్ విభాగంలో 20 శాతం కొనసాగించాలని వైద్యులు భీష్మించారు. ఇందుకు ప్రభుత్వం అంగీకరించక పోవడంతో ఆదివారం కూడా చర్చలు విఫలమయ్యాయి. ఏటా ఇన్ సర్వీస్ కోటాపై పునఃసమీక్షించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2030 వరకూ అన్ని క్లినికల్ కోర్సులకు 20 శాతం కోటా వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నారు. తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం పీహెచ్‌సీ వైద్యులు చేపట్టిన రిలే దీక్షలు ఆదివారం రెండో రోజు కొనసాగాయి. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ధర్నా చౌక్‌లో నిర్వహిస్తున్న ఈ దీక్షల్లో రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన వైద్యులు పాల్గొంటున్నారు. తమ డిమాండ్‌లపై స్పష్టమైన రాతపూర్వక హామీ ఇచ్చే వరకూ ఆందోళన విరమించే ప్రసక్తే లేదని తేల్చి చెబుతున్నారు. పీహెచ్‌సీ వైద్యులు 20 ఏళ్ల పదోన్నతులు లేకుండా పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టైమ్ బౌండ్ ప్రమోషన్లు, ఇన్%–%సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధరించడం, నోషనల్ ఇంక్రిమెంట్ల మంజూరు, గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తున్న వైద్యులకు 50 శాతం మూలవేతనాన్ని గిరిజన భత్యంగా చెల్లించడం, చంద్రన్న సంచార చికిత్స కార్యక్రమానికి రూ.5 వేల భత్యం మంజూరు చేయడం, స్థానికత్వం%–%పట్టణ వైద్యాధికారుల సర్వీస్ అర్హత




సమస్యలను పరిష్కరించడం తమ ప్రధాన డిమాండ్‌లని పేర్కొన్నారు. నిరసనలో అసోసియేషన్ నేతలతో పాటు, వందలాది మంది వైద్యులు పాల్గొన్నారు. కాగా, టైమ్ బౌండ్ పదోన్నతులు, ట్రైబల్ అలవెన్స్‌లకు ప్రభుత్వం అంగీకారం తెలిపిందని, అయినప్పటికీ వైద్యులు అంగీకరించలేదని సంక్షేమ కమిషనర్ వీరపాండియన్ ఓ ప్రకటనలో తెలిపారు. వైద్యుల తీరుపట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# సచివాలయ ఉద్యోగుల 'ఆత్మగౌరవం' భగ్నం

నెల్లూరు

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవం కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. నెల్లూరు టౌన్‌హాల్‌లో ఆదివారం గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు ఆత్మగౌరవ సభ ఏర్పాట్లు చేశారు. ముందుగా ఆత్మగౌరవ రొట్టె, ఆత్మగౌరవ సమావేశం, కొవ్వొత్తుల ప్రదర్శన తదితర కార్యక్రమాలకు పోలీసుల అనుమతి కోరారు. ఆత్మగౌరవ రొట్టె, కొవ్వొత్తుల ర్యాలీకి అనుమతించకపోవడంతో ఆత్మగౌరవ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి నాయకులు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు టౌన్‌హాల్‌కు భారీగా తరలివచ్చారు. అక్కడ పెద్దఎత్తున మోహరించిన పోలీసులు సభ నిర్వహణకు అనుమతిలేదంటూ ఉద్యోగులను బయటకు పంపించేశారు. అనంతరం టౌన్‌హాల్ గేట్లకు తాళాలు వేశారు. పోలీసుల తీరుకు నిరసనగా జేఏసీ నాయకులు, ఉద్యోగులు రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు అక్కడి నుంచి బలవంతంగా వీఆర్సీ మైదానం వద్దకు వెళ్లాలంటూ హుకుం జారీ చేయడంతో అక్కడికి చేరుకుని నిరసన కొనసాగించారు.

**మా డిమాండ్లు నెరవేర్చాలి**

ఉభయ గోదావరి జిల్లాల గ్రామ, వార్డు సచివాలయ



ఉద్యోగుల ఐక్యవేదిక డిమాండ్

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): సచివాలయ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఆదివారం రాజమహేంద్రవరంలోని ఆనం కళాకేంద్రంలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ప్రాంతీయ సమావేశం జరిగింది. 1,500 మంది సచివాలయ ఉద్యోగులు హాజరయ్యారు. ఐక్యవేదిక చైర్మన్ జానీ పాషా మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులుకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, ములంటీర్ విధుల నుంచి విముక్తి కుల్పియిచాలని కోరారు. స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, రికార్డ్ అసిస్టెంట్ పే స్కేల్ జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్‌తో క్యాడర్ అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. సంఘ సెక్రటరీ జనరల్ విప్పర్తి నిఖిల్‌కృష్ణ, కన్వీనర్ షేక్ అబ్దుల్ రజాక్, నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల తరహాలో శ్రీశైలం అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

ఆదర్శప్రాయ యాత్రాస్థలంగా తీర్చిదిద్దేందుకు దేవదాయ, అటవీ, పర్యాటక శాఖల నడుమ సమన్వయం అవసరమన్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపైనా అధికారులకు తగు సూచనలు చేశారు. ఆలయంలో మల్లికార్జునస్వామి దర్శనానికి భక్తులు వెళ్లేందుకు, బయటకు రావడానికి ఇప్పుడు ఒకే మార్గం ఉంది. బయటకు వచ్చేందుకు వేరే మార్గం ఏర్పాటుపైనా సమీక్షలో చర్చించారు.

# ఏపీపీఎస్సీలో లీకు వీరుడు!

అమరావతి

లక్షలాది మంది నిరుద్యోగుల కలలను సాకారం చేసే రాజ్యాంగ బద్ధమైన సంస్థ ఏపీపీఎస్సీ. దీని నుంచి ఎలాంటి ప్రకటన వచ్చినా నిరుద్యోగులను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఇప్పటి వరకు ఏపీపీఎస్సీకి ఎలాంటి సోషల్ మీడియా ఖాతా లేదు. కానీ, కమిషన్ సభ్యుడు పరిగె సుధీర్ అత్యుత్సాహానికి పోయారు. తనే సొంతంగా ఓ టెలిగ్రామ్ గ్రూప్‌ను సృష్టించి.. ఏపీపీఎస్సీకి సంబంధించిన సమాచారాన్ని అనధికారికంగా ముందే వెల్లడిస్తున్నారు. అంతేకాదు.. అభ్యర్థుల నుంచి పలు కీలక విషయాలపై సమాచారం సేకరిస్తున్నారు. ఈ వ్యవహారంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. "గ్రూప్1, 2 ఫలితాలకు ముందు జనరల్ ర్యాంకింగ్ జాబితాలు విడుదల చేయాలా?. వద్దా?. గ్రూప్–2 అభ్యర్థులకు పోస్టు ప్రాధాన్యత ఎంపికకు మరో అవకాశం ఇవ్వాలా? వద్దా?. ఉద్యోగాల భర్తీలో కంప్యూటర్ ప్రొఫిషియన్సీ పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తే బాగుంటుంది?. అపాయింట్‌మెంట్‌కు ముందా? తర్వాతా?." అంటూ.. టెలిగ్రామ్‌లో పోల్ నిర్వహిస్తున్నారు. అంతేకాదు ఏపీపీఎస్సీ ప్రకటించాల్సిన పలు అధికారిక నిర్ణయాలు ముందుగానే ఆయన టెలిగ్రామ్ గ్రూప్‌లో ప్రకటిస్తున్నారు. ప్రభుత్వానికి గోప్యంగా పంపే కీలక ప్రతిపాదనలనూ టెలిగ్రామ్‌లో పోస్ట్ చేస్తున్నారు. ఒక్కముక్కలో చెప్పాలంటే అనధికారికంగా ఆయన మరో వ్యవస్థను నడుపుతున్నారు. కమిషన్‌లో సభ్యుడిగా ఉంటూ ఇలా పోల్స్ నిర్వహించడం, అధికారిక నిర్ణయాలు, ప్రతిపాదనలను బహిర్గతం చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై నిరుద్యోగుల సంఘం ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. మరోవైపు ఆయన నిర్వహిస్తున్న పోల్స్‌తో అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు.

**అప్పట్లో ట్విట్టర్..**

గత వైసీపీ ప్రభుత్వంలో పరిగె సుధీర్ కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యారు. 'సమాజ సేవ'(సోషల్ సర్వీస్) కోటాలో ఆయన ఏపీపీఎస్సీలోకి వచ్చారు. మాజీ సీఎం జగన్‌కు బంధువు అని ప్రచారం ఉంది. కమిషన్ నిబంధనల ప్రకారం చైర్మన్, కార్యదర్శిలు మాత్రమే అధికారిక నిర్ణయాలు ప్రకటించాలి. కానీ, ఆయన కమిషన్ సభ్యుడిగా నియామకం అయినప్పటి నుంచీ సోషల్ మీడియా వేదికగా అనధికారికంగా కమిషన్ నిర్ణయాలు ప్రకటిస్తూ వస్తున్నారు. గత ప్రభుత్వంలో 'ట్విట్టర్' వేదికగా కమిషన్ నిర్ణయాలను ప్రకటించేవారు. పరీక్షల తేదీలు, నిర్వహణలో మార్పులు లాంటి అధికారిక సమాచారం అంతా ఆయన ట్విట్టర్‌లో ముందుగానే వెల్లడించేవారు. ఆ తర్వాత కమిషన్ అధికారికంగా ప్రకటనలు జారీచేసేది. ప్రభుత్వం మారిన తర్వాత టెలిగ్రామ్ గ్రూప్ సృష్టించారు. దీనిలో ప్రస్తుతం 3,600 మంది నిరుద్యోగులు ఉన్నారు. కమిషన్ నిర్ణయాలు, ప్రతిపాదనలు అన్నీ ఆయన దీనిలో పోస్టు చేస్తున్నారు. కమిషన్ కంటే ముందుగానే నిర్ణయాలు ప్రకటించడమే తప్పయితే, అసలు గోప్యంగా ఉంచాల్సిన ప్రతిపాదనలు కూడా బహిర్గతం చేస్తున్నారు. దీంతో రాబోయే నోటిఫికేషన్లు ఎలా ఉంటాయో, ఎలాంటి మార్పులు వస్తాయోనని అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు. ఆయన స్వయంగా కమిషన్‌లో సభ్యుడు కావడంతో ఎక్కువ మంది నిరుద్యోగులు ఆయన ప్రకటనలు నమ్ముతున్నారు. అలాగే చైర్‌పర్సన్ స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలపై అనధికారికంగా పోల్స్ నిర్వహించడంపైనా ఆందోళన వ్యక్తమవుతోంది. పోల్స్‌లో నిరుద్యోగుల అభిప్రాయాలను చైర్‌పర్సన్‌కు వివరించి సానుకూల నిర్ణయం వచ్చేలా చూస్తానని హామీలూ ఇస్తున్నారు.

**ఉద్యోగ సమాచారం చెప్పేస్తారు!**

ఇక ఉద్యోగం వస్తుందా? రాదా? అనే సమాచారాన్ని ఎవరైనా వ్యక్తిగతంగా మెసేజ్ చేసి అడిగితే సుధీర్ సమాధానం చెబుతున్నారని నిరుద్యోగులు చెబుతున్నారు. ఈ క్రమంలో కమిషన్ అధికారికంగా ప్రకటించాల్సిన ఫలితాలను ముందే ఎలా చెప్పలగలుగుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే గ్రూప్–2 రాసిన కొందరు అభ్యర్థులతో ఆయన ఇటీవల సమావేశమైన ఫొటోలు వెలుగు చూశాయి. కమిషన్ నిబంధనల ప్రకారం చైర్‌పర్సన్ లేదా కార్యదర్శిని మాత్రమే నిరుద్యోగులు సమస్యలు, సందేహాలపై కలుస్తారు. సభ్యులను నిరుద్యోగులు కలవరు. కానీ, ఆయన్ను ఎందుకు కలిశారని నిరుద్యోగుల సంఘం ప్రశ్నిస్తుండడం గమనార్హం.

## వారంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలి!



హైదరాబాద్/వరంగల్

రాష్ట్రంలో వారం రోజుల్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం గడువు విధించింది. భారత పత్తి సంస్థ(సీసీఐ) అధికారులు, జిన్నింగ్ మిల్లర్లు ఏకాభిప్రాయానికి వచ్చి, పత్తి కొనుగోలు కేంద్రాలను తెరవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే ఆదేశించారు. అయితే, జాబ్ వర్క్ టెండర్లలో పాల్గొనకుండా మొండికేస్తున్న జిన్నింగ్ మిల్లర్లు, సీసీఐ అధికారులతో పలుమార్లు చర్చలు జరిపారు. ఈ సమస్యను కేంద్రం దృష్టికి కూడా తీసుకెళ్లారు. సోమవారం మరోసారి సచివాలయంలో సీసీఐ ఎండీ, జిన్నింగ్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది సీసీఐ తీసుకొచ్చిన కొన్ని నిబంధనల్లో ఒకటి, రెండు నిబంధనలను సడలించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నా.. జిన్నింగ్ మిల్లర్లు మాత్రం మొండిపట్టు వీడకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మిల్లర్ల తీరుపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తంచేశారు. వచ్చే వారంలో పత్తి కొనుగోళ్లు చేపట్టాల్సిందేనని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**21 నుంచి కొనుగోళ్లు: వరంగల్ సీసీఐ**

రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఈ నెల 21 నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభిస్తామని సీసీఐ వరంగల్ శాఖ ప్రకటించింది. తమ పరిధిలో త్వరలో 122 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపింది. కొనుగోలు కార్యకలాపాలను సులభతరం చేయడానికి ఇప్పటికే స్లాట్ బుకింగ్ యాప్‌ను ప్రారంభించినట్లు పేర్కొంది. పత్తి రైతులందరూ ప్రభుత్వ పోర్టల్‌లో తమ రిజిస్ట్రేషన్‌ను నిర్ధారించుకోవాలని సీసీఐ సూచించింది.

అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం నుంచి

## తగిన సాయం అందేలా చర్యలు : ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలం బిళ్ళకుర్రు శివారు తారిట్ల వారి పేటలో అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైంది. ఆదివారం ఎమ్మెల్యే బండారు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి బియ్యం బస్తా, ఆర్థిక సహాయాన్ని అందించారు. అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం నుంచి తగినసాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదివారం కొత్తపేట నుంచి రావులపాలెం వెళ్లే మార్గంలో ఏనుగుమహల్ వద్ద ఒక వాహనం ప్రమాదానికి గురవడం గమనించి తన కాన్వాయ్ ను ఆపారు. ప్రమాదానికి గురై ఆపదలో ఉన్న వ్యక్తిని చూసి చలించిపోయారు. వెంటనే ఫోన్‌లో సంప్రదించి అంబులెన్స్ ని రప్పించి క్షతగాత్రున్ని తానే దగ్గరుండి ఆసుపత్రికి పంపించారు. అలాగే వైద్య సిబ్బందితో ఫోన్లో మాట్లాడి క్షతగాత్రునికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామి వారిని దర్శించుకొని విరాళం




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామిలి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి స్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం రూ.25,116/-లు విరాళంగా హైదరాబాద్ వాస్తవ్యులు వఠెం హేమచంద్ర వేంకట శ్రీసత్య శశాంక్ స్నిగ్ధశ్రీ దంపతులు విరాళంగా సమర్పించియున్నారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనది అని కార్యనిర్వాహణాధికారి తెలియజేశారు.

జక్కంపూడి రాజా పుట్టిన రోజు సందర్భంగా

## అబ్బిరెడ్డి వీర్రాజు ఆధ్వర్యంలో అన్నదానం



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పుట్టిన రోజు సందర్భంగా కొండగుంటూరు పాకలు వద్ద మదర్ తెరిస్సా శ్రీ లక్ష్మీ కృష్ణ బృందావనం వృద్ధాశ్రమంలో వైసిపి నాయకులు అబ్బిరెడ్డి వీర్రాజు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. వైసిపి కార్యదర్శి దూలం వెంకన్నబాబు అన్నదానం ఆరంభించారు. ఈ కార్యక్రమంలో దూలం నాని, మాజీ ఎంపీటీసీ సభ్యులు తుపాకుల ప్రసన్నకుమార్, బందెల సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు కుటుంబాలకు రూ.30 వేలు సహాయం చేసిన మంత్రి సుభాష్





**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మరో కుటుంబానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అండగా నిలిచి రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించి ఆపన్న ఆస్తం అందించారు. వివరాల్లోకెళితే రామచంద్రపురం మండలం వెల్ల గ్రామానికి చెందిన వాసంశెట్టి దుర్గాప్రసాద్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు.ఆ కుటుంబాన్ని మంత్రి పరామర్శించి,ఓదార్పు చేసి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామానికి చెందిన ఈత వీరబాబు అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకున్నారు. మంత్రి సుభాష్ ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించి వైద్య ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు సహాయం అందించారు.కష్టకాలంలో ఉన్న తమ కుటుంబానికి ఆసరాగా నిలిచిన మంత్రి సుభాష్ కు ఇరు కుటుంబాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సేవా నిరతకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు చెప్పారు.మంత్రి సుభాష్ వెంట రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు,కూటమి పార్టీ నాయకులు ఆకుల నారాయణరావు, వట్టికూటి ఏసుబాబు, వట్టికూటి సురేష్,ఆకుల రాజేష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అప్పాజీ




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల బి.ఆర్.కె న్యూస్ స్పెషల్ కరస్పాండెంట్‌ను విజయవాడలో ఢిల్లీ బాబు రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఏపీ ఎం ఎఫ్ రాష్ట్రస్థాయి మహాసభ నిర్వహించి ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చొల్లంగి అప్పాజీ ఎన్నుకున్నారు.

## టీడీపీ క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

### సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు అవసరం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మన సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఈ నెల 12వ తేదీ నుంచి లూథరగిరి మైదానంలో జరగనున్న ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన బ్రోచర్ను తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ టీడీపీ కుటుంబ సభ్యులకు ఆట విడుపు కోసం ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ టోర్నమెంట్లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు మాట్లాడుతూ టీడీపీ కుటుంబ సభ్యులను ఉత్సాహ పరిచేందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఈ టోర్నమెంట్కు శ్రీకారం చుట్టారన్నారు. ఈ టోర్నమెంట్ కోసం సిటీ నియోజకవర్గంలోని 42 డివిజన్ల నుంచి 42 జట్లను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 26వ తేదీన జరగనున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పుట్టిన రోజు నాటికి ఈ టోర్నమెంట్ను పూర్తి చేసి అదే రోజు విజేతలకు బహుమతులు అందచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పుట్టిన రోజును పురస్కరించుకుని టోర్నమెంట్ ఆర్గనైజర్లు సింహా వెంకటేష్, స్టేడియం రఘు, మహేష్, చాపల చిన్నరాజు, బేసరి చిన్ని, దుత్తరపు గంగాధర్ ల నేతృత్వంలో ఈ టోర్నమెంట్ జరుగుతుందన్నారు. 42డివిజన్ల నుంచి టీడీపీ కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తురకల నిర్మల, బొర్రా చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా జన్మదిన వేడుకలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండల కేంద్రం లంకూరు గ్రామంలో వైసీపీ మండల కన్వీనర్ గంట శ్రీను అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంటా శ్రీను నివాసం వద్ద భారీ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు జక్కంపూడి రాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో మండల వైసీపీ నాయకులు జక్కంపూడి రాజా నివాసం వద్దకు వెళ్లి బర్త్ డే విషెస్ తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంట శ్రీను మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సిరిసంపదలతో వర్ధిల్లాలని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయించడం జరిగిందని అన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలను నెరవేర్చడానికి జక్కంపూడి రాజు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని రాజాబాబు ప్రజాపాలన సాగిస్తున్నారని ప్రతిపక్ష నాయకుడిగా నిలబడి కూటమి ప్రభుత్వాన్ని ప్రజల సమస్యలను ప్రశ్నిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత పాలనలో సంక్షేమ పథకాలను రాజాబాబు పార్టీలకతీతంగా నియోజకవర్గం ప్రజలకు అందించడం వలన ఈ రోజున నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు రాజాబాబుకు బ్రహ్మరథం పడుతూ వాడ వాడలా పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉంటారని అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యేగా జక్కంపూడి రాజా గెలవడం ఖాయమని అన్నారు. జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో సీతానగరం మండల ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని గంటా శ్రీను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కో కన్వీనర్ కరుటూరి హరిబాబు, ఎంపీపీ గుర్రాల జోత్స్న,వైస్ ఎంపీపీ సత్యం మదన్మోహన్, పెందుర్తి దేవదాస్,పిచ్చుకుల విజయ్, మట్ట శ్రీనివాస్, మనెల్లి వెంకట్రావు, అంబటి రాజు, మట్ట వీరబోగ వసంత రాయుడు,కొండ్రపు ముత్యాలు, ఈతా గణేష్, కువైట్ రాజు, వలవల వెంకటరాజు, చిర్ల పోసియ్య పలువురు పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, మండల వ్యాప్తంగా ఉన్న వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో

## యువకుడు మృతి...



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం రూరల్ మండలం బండారులంకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.. ఎదురుగా వస్తున్న ఆర్.టీ. సి బస్సు.. మోటారు సైకిల్ ఢీ కొనడంతో ఒక యువకుడు మృతి.. మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు, మృతుడు సమనస గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తింపు... పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

ముఖ్యమంత్రి సహాయనిధి

## చెక్కులు పంపిణీ



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** పేద మధ్యతరగతి ప్రజల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పుడే వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆంధ్ర షుగర్స్ జె ఎం డి పెండ్యాల అచ్చిబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొవ్వూరు పట్నానికి చెందిన నరకుల నరసింహ స్వామికి 30,786 రూపాయలు, తిరుమల పాపాయమ్మకు 57, 205, గుత్త రామకృష్ణ కు 27,493 రూ, కంటన భాస్కరరావుకు 1,27,786 రూ, పైల జయశ్రీ కు 28,409 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు దయాన రామకృష్ణ, టిడిపి నాయకులు అల్లూరి విక్రమాదిత్య, టిడిపి నాయకులు కె వి కె రంగారావు మరియు తదితర ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

## మెకానిక్‌లకు ప్రమాద బీమా బాండ్లు అందచేత..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 350 మంది ద్విచక్ర మెకానికర్లకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి వారికి అందించడం జరిగింది. స్థానిక ఆర్టీసి కంప్లెక్స్ పక్కన ఉన్న శ్రీ రాజ రాజేశ్వరి కల్యాణ మండపంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కూడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో,టిడిపి నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మాట ఇచ్చాం నెరవేర్చమన్నారు. తమ కూటమి ప్రభుత్వం అవసరాలు తెలుసుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. సూపర్ సిక్స్ లోని దాదాపు అన్నీ పథకాలు అమలు చేయడం జరిగింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో డ్రైవర్లు కాస్త ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి వారి కోసం కూటమి ప్రభుత్వం ప్రతి ఏడాది రూ. 15000 ఇస్తోందన్నారు. గత వైఎస్సార్సీపీ ఆటో కార్మికులకు రూ. 10000 వేలు ఇస్తే తాము రూ. 15000 ఇచ్చామాన్నారు. రూ. 1400 కోట్లతో రోడ్లు బాగుచేసినట్టు తెలిపారు. షరతులతో కూడిన పథకాలు వారివి... హద్దుల్లేని సంక్షేమం మాది అని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే సహకారంతో దాతలు కూడా ముందుకు వచ్చి పేదలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున పేద విద్యార్థులు, క్రీడాకారులకు సహకారం అందించడం, అలాగే నిరుపేదలకు వైద్యం కోసం ఆర్థికం సహకారం అందిస్తున్నామని తెలిపారు. మెకానిక్ల సంక్షేమం కోసం ప్రమాద బీమా చేయించినట్టు తెలిపారు. అందరి సంక్షేమాన్నే తాము, తమ కూటమి ప్రభుత్వం కోరుకుంటున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కూడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ మెకానిక్ డే రోజున ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హామీ ఇచ్చారు... ఇప్పుడు నెరవేర్చారు. భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున అనేకం చేస్తున్నారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అని అన్నారు. ప్రతిపక్షంలో చాలా ఇబ్బందులు పడ్డారు. అప్పటి అధికార పార్టీ వైకాపా ప్రజా ప్రతినిధి ఇబ్బందులు పెట్టాడు, ఇప్పుడు కనిపించకుండా పోయాడు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెస్ట్ లేకుండా పని చేసే ప్రజా నాయకులు ఆదిరెడ్డి శ్రీనివాస్ అని కొనియాడారు. నేనున్నానంటూ తోడుండే నాయకుడు ఆదిరెడ్డి శ్రీనివాస్ అని అన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తారు ఆయన అని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిడిపి నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు, నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా మాట్లాడుతూ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఏకైనా నాయకుడు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. చర్చ్ లు, మసీదులు, దేవాలయాల అభివృద్ధికి ఆయన కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వం అందరి సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి పక్కన పెట్టేసింది. మిగిలిన నియోజకవర్గాలకు ఆదర్శంగా మన రాజమండ్రిని నిలిపేలా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ద్విచక్ర మెకానికర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాండ్రు వారి పంచికట్టు ఓణీల వేడుకలో పాల్గొన్న బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం జీవీకే ఫంక్షన్ హాల్ లో కాండ్రు వారి పంచిపెట్టు ఓణీల వేడుకలో జనసేన పార్టీ నాసేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని శశికిరణ్, లిషితలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఎ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## చెల్లని చట్టాలు.. జవసత్వాలు లేని జీవోలు

'మా చేతుల్లో మోసపోవాలని ప్రజలు కోరుకుంటున్నరు. వాళ్లే కోరుకుంటున్నంక ఇంక మాదేముందీ? మోసపోయేవాళ్లు ఉన్నరు కాబట్టే మోసం చేస్తున్నం. నమ్మితేనే గదా మోసం చేయగలం' అని నయవంచక కాంగ్రెస్ సర్కారు నైజం గురించి గతంలో రేవంత్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు. బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో రేవంత్‌రెడ్డి చెప్పినట్టుగానే చేశారు. మోసం చేసి చూపించారు. కామారెడ్డి సాక్షిగా బీసీలను నమ్మించి, అసెంబ్లీ వేదికగా తడిగుడ్డతో గొంతు కోశారు. చెల్లుబాటు కాని చట్టాలు చేస్తూ, జవసత్వాలు లేని జీవోలు తీసుకొస్తూ, తన అనుచరులతోనే కోర్టులో కేసులు వేయిస్తూ బీసీ సోదరులకు రేవంత్‌రెడ్డి తీరని ద్రోహం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మేక వన్నె పులి వంటిది. నమ్మకద్రోహం, నయవంచనే ఆ పార్టీ నైజం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ మొదటినుంచీ ముంచాలనే చూస్తున్నది. నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరిస్తున్నట్టుగా వ్యవహరిస్తున్నది. నిమిషానికో మాట మాట్లాడుతూ, గంటకో విధానాన్ని ప్రకటిస్తూ, పూటకో ఆర్డినెన్స్ తెస్తూ, రోజుకో బిల్లు తీసుకొస్తూ, నెలకో జీవో విడుదల చేస్తూ ఉద్దేశపూర్వకంగానే నాటకాలాడుతున్నది. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఉద్దేశం లేకపోవడం, అసమర్థత, బీసీల పట్ల చిత్తశుద్ధి లోపించడమే అందుకు ప్రధాన కారణం. రిజర్వేషన్లు కల్పిస్తే బలహీనవర్గాలు బలపడుతాయన్న భయంతోనే కాంగ్రెస సర్కార్ మొదటినుంచీ డ్రామాలాడుతున్నది. ఈ డ్రామా వెనుక ఉన్న కపట నాటక సూత్రధారి రేవంత్‌రెడ్డేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్, కులగణన నుంచి మొదలుకొని ఇటీవల తీసుకొచ్చిన పంచాయతీరాజ్ చట్టంలోని రిజర్వేషన్ల సీలింగ్ ఎత్తివేత, తాజా జీవో వరకు అన్నీ బీసీలను నమ్మించి విద్రోహం చేసే పన్నాగాలే తప్ప, రిజర్వేషన్లు కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు కావన్నది బలహీనవర్గాల సోదరులు అర్థం చేసుకోవాలి. 'చెల్లని రూపాయికి గీతలెక్కువ' అన్నట్టున్నది రేవంత్‌రెడ్డి సర్కారు తీరు. బీసీలను ఉద్ధరిస్తున్నట్టు ఎగిరెగిరి పడుతూ, ఊదరగొడుతూ నిత్యం ఏదో ఒక చట్టం, జీవో, ఆర్డినెన్స్ అంటూ హడావుడి చేస్తున్నది. స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఆ హామీని నిలబెట్టుకోవడానికి బదులుగా, ఎగ్గొట్టేందుకే కాంగ్రెస్ ఎక్కువగా కష్టపడుతున్నది. అందుకోసం మొదటినుంచీ తప్పులమీద తప్పులు చేస్తూ, బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుపడటంలో విజయవంతంగా సాగుతున్నది. అసలు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామంటే రాష్ట్రంలో అడ్డుకునేదెవరు? అసెంబ్లీ సాక్షిగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సహా అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. తెస్తున్న బిల్లుకల్లా సమ్మతిస్తున్నాయి. వాస్తవానికి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశం కాంగ్రెస్ సర్కారుకే లేదు. నీ ముక్కు ఏదంటే, చుట్టూ తిప్పి చూపించినట్టు.. రిజర్వేషన్ల అంశాన్ని చుట్టూ తిప్పి తిప్పి పిప్పి చేస్తున్నది కాంగ్రెస్. రిజర్వేషన్లపై చట్టం, ఆర్డినెన్స్, మరో చట్టం, జీవో, పార్టీపరంగా రిజర్వేషన్లు అంటూ మరింత జఠిలం చేస్తున్నది. అసెంబ్లీ- గవర్నర్, గవర్నర్- రాష్ట్రపతి, హైదరాబాద్- ఢిల్లీకి తిప్పుతూ కాలహరణం చేస్తున్నది. మొదట రాజ్యాంగయుతంగా రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి బీసీ కులగణన చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడే తప్పులో కాలేసింది. డెడికేటెడ్ కమిషన్‌ను నియమించకుండానే, రెగ్యులర్ బీసీ కమిషన్‌కు ఆ బాధ్యతను అప్పగించి ఆదిలోనే తప్పటడుగు వేసింది. 2021లో వికాస్ కిషన్‌రావు గవాళి కేసులో జస్టిస్ ఖాన్విల్కర్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు మార్గదర్శకాల ప్రకారం ముందుకెళ్తేనే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు చట్టబద్ధత లభిస్తుంది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించినట్టుగా ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, ట్రిపుల్ టెస్టు ద్వారా ప్రతీ గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని బీసీల సామాజిక, ఆర్థిక స్థితిగతులు, రాజకీయ వెనుకబాటును నిర్ధారించాలి. ఆ డేటా ప్రకారం బిల్లులు రూపొందించి, రాష్ట్రపతి ఆమోదంతో రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేరిస్తేనే, అది న్యాయస్థానాల ముందు నిలుస్తుంది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రక్రియను కావాలనే విస్మరించింది. డెడికేటెడ్ బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయకుండానే, రెగ్యులర్ కమిషన్ ఆధ్వర్యంలో కులగణన సర్వేకు అన్ని ఏర్పాట్లు చేసింది. హైకోర్టు మొట్టికాయలు వేయడంతో చివరి నిమిషంలో సర్వేకు రెండు రోజుల ముందుగా 2024 నవంబర్ 4న బూసాని నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్‌ను నియమించింది. ఈ నేపథ్యంలో ముందుగానే చేయాల్సిన జిల్లాల పర్యటనలు, అభిప్రాయ సేకరణలు బూసాని కమిషన్ కులగణన సర్వే జరుగుతున్న సమయంలో చేసింది. దాంతో సర్వేలో అన్నీ తప్పులు దొర్లాయి. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులే నివేదిక ప్రతులను తగులబెట్టడం అందుకు నిదర్శనం. ఈ తప్పులున్న సర్వే ఆధారంగానే బూసాని కమిషన్ 42 శాతం రిజర్వేషన్లకు సిఫారసు చేసింది. దాని ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం రెండు బిల్లులను 2025, మార్చి 25న అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఆ బిల్లులను ఆమోదించి, రాష్ట్రపతికి పంపించకముందే ఢిల్లీ వెళ్లి జంతర్‌మంతర్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి హడావుడి చేశారు. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదం కోసం బిల్లులను పంపించారు. తప్పులతడకగా ఉన్న డేటాతో రూపొందించిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదించరని, కొత్తగా బీసీ రాగం ఎత్తుకున్న బీజేపీ అందుకు ఒప్పుకోదని తెలిసీ, మళ్లీ ఆర్డినెన్స్ డ్రామా చేశారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఏదో ఘనత సాధించినట్టుగా కాంగ్రెస్ మంత్రులు స్వీట్లు పంచుకున్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు అనుమతి లేకుండా ఆ ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఎలాగూ ఆమోదించరు. కాబట్టి, పార్టీపరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని కొత్త పల్లవి అందుకున్నారు. బలహీనవర్గాలకు రాజ్యాధికారం ఇవ్వడం ఏ మాత్రం ఇష్టం లేని రేవంత్‌రెడ్డి మనసు అందుకూ అంగీకరించలేదు. అందుకే తాజాగా జీవో పేరిట మరో నాటకానికి తెరలేపారు. పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణకు పూనుకున్నారు. ఇది మరో వంచన తప్పితే, రిజర్వేషన్లు ఇచ్చే ప్రయత్నం కానే కాదు. ప్రామాణికత లేకుండా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పరిమితిని 50 శాతం కంటే ఎక్కువకు పెంచితే,అప్పటివరకు ఉన్న రిజర్వేషన్లు కూడా బీసీలకు దక్కవని కోర్టులు చెప్తున్నాయి. గతంలో మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాల ఉదాహరణలు మన కండ్లముందే కనిపిస్తున్నాయి. రాజ్యాంగబద్ధత లేని రిజర్వేషన్లను కొట్టివేస్తూ, అప్పటివరకు ఆయా రాష్ట్రాల్లో ఓబీసీలకు దక్కుతున్న రిజర్వేషన్లను తొలగించి ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు గతంలో తీర్పుచెప్పింది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ఆధునిక సాంకేతికతతో భారీ రిగ్గింగ్



కర్నాటక, మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలకు సంబంధించి వెలువడుతున్న ఆరోపణల తీరు చిత్రవిచిత్రంగా ఉంది. ఈ వ్యవహారం కర్నాటకలోని అలంద్ నియోజకవర్గంలో మొదలైంది. ఆన్‌లైన్‌లో ఫారం 7 ద్వారా ఓటర్ల తొలగింపును కోరుతూ 2022 డిసెంబర్‌లో 6018 అభ్యర్థనలు అందాయి. ఈ మొత్తం వ్యవహారం సందేహాస్పదంగా మారింది. ఎన్నికల సంఘం తనంతట తానుగా ఈ వాస్తవాలను వెల్లడించలేదు. మూడేండ్ల తర్వాత బట్టబయలైన ఈ వ్యవహారం గురించి పదే పదే ఆరోపణలు వస్తున్నా, ఆఖరుకు ఈ నెలలో మరోసారి సదరు ఆరోపణలను లేవనెత్తినా ఎన్నికల సంఘం తొలుత ఇవన్నీ నిరాధారమైనవని కొట్టి పడేసింది. ఆ తర్వాత కర్నాటక ఎన్నికల సంఘం ముఖ్యాధికారి ఇందులో 24 మాత్రమే వాస్తవమైనవి, మిగిలిన 5,994 దరఖాస్తులు మోసపూరితమైనవని ప్రకటించాక కేంద్ర ఎన్నికల సంఘానికి జరిగిన తప్పు ఒప్పుకోక తప్పింది కాదు. బ్లాక్ స్థాయి అధికారుల ప్రాథమిక విచారణానంతరం ఈ విషయమై ఎన్నికల అధికారి కల్బుర్గి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. కర్నాటకలోని అలంద్ శాసనసభా నియోజక వర్గంలో ఓటర్ల తొలగింపు, మహారాష్ట్రలోని రాజురా శాసనసభా నియోజకవర్గంలో ఓట్ల చేర్పు ఏ ఒక్క వ్యక్తో చేసిన పని కాదు. ఆటోమేటిక్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఏదైనా కంపెనీ గానీ, కాల్ సెంటర్ గానీ ఈ అవకతవకలకు పాల్పడి ఉండొచ్చని తెలుస్తున్నది. ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఎంపిక చేసిన కేంద్రాలలోని ఓటర్ల జాబితాలో సీరియల్ నంబర్ 1 నుండి తొలగింపునకుగానీ చేర్పుకు గానీ అభ్యర్థనలు నమోదు చేశారు. ఇదంతా పక్కా ప్రణాళిక ద్వారా చేసిన వ్యవహారమే అనడానికి బలమైన ఆధారాలున్నాయి. అలంద్‌లో ఇద్దరు దరఖాస్తుదారులు ఫారం 7 సమర్పిస్తూ ఓటర్ల జాబితా నుండి తమ పేర్లు తొలగించమని పెట్టుకున్న దరఖాస్తులను ఎన్నికల సంఘం తిరస్కరించింది. అంటే ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడిన వారు ఎవరైనా కానీ రాజకీయ ప్రయోజనాలతోనే ఇందుకు ఒడిగట్టారని స్పష్టం అవుతున్నది. ఓట్ల తొలగింపుకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసిన దరఖాస్తులలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఫోన్ నంబర్లను పేర్కొన్నారు. ఇదంతా ఎంపిక చేసుకున్న పోలింగ్ కేంద్రాల లక్ష్యంగా మారుమూల ప్రాంతం నుండి నడిపించారని అర్థమవుతున్నది.ఈ అక్రమాలకు పాల్పడిన వారి కోసం కర్నాటక సిఐడి విచారణ చేపట్టింది. జనవరి 16న సిఐడి కర్నాటక ముఖ్య ఎన్నికల అధికారికి ఒక లేఖ రాస్తూ 'మా విచారణలో ఎన్నికల ప్రధానాధికారి ఈ దరఖాస్తులు నమోదు చేసిన ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐ.పి) లాగ్ వివరాలు ఇచ్చింది కానీ ఐ.పి గమ్యస్థానం వివరాలు గానీ, పోర్టు గమ్యస్థానం వివరాలు గానీ ఇవ్వలేదు. కాబట్టి ఆ వివరాలు అందించాల్సింది'గా కోరింది. ఓటర్ల జాబితాలో అక్రమాలకు ప్రయత్నించిన వారి ఉనికి, ఆవాస ప్రాంతం కనుక్కోవడానికి ఈ వివరాలు చాలా అవసరం.ఎన్నికల సంఘం ఈ వివరాలు అందచెయ్యని పక్షంలో అలంద్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడిన పెద్ద తలకాయ (అది వ్యక్తి కావచ్చు, సంస్థ కావచ్చు, ఏ కాల్ సెంటరో కావచ్చు) ఎవరనేది బట్టబయలు చెయ్యలేరు. కర్నాటక సిఐడి 18 నెలలలో 18 అభ్యర్థనలు పంపినా ఎన్నికల సంఘం ఇప్పటి వరకు ఆ వివరాలు ఇవ్వలేదు. తొలుత కేవలం ఆరోపణలనుకున్నవి అక్రమాలేనని స్పష్టం అవుతున్నది. ఇదంతా ఒక పథకం ప్రకారం చేపట్టిన చర్యే అని కూడా స్పష్టం అవుతున్నది.కర్నాటక ఎన్నికల సంఘం ప్రధానాధికారి వివరణను అనుసరించి అలంద్‌లోని 10 పోలింగ్ కేంద్రాలలో ఓట్ల తొలగింపుకు పెట్టుకున్న దరఖాస్తులలో 5,994 ఫోర్జరీవే అని తెలియ వస్తుంది. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి ఈ మోసాన్ని గురించి బ్లాక్ స్థాయి అధికారులను హెచ్చరించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయించారు. ఈ మొత్తం వ్యవహారం అనేక ప్రశ్నలను రేకెత్తిస్తున్నది: ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ ద్వారా ఫారం 7 సమర్పించి ఓటు తొలగించమని వచ్చే అభ్యర్థనలను బ్లాక్ స్థాయి అధికారులు పర్యవేక్షించే ప్రక్రియ ఎలాంటి లోటు పాట్లు లేకుండా జరుగుతుందా లేదా? మన దేశ ప్రజాస్వామ్యాన్ని ఇంత పచ్చిగా నీరుగార్చేందుకు ప్రయత్నించడం ద్వారా ఎవరికి లబ్ధి చేకూరనున్నది? ఓటర్ల జాబితాలో అవకతవకలు చేయడానికిగాను వ్యక్తులు, కంపెనీలు ఆటోమాటిక్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నాయా? అవకతవకలు జరిగాయనేందుకు ప్రాథమికంగా విశ్వసనీయమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ కేంద్ర ఎన్నికల సంఘం మొదటి నుండీ ఈ ఆరోపణలను ఎందుకు తోసిపుచ్చుతూ వచ్చింది? ఇది దేశవ్యాప్తంగా జరుగుతున్నదా? ఓటర్ల జాబితాలో అక్రమాల గురించి ఒకటకటిగా అనేక ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో వీటిని అరికట్టే సామర్థ్యాన్ని సంతరించుకోవాలనే ఆలోచన ఎన్నికల సంఘానికి ఉన్నట్లా? లేనట్లా? ఎన్నికల్లో సమన్యాయం దక్కడం లేదన్న ఆందోళన నానాటికీ పెరుగుతున్న నేపథ్యంలో పౌరులను విశ్వాసంలోకి తీసుకుని ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘానికి ఉన్నదా? లేదా? అత్యున్నత స్థాయి జుడిషియల్ కమిషన్‌ను నియమించడం ద్వారా స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించడం కానీ, అన్ని రాజకీయపక్షాల ప్రతినిధులు, ఎన్నికల రంగ నిపుణులతో కూడిన కమిటీతో పారదర్శకంగా విచారణ జరిపించడానికి కాని ఎన్నికల సంఘం సిద్ధపడాలి. స్వయం ప్రతిపత్తిగల సంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం విశ్వసనీయత నేలబారుకు చేరింది. మన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి రాజ్యాంగంలోని 324, 326 అధికరణాల స్ఫూర్తితో సమ్మిళిత, సార్వజనీన ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# పండుగలతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపు ప్రజలందరినీ పండుగలు పేరుతో మతం మత్తులో ముంచితేలిస్తున్నాయి. సహజంగా దేశంలో ప్రజలకు దైవభక్తి ఎక్కువ. దీనిని ఆసరాగా చేసుకుని భారత రాజ్యాంగం ప్రకారం ప్రమాణం చేసిన పాలకులు, ఆ ప్రమాణాలను, రాజ్యాంగ లక్ష్యాలను పక్కన బెట్టి, సెక్యులర్ అనే భావన పాటించకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మత క్రతువుల్లో పాల్గొంటూ, ప్రజలను కూడా వీటిలో భాగస్వామ్యం చేయడం జరుగుతున్నది. దీంతో దేశం లో తాండవిస్తున్న నిరుద్యోగం, అధిక ధరలు, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, మానవ అభివృద్ధి వంటి అంశాలు పక్కదోవపట్టిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు. ప్రజలు కూడా ఇటువంటి అంశాలను సీరియస్‌గా ఆలోచించకుండా పండుగలు జరుపుకుంటూ కాలం వెల్లబుచ్చుతున్నారు. ఈ మతమైకంలో వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోకలేకపోవడం బాధాకరం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా, నేటికీ మన అక్షరాస్యత 74% శాతంగా ఉంది. ఇది కూడా కేవలం సంతకాలు చేసిన వారిని కలుపుకుంటే... లేదంటే అరవై శాతంలోపే... దీని వల్ల ప్రజల్లో చైతన్యం, అవగాహన లేకపోవడం వల్ల అసలు సమస్యలు, దేశంలో తాండవిస్తున్న నిరుద్యోగం, అధిక ధరలు వంటి అంశాలు అర్థం చేసుకోలేకపోవడంతో పాలకులుచెప్పే మాటల గారడీలో పడిపోతున్నారు. అందుచేతనే వారి జీవితాలు అన్ని రకాలుగా అంతంత మాత్రంగానే ఉన్నాయి.. నేటికీ దాదాపు సగం జనాభా ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ పథకం, సంక్షేమ పథకాలు, ఉచిత పథకాల మీదే ఆధారపడి జీవిస్తున్నారు. – నాగపూర్‌ను ముంచెత్తిన బౌద్ధ సంద్రం ప్రపంచంలో ఎక్కడా లేని వివిధ రకాల పండుగలు దేశంలో ఉన్నాయి. పూర్వం కాలంలో మామూలుగా పండుగ కార్యక్రమాలు జరుపుకుని, వారి దైనందిన జీవితంలో మునిగిపోయే వారు. కానీ నేడు పండుగలను 'పెద్ద పెద్ద ఈవెంట్స్' లాగా ప్రభుత్వాలే జరపటం ఆశ్చర్యం వేస్తుంది. పుష్కరాలు అని, పౌర్ణమి అని, ఉత్సవాలు అని భారీ ఎత్తున, రోజులు తరబడి చేయడం జరుగుతుంది.కొద్ది మొత్తంలో ప్రభుత్వాలు ఖర్చు చేసి, భారీ ఎత్తున ప్రజల నుంచి ఆదాయం సమకూర్చుకోవడం జరుగుతుంది. అనగా భక్తిని 'వ్యాపారం' గా మార్చివేసారు. ప్రజలు నుంచి కొన్ని కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. కొనుగోలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ కొనుగోలు దేవస్థానాలు, ట్రస్టులు, ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు భారీగా ఆర్థికంగా బలపడుతున్న పరిస్థితి. నేటి ప్రభుత్వాలు ప్రజలకు కావలసిన విద్య, వైద్యం, కనీస అవసరాలు తీర్చడం మానేసి, ప్రజలను మభ్యపెట్టే మత క్రతువుల్లో పాల్గొనేటట్లు ప్రోత్సాహిస్తున్నాయి. అసలు ఈ ఆధునిక కాలంలో ప్రపంచ



దేశాలతో పోలిస్తే వివిధ రంగాల్లో అనగా అక్షరాస్యత, ఆరోగ్యం, ఉద్యోగ, ఉపాధి విషయంలో, సంతోష సూచిలో, మానవ అభివృద్ధి సూచికల్లో మనం ఎక్కడ ఉన్నాం అని ప్రశ్నించుకుని ప్రభుత్వాలు పనిచేయాలి. కొంతమంది చేతిలోనే దేశసంపద కేంద్రీకృతమై, కొద్దిమంది బిలియనీర్ల సంపద పెరుగుదలచూసి దేశం త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుంది అని మురిసి పోవడం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఎందుచేతనంటే దాదాపు సగం జనాభా ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత, సంక్షేమ పథకాలతోనే జీవితాలు గడుపుతున్నారు. ఫిన్లాండ్, స్వీడన్, నార్వే వంటి దేశాలను దృష్టిలో ఉంచుకుని మన దేశాన్ని నడిపించాలి. వలసలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి. అవినీతిని నిర్మూలించాలి. దక్షిణ కొరియా, జపాన్, చైనా, క్యూబా వంటి దేశాలు ఉత్పత్తి రంగంలో ఎలా అభివృద్ధి చెందుతున్నయో చూసి దేశంలో అమలు చేయాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీటవేయాలి. శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి. 'ఆత్మనిర్భర్ భారత్, మేక్‌ఇన్ ఇండియా' అనే కార్యక్రమాలు మొదలు పెట్టి దాదాపు దశాబ్దం కాలం గడిచినా ఏ మేరకు ఆ లక్ష్యం చేరేమో ఈ ప్రభుత్వాలు పునఃసమీక్ష చేసారా! ఇటువంటి అంశాలపై దృష్టి సారించడం మానివేసి, కేవలం మత క్రతువులకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తే ఎలా! ఎప్పటికి మన దేశం 'వికసిత భారత్' అవుతుంది...!? ప్రపంచ దేశాలు అన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దూసుకుపోతుంటే మన విద్యాలయాల్లో తిరిగి వాస్తు, జ్యోతిష్యం, మతపరమైన అంశాలు వంటివి ప్రవేశపెడుతుంటే, ఇక మన విద్యార్థులు అంతర్జాతీయ విద్యార్థిగా ఎలా మారతాడో ప్రభుత్వాలు చెప్పాలి. ఇకనైనా ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలు విడనాడాలి. ప్రజల తలసరి ఆదాయం పెరగడానికి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి తగు చర్యలు తీసుకోవాలి. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు స్వస్తి పలకాలి. ప్రభుత్వాలు ఇకనైనా పటిష్ట చర్యలు తీసుకోవాలి. అప్పుడు మాత్రమే నిజమైన వికసిత భారత్‌గా ఉంటుంది.

# పాలిటెక్నిక్ కాలేజీ, మెడికల్ కాలేజీల

# మధ్యలో స్మశానమా...?

- బస్ దిగి కాలేజీకి వెళ్ళాలి అంటే భయబ్రాంతులేనా?
- రెండు కాలేజీ హాస్టల్ విద్యార్థులకు కాల రాత్రేనా?
- రాత్రులు నిద్రపోవాలి అంటే యుద్ధం చేయాల్సిందేనా?
- రెవిన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ కాలేజి, పాలిటెక్నిక్ పాలిటెక్నిక్ దగ్గరలో స్మశానం స్థలం సేకరణ కోసం ప్రయత్నాలు..
- తోట త్రిమూర్తులు ఎమ్మెల్యేగా స్మశాన స్థలం ఇచ్చినప్పుడు ఉపయోగించ లేని గ్రామస్తులు..
- అప్పుడు ఇచ్చిన స్మశాన స్థలం దూర భారం అంటూ నిర్లక్ష్యం..
- ఇప్పుడు భావితరాల భవిష్యత్తు చెప్పే కళాశాల మధ్యలో స్మశానం ఎలా?
- రాజకీయ పార్టీలు మెప్పుకోసం నాడు గ్రామ పెద్దలు,ప్రజలు మౌనం..
- స్మశానం కోసం ఇచ్చిన స్థలం ఇల్లు స్థలాలుగా మార్చి ఇచ్చిన వైసీపీ ప్రభుత్వంలో మంత్రి వేణు
- మెడికల్ కాలేజీ, పాలటెక్నీక్ కాలేజ యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన తెలిపే అవకాశాలు
- అగ్రహారం గ్రామ ప్రజలు అవగాహన లేని ఆలోచనలుతో నేడు ఆందోళన కరంగా మారె అవకాశం
- స్మశాన స్థలం విష్యంలో చోడవరం,అగ్రహారం గ్రామాల ప్రజలు మధ్యలో అడ్డంకులు లేకుండా రెవిన్యూ,పోలీస్ సిబ్బంది ప్రయత్నం చేసే విధంగా ఆలోచించాలి



రాజారత్న మెడికల్ కాలేజీ



ప్రభుత్వ పాలిటెక్నీక్ కాలేజీ



గతంలో తోట త్రిమూర్తులు ఇచ్చిన స్మశాన భూమి, 2019 లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో మంత్రి వేణు ఇల్లు స్థలాలు



మెడికల్ కాలేజీ మరియు ప్రభుత్వ పాలిటెక్నీక్ కాలేజీ మధ్యలో రామచంద్రపురం డివిజన్ రెవిన్యూ సిబ్బంది స్మశానం స్థలం కోసం కేటాయించే అవకాశం ఉందనే సమాచారం

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబికపల్లి అగ్రహారం గ్రామంలో ఇటీవల ఒక వ్యక్తి మరణించగా స్మశానం దగ్గరకి వెళ్లగా పక్క గ్రామస్థులు అడ్డుకున్న విషయం తెలిసిందే. అయితే ఇదే సమస్యపై అగ్రహారం గ్రామస్తులు సొంతంగా స్మశాన స్థలం కావాలని రామచంద్రపురం డివిజన్ రెవిన్యూ అధికారులు అయిన ఆర్డీఓ,ఎంఆర్ఓ లకు వినతిపత్రం ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే.అయితే దీనిపై రెవిన్యూ సిబ్బంది స్పందించి స్మశాన స్థల పరిష్కారం కోసం అడుగులు వేయడం జరుగుతుందని సమాచారం. అందులో భాగంగా అంభికపల్లి అగ్రహారం గ్రామంలో రాజారత్న మెడికల్ కాలేజీ మరియు పోలిటెక్నీక్ మార్గం మధ్యలో గత 50 సంవత్సరాలు పైగా కుటుంబ పోషణ నిమిత్తం వ్యవసాయం చేస్తున్న భూముని ఎంపిక చేస్తూంట్లు సమాచారం.ఇదే విషయంపై భూమి సాగు చేసే వ్యక్తులను డివిజన్ రెవిన్యూ ఆఫీస్ కు రావాలని తెలిపినట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా గత కొన్ని సంవత్సరాలుగా కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీగా తరువాత రాజారత్న మెడికల్ కాలేజీగా నడుస్తున్నది.ఈ మెడికల్ కాలేజీ రెవిన్యూ సిబ్బంది సూపించుబోతున్న స్థలం అతి సమీపంలో తూర్పు పక్కాగా ఉంది.అలానే అక్కడ నుండి కూతవేటి దూరంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ వుంది. ఈ పాలిటెక్నీక్ కాలేజీకి బస్ దిగి వెళ్ళాలి అంటే అ స్మశానం మీదగా వెళ్ళవలసి ఉంటుంది. అలా వెళ్లే సమయంలో కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు భయబ్రాంతులకు గురు అయ్యే పరిస్థితిలో ఉంటుందేమో అని ఆందోళనలో రెండు కాలేజీల యాజమాన్యం మరియు విద్యార్థులు. ఇక మార్గం మధ్యలో స్మశానం మాట పక్కన పెడితే కాలేజీ హాస్టల్ లలో ఉండే విద్యార్థులు రాత్రి సమయంలో నిద్రపోవాలి అంటే ఒక యుద్ధంమే చేయాల్సి వస్తుందేమో అని ఆలోచనలో పడతారు అనేది వాస్తవం.అలా ఆలోసిస్తే ఈ కాలేజీలలో విద్యార్థులను జాయిన్ చేయాలంటే వెనకడుగు వేసే అవకాశాలు ఎక్కువగా ఉండే అవకాశాలు ఉంటాయి.అయితే ఈ విషయంపై రెవిన్యూ సిబ్బందికి రెండు కాలేజీల యాజమాన్యం ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థిని,విద్యార్థులు తమ సమస్య తీసుకెళ్లే ప్రయత్నం మొదలుపెడతారు అనే దానిలో సదేహం లేనేలేదు సమాచారం. అస్సలు అగ్రహారం గ్రామానికి ప్రధానంగా స్మశాన స్థల సమస్య పరిష్కారం గతంలో తోట త్రిమూర్తులు ఎమ్మెల్యేగా ఉండగా అగ్రహారం యానమదల మార్గం మధ్యలో స్థలం సేకరించి దానికి చుట్టూ సుమారు 2లక్షలుతో పెన్సింగ్ వేసి అగ్రహారం గ్రామ ప్రజలుకు ఇచ్చారు.అలా ఇచ్చిన దగ్గర నుండి నేటి వరుకు అగ్రహారం గ్రామంలో చాలా మంది శనిపోయినా సమాధి చేయడానికి అక్కడకు తీసుకెళ్లకుండా పక్కన చోడవరం గ్రామానికి చెందిన స్మశానవాటికలో సమాధి కార్యకలాపాలు చేస్తూ కొనసాగుతూ వచ్చారు. అయితే నేడు చోడవరం గ్రామస్తులు భూమి మాది అంటూ నిరసన ద్వారా అగ్రహారం గ్రామంలో ఎవరైనా శనిపోతే సమాధి చేయడానికి వీలు లేదని తెలిపుతున్నారు.కాని నాడు తోట త్రిమూర్తులు ఈ సమస్యకు పరిష్కారం చేయగా దానిని లెక్కచేయకుండా వదిలేసిన అగ్రహారం గ్రామస్తులు. తరువాత 2019 ఎన్నికలులో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగా రామచంద్రపురం ఎమ్మెల్యే,మంత్రి వేణు హయాంలో అదే స్మశానం స్థలాన్ని ఇల్లు స్థలాలుగా కేటాయించి ఇచ్చారు.కాని అ సమయంలో గ్రామ ప్రజలు గాని,గ్రామంలో రాజకీయ నాయకులు అని చెప్పుకుంటూ వున్న వాళ్ళు కాని,పెద్దలు సహా అభ్యంతరాలు తెలపకుండా పెద్ద తప్పు చేశారు అనేది గమనించే అంశం. రామచంద్రపురం నియోజకవర్గం రాజకీయ నేతలు మెప్పు పొందాలనే ఉదేశంతో నాడు అంబికపల్లి అగ్రహారం గ్రామంలో అందరూ మౌనం వహించారు. ఇప్పుడు మళ్ళీ అదే సమస్యను తెరలేపడం ఎంత వారు కరెక్ట్ అనేది అగ్రహారం గ్రామ ప్రజలు వారికి వారే ఆత్మ విమర్శన చేసుకోవాలి అనే ఆలోచన భావం అందరిలో ఉందనేది వాస్తవం.అయితే మంత్రి వేణు గ్రామ అభిహృద్ధిలో ఎక్కడ కూడా అడుగులు వేయలేదనే విమర్శలు వున్నాయి.స్మశానం స్థలం అని తెలిసినా కూడా మంత్రి వేణు అవి ఏమి పటించు కోకుండా,ఇల్లు స్థలాలకు కేటాయించి ఇవ్వడం అనేది ముందు చూపు ఆలోచన లేదు అనేది తేటతేళ్లం అయ్యింది అనేది వాస్తవం. ఇస్తే ఇచ్చారు కాని పక్కన వున్న చోడవరం గ్రామస్థులుతో సంధి చేయకుండా వదిలేసిన మంత్రి వేణు. రాజారత్న మెడికల్ కాలేజీ మరియు ప్రభుత్వ పాలిటెక్నీక్ కాలేజీ దగ్గరలో స్మశానం అంటే వారికి ఇబ్బందులు కలిగే అవకాశాలు వునం దున అభ్యంతరాలు తెలిపే దిశగా అడుగులు వేస్తారని సమాసారం.అలానే రెండు కాలేజీల యాజమాన్యం కలిసి ఇదే సమస్యపై మంత్రి సుభాష్ ను మరియు డివిజన్ రెవిన్యూ అధికారులును కలిసి కాలేజీ మధ్య మార్గంలో స్మశానం అంటే అనేక మంది విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురావుతాయని వివరించె అవకాశం వుండే ఉంటుందని సమాచారం.అలా అయితే ఈ విషయంపై రామచంద్రపురం రెవిన్యూ అధికారులు ఎలా స్పందిస్తారో అని గ్రామ ప్రజలుతో పాటు రెండు కాలేజీలు ఎదురు చూస్తున్నారు. అస్సలు ఈ సమస్య రావడానికి కారణాలు పెద్దగా ఏమి లేనప్పుడుకి చోడవరం గ్రామ ప్రజలు ఒత్తిడి వలన స్మశానం స్థలం సమస్య బయటకు వచ్చింది.కాని గతంలో ఏనాడూ కూడా అలా జరిగే దాకలులేవు.ఎందుకు అంటే బ్రతికుండాగా నివాసం ఉండే ప్రదేశం కాదు కాని చనిపోయిన తరువాత సమాధి చేస్తే వచ్చే ఇబ్బందులు లేనందున పూర్వికులు నుండి కలిసి మెలిసి ముందకు సాగారు.ఈ సమస్య రావడానికి ప్రధాన కారణం అగ్రహారం గ్రామ ప్రజలు కూడా కారణం అయి ఉండవచ్చు. ఎందుకంటే స్థల వివాదం 2012 సంవత్సరంలో వస్తే తదుపరి 2019కి ముందు ఎమ్మెల్యే తోట సారవతో స్థల సేకరణ చేసి ఇచ్చినా కాని అగ్రహారం గ్రామ ప్రజలు యొక్క నిర్లక్ష్యం వలెనే మళ్ళీ ఈ సమస్య తెరప్పవలసి వచ్చిందనేది వాస్తవం.ఆనాడు అ స్థలం స్మశానంగా ఉపయోగించుకొని ఉంటే నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా అనేది గ్రామ ప్రజలు మనసులో మాట కూడా వాస్తవం.అగ్రహారం గ్రామానికి స్మశానం స్థల వివాదం శాశ్వత పరిష్కారం ఇప్పట్లో జరగదు అనేలా ఉంది అనటంలో సందేహంమే లేదు.కాని శాశ్వత స్థల పరిష్కారం దొరికే వరకు చోడవరం,అగ్రహారం గ్రామ ప్రజలతో రామచంద్రపురం పోలీస్ శాఖ మరియు డివిజన్ రెవిన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం ద్వారా పరిష్కారం దొరికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజాభిప్రాయం.

### టమాటా రైతులకు

## గిట్టుబాటు ధరలు ఇప్పించాలి..

### కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** టమాటా రైతులను తక్షణం ఆదుకోవాలనీ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో టమాటా రైతులకు గిట్టుబాటు ధరలేక పోవడంతో ఆదివారం ఆయన అక్కడ పర్యటించారు. రైతులతో మాట్లాడారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా అంతటా టమోటా రైతులను కిసాన్ కాంగ్రెస్ సమీకరిస్తుందన్నారు. ప్రభుత్వం 15 రోజుల్లోపు చర్య తీసుకోకపోతే రైతులు ఎదుర్కొంటున్న అన్యాయాన్ని ఎత్తిచూపడానికి రాష్ట్రవ్యాప్త నిరసనలు, ధర్నాలు రోడ్డు దిగ్బంధనాలను చేపడతామని హెచ్చరించారు. మదనపల్లె లోని ప్రతి టమోటా రైతుకు సంఘీ భావం తెలిపారు.ఇది కేవలం టమోటాల గురించే కాదనీ ఆంధ్రప్రదేశ్లో వ్యవసాయం మను గడకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. మదనపల్లెలోని టమోటా రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర కష్టాలను వెలుగులోకి తీసుకురావడానికి ముందుంటానని పేర్కొన్నారు. ఒకప్పుడు దక్షిణ భారతదేశ టమోటా రాజధానిగా ఉండేదన్నారు. భరించలేని నష్టాలను రైతులు ఎదుర్కొంటున్నారన్నారు. వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందన్నారు.ధరల అస్థిరత, దోపిడీ తో ఇక్కడి టమాటా రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.15 కిలోల టమాటా ధర రూ.600-900 నుండి రూ.200-300కు పడిపోయయాన్నారు. ఇది ఉత్పత్తి ఖర్చు కంటే చాలా తక్కువగా పేర్కొన్నారు.మధ్యవర్తులు కమిషన్ ఏజెంట్లు పారదర్శకంగా లేని వేలం ఆలస్యమైన చెల్లింపుల ద్వారా రైతులను దోపిడీ చేస్తారనీ ఆరోపించారు.సాగు ఖర్చు ఎక్కువగా ఉందన్నారు.విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కూలీ ఖర్చులు 40-50% పెరిగాయన్నారు.ఎకరానికి రూ.1-1.5 లక్షలు పెట్టుబడి పెట్టిన రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారనీ వాపోయారు.తక్షణ ధర మద్దతు ధర ప్రకటించాలన్నారు.ప్రభుత్వం గిట్టుబాటు ధర క్రేట్కు కనీసం రూ800 టమోటాలను సేకరించాలన్నారు. చిత్తూరు జిల్లాలో కోల్డ్ స్టోరేజ్, ప్యాక్హౌస్లు టమోటా ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలన్నారు.బెంగళూరు, హైదరాబాద్ చెన్నై మార్కెట్లకు రైతులు చేరుకోవడానికి రవాణా రాయితీలు కల్పించాలన్నారు. మధ్యవర్తుల దోపిడీని తగ్గించడానికి ఈ నామ్ కింద పారదర్శక ఈ వేలాలను అమలు చేయాలన్నారు. టమోటా రైతులకు పంట బీమాను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ దుగ్గనపల్లి సురేంద్ర రెడ్డి, సత్య సాయి జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ జి సజ్జిరెడ్డి, వైఎస్ఆర్ కడప జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ గంటా చిన రామిరెడ్డి, చిత్తూరు జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ బండ్ల సుబ్బారాయులు గౌడ్, నాయకులు అర్ వై సుబ్బారెడ్డి, మంగు నాయక్, చెన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### తోట వెంకటేశ్వరరావును

## అభినందించిన కూటమి నాయకులు

### గురువులను గౌరవించడం మన బాధ్యత



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువుల ప్రాధాన్యత కలిగినవారని గురువులను గౌరవించడం మన బాధ్యత అని కొత్తపేట మండల కూటమి నాయకులు తెలియజేశారు. ప్రపంచ గురు దినోత్సవం సందర్భంగా కొత్తపేట కాంతి భారతి విద్యా సంస్థల అధినేత అధ్యాపకులు తోట వెంకటేశ్వరరావును కూటమి నాయకులు సత్కరించారు. అధ్యాపకుడిగా విద్యార్థులకు విద్యను బోధిస్తూ ఆధ్యాత్మికంగా కూడా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రసిద్ధిగాంచిన పలివెల శ్రీ ఉమా కొప్పేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని భుజస్కందాలపై వేసుకుని నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆధ్యాత్మికంగా బోధించడం క్రమశిక్షణగా మెలగటం సమాజంలో సేవా కార్యక్రమాలు పట్ల అవగాహన కలిగేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుడు తోట వెంకటేశ్వరరావును కూటమి నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు గుబ్బల మూర్తి సంపత కనకేశ్వరరావు చిక్కం హనుమంతు తమ్మన సాయిప్రసాద్ ఆదిరెడ్డి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## దంత సమస్యలకు చక్కటి పరిష్కారం ఆయుష్ డెంటల్

### 9వ వార్షికోత్సవం సందర్భంగా ఉచితంగా ప్రజలకు వైద్య సేవలు



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆయుష్ డెంటల్ కేర్ 9 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 3వ తేది నుండి 15వ తేది వరకు ఉచిత డెంటల్ చెకప్, ఒ.పి, డెంటల్ ఎక్సరే తదితర ట్రీట్ మెంట్ లపై 30% డిస్కౌంట్ కలదని ఆస్పత్రి మేనేజర్ శ్యామ్ ఆదివారం తెలిపారు. అవసరం అయిన వారికి మందులతో పాటు మౌత్ వాష్, పేస్టు ఏదైన ట్రీట్ మెంట్ చేయించుకున్న వారికి ఉచితంగా పళ్ళ క్లీనింగ్ చేయబడునని ఆసుపత్రి మేనేజర్ శ్యామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఆదివారం డాక్టర్ సజన్ ఆనంద్ మాట్లాడుతూ వేల మందికి చిరునవ్వును అందిస్తూ అనేక మందికి ఇంప్లాంట్స్ పద్ధతి ద్వారా పిక్సిడ్ పళ్లు కట్టుట, యాక్సిడెంట్ లో విరిగిన దవడ ఎముకను అతి సులువుగా సర్జరీ ద్వారా సరిచేయుట ఆనందంగా ఉందని అన్నారు. అత్యాదునిక పరికరముతో పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా అన్ని దంత సమస్యలకు చక్కటి పరిష్కారం చూపించడమే కాకుండా ఇ హెచ్ ఎస్ డెంటల్ హస్పటల్స్ విభాగంలో ఏపీ లోనే టాప్ - 3 హాస్పిటల్లో ఒకటిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఆసుపత్రి 9వ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యం ఫౌండేషన్ అధ్యక్షులు వాసంశెట్టి సత్యం కేక్ కటింగ్ చేసి ఆసుపత్రి సిబ్బందికి డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి చినబాబు, విజయానంద్, వైద్యులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు పిఆర్ఓగా ప్రసాద్ నాయుడు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నియోజకవర్గ పిఆర్ఓ (ప్రజా సంబంధాల అధికారి)గా ప్రసాద్ నాయుడును నియమించారు. వాడపాలెంలోని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు క్యాప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి తనను పిఆర్ఓగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రసాద్ నాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా సంబంధాల విభాగం ద్వారా పార్టీ కార్యక్రమాలు ప్రజా సమస్యలు సమర్ధవంతంగా మీడియాలో ప్రతిఫలించేలా కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో అనుసంధానం చేసుకుంటూ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం అయ్యేలా తన వంతు సహకారం అందిస్తానని ప్రసాద్ నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు.

## అమలాపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. పట్టణంలోని కాలేజ్ రోడ్లోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు లయన్ సూదా గణపతి నేతృత్వంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ హైదరాబాద్కు చెందిన ఏవీఎస్ హాస్పిటల్స్ పర్యవేక్షణలో వెరికోస్ వెయిన్స్ చికిత్సపై ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఆళ్లగడ్డకు చెందిన వేద నేచురల్స్ పంచగవ్య ఆరోగ్య కేంద్రం ప్రతినిధులచే ఉచిత కన్సల్టేషన్ కూడా అందించినట్లు వివరించారు. మధుమేహం, అధిక రక్తపోటు, థైరాయిడ్, సంతానలేమి, చర్మవ్యాధులు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు మహర్షులచే తెలియజేయబడిన భారతీయ సాంప్రదాయ వైద్య విధానాల ద్వారా ఉపశమనం పొందే మార్గాలను పంచగవ్య కేంద్రం వారు వివరించినట్లు తెలిపారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో సుమారు 100 మంది లబ్ధిపొందారు. ఈ కార్యక్రమంలో ఏవీఎస్ హాస్పిటల్స్ డాక్టర్ బి.లావణ్య, కౌన్సిలర్ పి.భాను శ్రీ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి.శ్రీనివాస్, వేద నేచురల్స్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ వి.నరేంద్రదేవ్, లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ బెహరా వీర హనుమంతరావు, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ సేట్ అనిల్ కుమార్, ఐపిపి లయన్ రవణం వేణుగోపాల్ రావు, మొదటి వైస్ ప్రెసిడెంట్ లయన్ చిక్కాల సతీష్, లయన్ సుగ్గు గోపాలకృష్ణ (గోపి), లయన్ గుమ్మళ్ళ అచ్యుత రామయ్య (తాతయ్య కాపు) తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి

# నిమజ్జన కార్యక్రమం



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ కాపవరం సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఆదివారం అమ్మవారిని ప్రత్యేక వాహనంపై అలరింపజేసి, తీన్మార్ వాయిద్యాలు, వివిధ వేషధారణలతో ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నీరుకొండ బాబ్జి, మోటార్స్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు కట్ట సత్తిబాబు, సాయి, భక్తులు పాల్గొన్నారు.

చింతచెట్టు కనకదుర్గమ్మ ఆలయంలో

# అన్న సమర్పణ

డాక్టర్ టి.కే విశ్వేశ్వరరెడ్డి చేతుల మీదుగా భక్తులకు ప్రసాదం అందజేత





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదివారం మధ్యాహ్నం స్థానిక రాజమండ్రి పేపర్ మిల్లు నుండి రాజీవ్ గాంధీ కాలేజీకి వెళ్లే దారిలో చింత చెట్టు ప్రక్కన ఉన్న కనకదుర్గమ్మ ఆలయం నందు దసరా ఉత్సవాల పూర్తి అయిన సందర్భంగా గుడి దగ్గర 2000 మందికి మహా అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు టి.కే. విశ్వేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ఆలయ కమిటీ వారు ఎంతో ఘనంగా, కన్నుల పండుగగా తొమ్మిది రోజులు దసరా ఉత్సవాలను నిర్వహించి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఆ కనకదుర్గమ్మ అమ్మవారి దయ, అనుగ్రహాలు ప్రజలు అందరి మీద మెండుగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ శ్రీ కనకదుర్గ అమ్మవారికి దసరా తొమ్మిది రోజులు కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు చేసి భక్తులు కనకదుర్గ అమ్మవారి కృపా కటాక్షాలు పొందారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సిహెచ్. లోవ వరప్రసాద్, కమిటీ మెంబర్లు ఇప్పిడి శ్రీనివాస్, స్వర్ణపూడి అప్పారావు, నవీన్ జోషి,దూబ శీను, వాసు, ప్రసాద్, వెంకటేష్, సంతోష్, భాస్కరరావు, శ్రీనివాసరావు మరియు ఆలయ పూజారి కె. సోమ సుందరం మరియు భక్తులు పాల్గొన్నారు.

ఆదిత్య వాలంటీర్లతో కలిసి

# నాగేశ్వరరావు 68వసారి రక్తదానం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లచే రక్తదాన కార్యక్రమం జరిగింది.స్థానిక జెయన్ రోడ్ లోని రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ వద్ద ఎ.కె.సి.రోటరీ హాల్ లో జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తన చిన్ననాటి స్నేహితులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ విశ్వనాథం భాస్కరరామ్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తో కలిసి 68వ సారి నాగేశ్వరరావు రక్త దానం చేయటం ఆనందకరమని అన్నారు. మొత్తం 11 యూనిట్స్ రక్తం దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయదీప్,సాయి అనే ఎం.సీ.ఏ.స్టూడెంట్స్ పాల్గొని విరివిగా రక్తదానం చేయడం ముదావహం. ఈ కార్యక్రమంలో సూర్య సందీప్ మనోజ్ చందు వినయ్ ,డాక్టర్ బి హెచ్ వి రమాదేవి, బి.విమల, పి. సాయి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వైద్య శిబిరాలు ఎంతో మేలు చేస్తాయి

ఎమ్మెల్సీ సోము వీర్రాజు



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** పేదలకు వైద్య శిబిరాలు ఎంతగానో మేలు చేస్తాయని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. వెంకటేశ్వర వెల్ఫేర్ సొసైటీ మరియు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) డాక్టర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం ఆధ్వర్యంలో మూలస్థానం గ్రామం లక్ష్మీ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఆవరణలో స్థానిక పీఎంపీ సభ్యులు,సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు తోట వెంకటేశ్వరరావు సారధ్యంలో ఆదివారం రాజమండ్రికి చెందిన సుభద్ర హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రారంభించి మాట్లాడుతూ పల్లెల్లో పేదల ఆరోగ్య సంరక్షణకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. గ్రామాల్లో ప్రజల వ్యాధులకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్ లో నాన్ కమ్యునికేబుల్ డిసీజస్ 4.0 ద్వారా స్క్రీనింగ్ చేసి అందించే వైద్య సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఆకుల దుర్గాప్రసాద్, డాక్టర్ రాజేష్ వర్మ, డాక్టర్ ప్రవీణ లు హాజరై వైద్య సేవలందించారు.ఉచితంగా ఈసీజీ పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి సుమారు అయిదు వందల మందికి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లంక వర ప్రసాదరావు,పీఎంపీ అంబేద్కర్ జిల్లా అధ్యక్షులు కోన సత్యనారాయణ, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బళ్లా శ్రీనివాసరావు, ఆలమూరు మండల పీఎంపీ కన్వీనర్ ఏడిద లక్ష్మణాచార్యులు, టీడీపీ అధ్యక్షులు గానుగుల చిన్న,జనసేన అధ్యక్షులు తోరాటి అర్జునరావు,ఆలమూరు టీడీపీ అధ్యక్షులు ఈధల సత్తిబాబు, మండల జనసేన అధ్యక్షులు సలాది జయప్రకాష్ నారాయణ, దొడ్డా రామలక్ష్మి,తోరాటి ఆంజనేయులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

2029 ఎన్నికలలోనూ బత్తుల కుటుంబానికే

# ఎన్డీఏ కూటమి టిక్కెట్ : బత్తుల



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** 2029లో వచ్చే ఎన్నికలలో ఎన్డీఏ కూటమి కొనసాగుతుందని రాజానగరం నియోజకవర్గ టికెట్ బత్తుల కుటుంబానికే దక్కుతుందని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఆటో కార్మికుల సేవలో కార్యక్రమానికి విచ్చేశారు. ఒక సందర్భంలో బత్తుల పాత్రికేయులతో మాట్లాడుతూ వచ్చే 2029 ఎన్నికల్లోను ఎన్డీఏ ప్రభుత్వం తరఫున టికెట్టు తన కుటుంబానికే దక్కుతుందని గంటాపాదంగా తెలిపారు. తనకు ప్రాణం ఉన్నంతవరకు జనసేన పార్టీలోనే కొనసాగుతానని, రాజానగరం నియోజకవర్గంలో తెదేపా,జనసేన, భాజపా పార్టీలలో పురుషుల తరుపున తనకు, మహిళలయితే తన సతీమణి వెంకటలక్ష్మికి టిక్కెట్టు దక్కించుకొని, ఇంతకంటే ఎక్కువ మెజార్టీ సాధించి, తప్పక విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అందువల్లే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. ఎన్డీఏ మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలతో మంచి సత్సంబంధాలు ఉన్నాయన్నారు.

# విద్యార్థులకు స్వర్ణాంధ్ర రాంబాబు సహాయం..

పేదరికంతో చదువు ఆగిపోకూడదన్నది రాంబాబు ఉద్దేశ్యం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇప్పటివరకు స్వర్ణాంధ్ర సేవా సంస్థ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు విద్యార్థుల పేదరికం చదువుకి అడ్డం కాకూడదనే ఉద్దేశ్యంతో తన ఉద్యోగ విరమణ ద్వారా వస్తున్న పెన్షన్‌తో ప్రతీ ఏటా ఆరుగురు విద్యార్థులకు సహాయం అందించడానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు ఆదివారం స్థానిక లాలాచెరువు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో ఇంజనీరింగ్, మెడిసిన్, ఎంఎల్‌టి, పాలిటెక్నిక్ ఇతర కోర్సులు చదువుతున్న విద్యార్థులకు రూ 10 వేల చొప్పున ఆర్థిక సహకారం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ మారిశెట్టి జితేంద్రతో కలిసి గుబ్బల రాంబాబు విద్యార్థులకు చెక్కులు అందచేసారు. జితేంద్ర మాట్లాడుతూ రాంబాబు అందిస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకుని ఇప్పుడు ఆర్థిక సహకారం పొందిన విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చదువుకుని సహాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. కుటుంబ పేదరికం కారణంగా చదువు ఆగిపోకూడదన్న ముఖ్య ఉద్దేశ్యంతో రాంబాబు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చదువు మాత్రమే మనిషిని ఉన్నత శిఖరాలకు తీసుకువెళుతుందని విద్యార్థులు కష్టపడి ఆ స్థాయికి చేరాలని జితేంద్ర ఆకాంక్షించారు. గుబ్బల రాంబాబు మాట్లాడుతూ తనకు వస్తున్న పెన్షన్ ద్వారా ప్రతీ ఏటా 6గురు మెరిట్ విద్యార్థులకు ఈ విధంగా ఆర్థిక సహకారం అందిస్తానని తెలిపారు. బాగా చదువుకునే వారిని ప్రోత్సహించడం ద్వారా మరింతగా వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు తన వంతుగా ఈ ప్రయత్నం ప్రారంభించినట్టు వివరించారు. ప్రతి ఏటా రాంబాబు స్వగ్రామైన యండమూరి లో 10వ తరగతి ఇంటర్మీడియట్ లలో అత్యంత ప్రతిభను కనబరిచిన వారందరినీ ప్రోత్సహించేందుకు నగదు పురస్కారం వారి తల్లిదండ్రులను సత్కరించడం చేస్తున్నామని తెలిపారు.ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ కోణాల సీతామహాలక్ష్మి సిపి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధినేత చింత నాగ గౌరీ శంకర ప్రసాద్‌లు అతిథులుగా పాల్గొన్నారు.స్వరాంధ్ర సిబ్బంది సింధు, స్వామి శంకర్రావు, మీరా కుమారి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

ఎపిఎంఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా

# పోతురాజు (సత్య) నియామకం..

విజయవాడలో ప్రధాన కార్యాలయంలో ఢిల్లీబాబు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏ.పీ.ఎం.ఎఫ్) రాష్ట్ర కార్యదర్శిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సీనియర్ జర్నలిస్టు పోతురాజు సత్య నియమితులయ్యారు. ఆదివారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీబాబు రెడ్డి రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో ఈ నిర్ణయం ప్రకటించారు. సత్యకు పలువురు ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ద్వారా జర్నలిస్టులకు సంక్షేమం ఆరోగ్యం అభివృద్ధి చేకూరేలాగా కమిటీలు వేసుకొని మూడు జిల్లాలను సమన్వయంతో కలిపి ముందుకు వెళ్తానని జర్నలిస్టు సత్యా ఒక ప్రకటనలో తెలిపారు.

# గురువులను గౌరవించడం మన బాధ్యత..



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువుల ప్రాధాన్యత కలిగినవారని గురువులను గౌరవించడం మన బాధ్యత అని కొత్తపేట మండల కూటమి నాయకులు తెలియజేశారు. ప్రపంచ గురు దినోత్సవం సందర్భంగా కొత్తపేట కాంతి భారతి విద్యా సంస్థల అధినేత అధ్యాపకులు తోట వెంకటేశ్వర రావును కూటమి నాయకులు సత్కరించారు. అధ్యాపకుడిగా విద్యార్థులకు విద్యను బోధిస్తూ ఆధ్యాత్మికంగా కూడా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రసిద్ధిగాంచిన పలివెల శ్రీ ఉమా కొప్పేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని భుజస్కందా లపై వేసుకుని నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆధ్యాత్మికంగా బోధించడం క్రమశిక్షణగా మెలగటం సమాజంలో సేవా కార్యక్రమాలు పట్ల అవగాహన కలిగేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుడు తోట వెంకటేశ్వరరావును కూటమి నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు గుబ్బల మూర్తి సంపత కనకేశ్వరరావు చిక్కం హనుమంతు తమ్మన సాయిప్రసాద్ మాదిరెడ్డి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో ఘనంగా ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

కళాగౌతమి సారధ్యంలో జాన్సన్ అభినందన ఘన సత్కారం - సేవ నిరతికి పురస్కారం అందుకున్న జాన్సన్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ లో ఆదిత్య డిగ్రీ కళాశాల సెమినార్ హాల్లో కళాగౌతమి సారధ్యంలో ఉపాధ్యాయులను సత్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వందేమాతరం గీతం ఆలపించి జ్యోతి ప్రజ్వలనతో చేశారు. కార్యక్రమంలో సెయింట్ జాన్సన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ (సెక్రటరీ మరియు కరస్పాండెంట్) అధినేత రాజ్యమహేంద్రవరం అర్బన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సమరయోధులు శ్రీమద్దూరి అన్నపూర్ణసేవా సమితి రాజమహేంద్రవరం డైరెక్టర్ ఆల్ ఇండియా మలయాళ అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కేరళ స్కూల్ స్టేట్ కోఆర్డినేటర్, రాజమహేంద్రవరం కేరళ సమాజ సెక్రటరీ వరల్డ్ మలయాళీ కౌన్సిల్ అడ్వైజరీ చైర్మన్, వంటి 20 పైచిలుకు ఎన్నో పదవులు నిర్వహిస్తున్న జాన్సన్ చాలీస్సేరీకి కళాగౌతమి అభినందన పురస్కారం ఇచ్చింది. ముందుగా ముంగడ సూర్యనారాయణ ఉత్తమ ఉపాధ్యాయులు స్వాగత వచనాలు పలికారు. తదుపరి సభాధ్యక్షులు కళా గౌతమి వ్యవస్థాపకులు గౌరవనీయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు ఎస్.పి.గంగిరెడ్డి,కళా గౌతమి అధ్యక్షులు యార్లగడ్డ మోహన్ రావు, ఎస్కేవిటి డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు శాఖ డాక్టర్ పీ.వీ.పీ సంజీవరావు,డాక్టర్ బిహెచ్‌వి రమాదేవి,ఆదిత్య డిగ్రీ కళాశాల అసిస్టెంట్ తెలుగు ప్రొఫెసర్ మరియు కళా గౌతమి కార్యదర్శి) గౌరవనీయులు కె.రాజు (పూర్వ మండల రిసోర్స్ పర్సన్ ఉపాధ్యాయ ఆత్మీయ బంధు,) మొదలగు వారిని ఆహ్వానించారు.జాన్సన్ చాలీస్సేరీ 25 సంవత్సరాలలో వెయ్యి మందికి పెరిగిన విద్యార్థులతో నున్న పాఠశాలగా తీర్చిదిద్దినందుకు, వారిని ఎన్నో పదవులు వరించినందుకు, వారి నియమ నిబద్ధతలకు, పట్టుదలకు,కృషికి, సేవ నిరతికి పురస్కారం ఇవ్వడం జరిగిందని ఇంతకు మునుపు కళా గౌతమి సత్కారాలే గాని ఈ 33 ఏళ్లలో ఎవరికి అవార్డులు ప్రకటించలేదని వ్యవస్థాపకులు డాక్టర్ బి.వి.ఎస్.మూర్తి తెలియజేశారు. అర్హత కలిగిన వాళ్ళకి అవార్డులు అవే వరిస్తాయని వారి సందర్భంగా చెప్పారు. శ్రీ జాన్సన్ చాలీస్సేరీ దంపతులిద్దరినీ, సన్మాన పత్రం, జ్ఞాపిక, శాలువాలతో పుష్పమాలలతో సత్కరించారు. లోగడ సత్కార గ్రహీతకు గురు బ్రహ్మ ఉత్తమ ఉపాధ్యాయుడు వంటి అనేక అవార్డులు వచ్చాయని, కులమత భేదం లేకుండా అందర్నీ కలుపుకుని ఆల్ రౌండర్ గా వెళ్లే అద్భుత వ్యక్తి వీరని ఈ సందర్భంగా వేదిక మీద ఉన్న వ్యక్తులు వారిని ప్రశంసించారు. విజయ యొక్క గొప్పతనాన్ని గురించ కళా గౌతమి అధ్యక్షులు డాక్టర్ పి వి సంజీవరావు, డాక్టర్ బి హెచ్ వి రమాదేవి, బలరాం నాయుడు, కె.విజయలక్ష్మి, ముంగడసూర్యనారాయణ, రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, ఎంతో గొప్పగా ప్రశంసించారు. ఆ స్కూల్లో పనిచేసే ఉపాధ్యాయులు తమను ఎంతో ఆత్మీయంగా జాన్సన్ చూస్తారని కష్టసుఖాలు తెలుసుకుంటారని పాతికేళ్లుగా పనిచేస్తున్నామని ఎందరో పేద విద్యార్థులు చదివిస్తున్నారని మంత్రి దుర్గేష్‌కు లక్ష రూపాయలు వితరణ అందజేశారని ఆయన చేస్తున్న కార్యక్రమాలను తెలియజేశారు. కవి యార్లగడ్డ మోహన్ రావు సన్మాన పత్రాన్ని రాసి చదివారు. అతిథులందరికీ జ్ఞాపికలు ఇచ్చి పూలమాలలతో సత్కరించి శాలువాలు కప్పారు. ఆదిత్య డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి జాన్సన్‌ను సత్కరించారు. ఎందరో సత్కారాలను పొందుతూ వారు క్రమశిక్షణ గంగిరెడ్డి వద్ద నుండి నేర్చుకున్నానని, ప్రతి సంవత్సరం తన జన్మదినోత్సవానికి వారు వచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తారని తమ కృతజ్ఞతలు తెలియజేశారు. తన గురువులు తనను, తీర్చిదిద్దారని వారి గురువును సత్కరించారు. విచ్చేసిన ప్రతి ఒక్కరూ వారిని ప్రశంసలు జల్లుతో ముంచివేశారు. కళా గౌతమి వ్యవస్థాపకులు డాక్టర్ బి వి ఎస్ మూర్తి ఇండస్ నది వలన హిందూ మహాసముద్రం వల్ల మనది హిందూ దేశం అయిందని మనది వైదిక మతం అని హిందూ అనేది మతం కాదని వేదాల్లో కూడా ఇండియాలో ఉన్న వాళ్ళందరూ ఎవరైనా హిందువులని వారి సందర్భంగా చెప్పారు. కులమతాలకు అతీతమైన ఒక పాఠశాలను జాన్సన్ ప్రారంభించినందుకు హృదయపూర్వకంగా అభినందించారు. వేదికపై మాజీ కార్పొరేటర్, కె.విజయలక్ష్మి ఉపన్యాసాలు అలరించాయి.



## ఆంధ్రా శబరిమలలో ఉద్యోగ అవకాశాలు...!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో అన్నవరం తర్వాత ప్రసిద్ధి పుణ్య ఆధ్యాత్మిక కేంద్రంగా నిత్యం విరాజిల్లుతున్న ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పెదమల్లాపురం పంచాయతీ శివారు సిద్దివారిపాలెంలోని ఆంధ్రా శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో వారం రోజుల పాటు ఆధ్యాత్మిక, ఆలయ కార్యక్రమాల నిర్వాహణలో ఆర్జిత సేవలను అందించేందుకు ముగ్గురు ఉత్సాహవంతులైన యువకులు కావాలని భూపతి, గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ఆంధ్రా శబరిమల ట్రస్ట్ చైర్మన్ కుసుమంచి శ్రీసత్య శ్రీనివాసరావు గురు స్వామి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఆలయంలో అక్టోబరు 9,10,11 వ తేదీల్లో 1,008 కలశాలతో మహా కుంభాభిషేకాన్ని, 11 న మహా శక్తివంతమైన కలశ మహా కుంభాభిషేకాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. అలాగే 28 న సహస్ర బిల్వార్చన, 29 న లక్షబిల్వార్చన కార్యక్రమాల్ని నిర్వహిస్తామని, 30 న అత్యంత అద్భుతమైన మహా కోటి బిల్వార్చన ప్రారంభించి, నవంబరు 18 వరకూ ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ నిత్యం కొనసాగిస్తామని, ఈ 18 రోజులు నిత్యం మహాకోటి బిల్లార్చన 18 రోజులు మెట్ల పూజ (పడి వెలుగించుట) వంటి కార్యక్రమాలను అత్యంత వ్యయం ప్రయాసలతో భారీ ఎత్తున నిర్వహిస్తున్నందున పని వత్తిడి అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఉన్న సిబ్బందికి అదనంగా తాత్కాలిక ప్రాతిపదికన వారం రోజుల పాటు అంతా తామై ఆధ్యాత్మిక సేవలను అందించేందుకు ప్రతిభ ఉండి, మేనేజ్మెంట్ చేయగలిగిన ఉత్సాహ వంతులైన, చురుకైన, తెలివైన ఇద్దరు లేదా ముగ్గురు యువకులు కావాలి అన్నారు. వీరు ఆలయానికి స్థానిక మండల ప్రాంతీయులై ఉండి, రేయింబవళ్లు పని చేయాల్సి ఉంటుందన్నారు. ఉచిత భోజన, ఆవాస సదుపాయం కల్పిస్తామని, వీరి సేవలకు ప్రతిఫలంగా సంభావన ఇస్తామన్నారు. ఈ వారం రోజుల సేవా కాలంలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి భవిష్యత్తు కాలంలో కూడా ఆలయం తరఫున నిర్వహించే మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మంచి మంచి అవకాశాలను కల్పిస్తా మన్నారు. ఆసక్తి కలవారు మరిన్ని వివరాలకు 9550258507 / 9397925007 వాట్సాప్ నెంబర్లలో సంప్రదించాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కుసుమంచి శ్రీసత్య శ్రీనివాసరావు గురుస్వామి ఆదివారం ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## తేటగుంట బాలింత మృతిపై ఆందోళన విరమణ






**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బాలింత మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఉదయం తుని మండలం టి.తిమ్మాపురం గ్రామానికి చెందిన బాధితులు తుని ఏరియా ఆస్పత్రి వద్ద నిర్వహిస్తున్న ఆందోళన ముగిసింది. ఆస్పత్రి సూపరెంటెండెంట్ వివరణ, నాయకుల హామీతో ఆందోళనకారులు శాంతించారు. దీంతో ఆస్పత్రి వద్ద పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాయి. తుని మండలం తేటగుంట తిమ్మాపురం గ్రామానికి చెందిన కాపారపు రత్నకుమారి(29) శనివారం కవలలకు జన్మనిచ్చింది. అయితే ఇది జరిగిన కొన్ని గంటలకు రక్తస్రావం జరగడంతో వైద్యులు కాకినాడ రిఫర్ చేశారు. అయితే ఆమెను కాకినాడకు తరలించే క్రమంలో అన్నవరం వద్ద పరిస్థితి విషమించడంతో మళ్లీ తుని ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చారు. అయితే కొద్ది సేపటికే ఆమె మరణించింది. తుని ఏరియా ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే రత్నకుమారి మృతి చెందిందని ఆరోపిస్తూ బాధితులు శనివారం ఉదయం నుంచి ఆస్పత్రి వద్ద బాధితులు ఆందోళన నిర్వహిస్తున్నారు. ఆస్పత్రి ఎదుట ఆస్పత్రి అధికారులకు, వైద్య సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఒకానొక దశలో ఆవేదనతో బాధితులు సూరవరం రోడ్డుపై బైటాయించి సుమారు గంటసేపు ఆందోళనచేసి రవాణాను అడ్డుకున్నారు. రోడ్డుపై టెంట్ వేసి ధర్నా చేయడానికి సమాయత్తం అయ్యారు. అయితే పోలీసులు అడ్డుకోవడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. మరో వైపు సూపరింటెండెంట్ స్వప్న.. నాయకులు చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, యినుగంటి సత్యనారాయణ, పోలిశెట్టి రామలింగేశ్వరరావు సమక్షంలో బాధితులతో పలు దఫాలు చర్చలు జరిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు. సూపరింటెండెంట్ వివరణ, నాయకుల హామీతో ఎట్టకేలకు ఆందోళనకారులు శాంతించారు. ఆందోళన విరమించి బాలింత మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. స్థానికంగా శవ అంతిమ సంస్కారాలను నిర్వహించారు.

## తుని ఏరియా ఆసుపత్రిలో గర్భిణి మృతిపై పూర్తి స్థాయి విచారణ

### జిల్లా కలెక్టర్ షన్మోహన్



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆదివారం రాత్రి కవలలకు జన్మనిచ్చిన అనంతరం తల్లి మరణించిన సంఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విచారణకు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి (జి.జి.హెచ్) సూపరింటెండెంటును నియమించాం అన్నారు. ఇంకా ఆయన వెల్లడించిన వివరాలు యధాతథంగా ఇలా ఉన్నాయి. తుని మండలం తేటగుంట తిమ్మాపురం గ్రామానికి చెందిన గర్భిణి పి.రత్నకుమారి (29)ని 3 తేదీన మధ్యాహ్నం 1.40 గంటలకు తుని ఏరియా ఆసుపత్రిలో సుఖ ప్రసవానికి చేర్పించారు. ఆమె 4న శస్త్ర చికిత్స ద్వారా ఇద్దరు ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మను ఇచ్చారు. శస్త్రచికిత్స అనంతరం మొదట్లో రోగిణి పరిస్థితి స్థిరంగా ఉండగా, మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో స్వల్ప రక్తస్రావం గమనించబడింది. తక్షణమే చికిత్సగా క్లాట్స్ తొలగించి, ఒక యూనిట్ బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ చేయడం జరిగింది. సాయంత్రం 4.30 గంటలకు కూడా రోగిణి ప్రాణ సూచికలు సాధారణంగా ఉన్నట్లు రికార్డుల్లో ఉంది. అయితే రాత్రి 9.30 గంటల సమయంలో మరోసారి రక్తస్రావం ప్రారంభమైంది. ఆ సమయంలో హీమోగ్లోబిన్ స్థాయి 5 గ్రాములుగా, ప్లేట్‌లెట్ కౌంట్ 60,000 గా తేలింది. సీనియర్ డ్యూటీ డాక్టర్, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ అన్నపూర్ణ వెంటనే తగు వైద్యం చేసారు. రోగిణి ఆరోగ్య పరిస్థితి తీవ్రమవడంతో రాత్రి 10 గంటకు ఆమె భర్త, కుటుంబ సభ్యులకు ప్రమాద స్థితిని తుని ఆస్పత్రి వైద్య సిబ్బంది వివరించి, పై స్థాయి ఆసుపత్రికి తరలించాలనే సలహా ఇచ్చారు. ఆమెను తుని నుంచి 10.45 గంటలకు 108 అంబులెన్సులో తరలించినప్పటికీ తిరిగి ఇదే ఆస్పత్రికి 11.50 గంటలకు తీసుకు వచ్చారు. ఆ సమయానికి రోగిణి స్పందించక పోవడంతో వెంటనే సీపీఆర్ చేసినప్పటికీ అన్ని ప్రయత్నాలు విఫలమై, తెల్లారితే ఆదివారం 12.30 గంటలకు ఆమె మరణించిందని వైద్యులు ధృవీకరించారు. ఈ నేపథ్యంలో ఒక స్థానిక నాయకుడు ప్రజలను సమీకరించడానికి ప్రయత్నించగా సంఘటన వివరాలు పూర్తిగా కుటుంబ సభ్యులకు వివరిస్తూ పరిస్థితిని శాంతియుతంగా చక్కదిద్దినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మొత్తం సంఘటనలో తుని ఏరియా ఆసుపత్రి వైపు నుంచి ఏవైనా లోపాలు ఉన్నాయా అన్న అంశంపై సవివర విచారణ జరిపేందుకు జి.జి.హెచ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆ ప్రకటనలో వెల్లడించారు.

## గోవధ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### ప్రభుత్వం దృష్టికి గోసంరక్షణ ప్రాధాన్యత తీసుకెళ్ళాలి – గో సంరక్షణ, గో శాలల నిర్మాణం ప్రధాన లక్ష్యం



కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ : గోవధ నిషేధం, జంతు సంరక్షణ చట్టం (1977) ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరింత పటిష్టంగా అమలు చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా అవసరం అయినన్ని గోశాలలను నిర్మించి, గో సంరక్షణను ప్రభుత్వమూ చేపట్టాలని గోమాత సంరక్షణా అభిలాషులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యుల పరంపర, ఉత్తర శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ అవిముక్తేశ్వరానంద సరస్వతి శంకరాచార్యుల తరఫున రాజస్థాన్ నుండి విచ్చేసిన శ్రీశ్రీశ్రీ తీర్థ బ్రహ్మచారి స్వామీజీ బృందం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా కాకినాడ జిల్లాలో ఆదివారం పర్యటించింది. జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు అజయ్ వర్మ ఠాకూర్ పర్యవేక్షణలో కాకినాడ జిల్లా గోసంసద్ నల్లల రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లాలోని తుని, అన్నవరం గ్రామాల్లోని గోశాలలను ఈ గో సేవా యాత్రా బృందం సందర్శించింది. అలాగే అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. దేవస్థాన కార్యనిర్వాహణ అదికారి స్వయంగా ఆలయ మర్యాదలతో స్వామీజీకి అన్నవరం సత్యన్నారాయణ స్వామి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆంధ్రప్రదేశ్‌లో నూతన గోశాలల నిర్మాణం, వాటి మెరుగైన సంరక్షణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి గో సంరక్షణ ప్రాధాన్యతను తీసుకెళ్లడం ఈయాత్ర ముఖ్య లక్ష్యాలుగా వర్మ పేర్కొన్నారు. గోవధ నిషేధాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి, దానిని పటిష్టమైన చట్టంగా మార్చాలని స్వామీజీ సమక్షంలో తీర్మానించారు. ఈ గో సేవలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ శ్రీశ్రీశ్రీ తీర్థ బ్రహ్మచారి స్వామీజీ ఆశీర్వాదాలు అందించారు. గో సంరక్షణకు తమ వంతు కృషి చేయాలని ప్రజలకు స్వామీజీ పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నుండి గణపతి. పిఠాపురం నుండి వల్లీ రామకృష్ణ, కాకినాడ సిటీ నుడి వేంకట జానకి రామ్ కాకినాడ రూరల్ నుండి జికేఆర్ సుబ్రహ్మణ్యం, పలువురు గో విధాయత్ లు, కార్యకర్తలు, గో సంరక్షణ సంఘాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శ్రీ భవన్నారాయణ స్వామి ఆలయం మూసివేత..

### ఆగ్రహంగా గ్రామస్తులు...

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** సాక్షాత్తు దేశ ప్రధానమంత్రి అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హిందూ సాంప్రదాయాన్ని గౌరవిస్తూ అనుకూలంగా పనిచేస్తున్న ఈ తరుణంలో..కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన దేవాలయంగా పేరుగాంచిన శ్రీ భ్రమన్నారాయణ స్వామి ఆలయం ఆదివారం పూట మూసివేసిన వైనం.... దేవస్థానం దర్శనానికి వచ్చిన మహారాష్ట్ర హైదరాబాద్ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మూసివేసిన తలుపులతో దర్శనమిచ్చిన ఆలయ ప్రాంగణం... దహన సంస్కారాల సాకుతో ఆలయం మూసి వేయడంపై ఆగ్రహం వ్యక్తపరుస్తున్న గ్రామస్తులు...భక్తులపై వాగ్విడాననానికి దానికి దిగిన ఆలయ సిబ్బందిపూజారులు.. ఫోనుకు అందుబాటులో లేని జిల్లాస్థాయి దేవాదాయ శాఖ అధికారులు దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్న గ్రామస్తులు.

## జిల్లాకు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర 52 పురస్కారాలు : కలెక్టర్ షన్మోహన్

**కాకినాడ, విశ్వం వాయిస్ :** ఈ ఆర్థిక సంవత్సరపు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమలో కాకినాడ జిల్లాకు 52 పురస్కారాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారాల ప్రదానం కార్యక్రమాన్ని కాకినాడ గోదావరి కళాక్షేత్రంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పురస్కార గ్రహీతలు పాల్గొంటారని కలెక్టర్ షణ్మోహన్ ప్రకటించారు. కాకినాడ జిల్లాకు స్వచ్ఛ ఇండస్ట్రీస్ కింద ఒకటి , స్వచ్ఛ రెసిడెన్షియల్ స్కూల్ 1కి రాష్ట్ర స్థాయి పురస్కారాలు దక్కాయి. జిల్లా స్థాయిలో 15 విభాగాల్లో 50 పురస్కారాలు జిల్లాకు కైవసం అయ్యాయని కలెక్టర్ పేర్కొన్నారు. బెస్ట్ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్ల కింద 5, బెస్ట్ స్వచ్ఛత ఎన్జీవోలు కు 3, బెస్ట్ స్వచ్ఛత వారియర్స్ కు 5, బెస్ట్ స్వచ్ఛత అంగన్వాడీలు 6, స్వచ్ఛత గవర్నమెంట్ ఆఫీసులు 3, స్వచ్ఛత గ్రామపంచాయతీలు 5, స్వచ్ఛత హాస్పిటల్స్ 3, స్వచ్ఛత హాస్టల్స్ 3, స్వచ్ఛత ఇండస్ట్రీస్ 2, స్వచ్ఛత మున్సిపాలిటీ 1, స్వచ్ఛత రైతు బజార్ 1, స్వచ్ఛత స్కూల్స్ 5, స్వచ్ఛత ఎస్ ఎల్.ఎఫ్ లు 3, స్వచ్ఛత విలేజ్ ఆర్గనైజేషన్స్ 5 చొప్పున ఆయా విభాగాల్లో పురస్కారాలు జిల్లాకు లభించాయని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆ ప్రకటనలో తెలిపారు.

## కాత్వా ఆధ్వర్యంలో 650 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఆర్థిక సాయం

### 50 లక్షల రూపాయల ఉపకార వేతనాల చెక్కులు పంపిణీ





**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (కాత్వా) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమంలో తులసీ సీడ్స్ అధినేత తులసీ రామచంద్ర ప్రభు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, మెడిసిన్ చదువుల్లో ప్రతిభ కనబరిచిన 650 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. విద్యే దేశానికి వెన్నెముక" అని పేర్కొన్నారు. హైదరాబాద్ ఆలివ్ స్వీట్స్ అధినేత ఆలివ్ దొర రాజు గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో 596 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పెద్దిరెడ్డి మోహన్ కృష్ణ సాత్విక్ కు రూ.1 లక్ష నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ "విద్య తరగని ఆస్తి. ఉన్నత విద్యావంతులు సమాజానికి అద్భుతమైన వనరులు" అని, మానవసేవే మాధవసేవ సూక్తిని తీసుకుని వెదుటి వాడికి ఉపయోగపడాలని మంచి ఆలోచనతో చేయుచున్న ఈ కార్యక్రమం ఎంతోమంది అత్యున్నత విద్యాభ్యాసం చేయుచున్న ఆర్థికంగా చేయూత లేని వారికి ఎంతో ఉపయోగపడుతుందని, ఇటువంటి కార్యక్రమం చేయుచున్న అందరికీ అభినందనలు, విద్యను ప్రోత్సహించే కార్యక్రమంలో పాల్గొనడం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఉభయగోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ, "కాత్వా ఆధ్వర్యంలో 650 మంది విద్యార్థులకు సుమారు రూ.50 లక్షల ఉపకార వేతనాలు పంపిణీ చేయడం చారిత్రాత్మకమైన సంఘటన" అని కాత్వా సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ, సాయి బాలాజీ ట్రస్ట్ అలవరం అధినేత బండిగుప్తాపు పాండురంగ, అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిట్నీడి నిరంజని మరియు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆకుల రామకృష్ణ, దేశంశెట్టి లక్ష్మీ నారాయణ, అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు, పారిశ్రామికవేత్త తాడి నరసింహారావు, పత్తి దత్తుడు, కాత్వా వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లా నారాయణ, రాష్ట్ర అధ్యక్షులు లీలా మాధవరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిక్కం మైనర్ బాబు, కోనసీమ జిల్లా అధ్యక్షులు మేడిచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నందెపు శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి గండ్రోతు నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు నాగిరెడ్డి శివప్రసాద్, దంగుడు బియ్యం శ్రీనివాసరావు, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు, కాపు సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### విదేశంలో వేదన పడుతున్న

## మహిళను కుటుంబంతో చేర్చిన అధికారులు

**ఉపాధి నిమిత్తం మస్కట్ దేశానికి వెళ్ళిన రాయవరంకు చెందిన ఎస్ కె.ఎం.బేబీ పనిలో ఉండగా కాలు విరిగి పోవడంతో, హవాలా ఆఫీస్‌కు తరలింపు**

**బాధితురాలని స్వదేశానికి క్షేమంగా చేర్చిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారులు**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉపాధి నిమిత్తం మస్కట్ దేశానికి వెళ్లగా, అక్కడ పనిచేస్తున్న సమయంలో కాలు విరిగిపోవడంతో, పనిచేయలేక ఇబ్బంది పడుతున్న మహిళను, ఆమె కుమార్తె ఫిర్యాదుతో క్షేమంగా ఇంటికి చేర్చినట్లు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి కె మాధవి, సమన్వయ అధికారి జి రమేష్ లు ఆదివారం తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరం గ్రామానికి చెందిన ఎస్ కె.ఎం.బేబీ ఉపాధి నిమిత్తం, కాకినాడ జిల్లా, పిఠాపురం కు చెందిన పరిచయస్తురాలైన నాగలక్ష్మి ద్వారా, గత మే నెలలో మస్కట్ దేశానికి ఇంటిలో పని నిమిత్తం వెళ్లి, అక్కడ వంట చేసే ఉపాధిలో చేరగా, ఆమె వంట చేస్తుండగా, ప్రమాదవశాత్తు కాలు జారీ పడి పోవడం వల్ల కాలికి బలమైన గాయం కాగా, ఏ పని చేయలేని స్థితిలో ఉన్న బేబిని, పనికి కుదుర్చుకున్న యాజమాని ఆమెను చేర్పించిన హవాలా ఆఫీస్ లోనే వదిలి పెట్టగా, అక్కడి నుండి ఆఫీస్ వారు ఆమెను, స్వదేశమైన ఇండియాకు పంపేందుకు ప్రయాణ చార్జీలు చెల్లిస్తేనే కాని కుదరదని చెప్పగా, దేశం కాని దేశంలో ఎవరి సహాయం అందక, బాధితురాలు ఆవేదన వ్యక్తం చేయడంతో కుటుంబ సభ్యులు హవాలా ఆఫీస్ కు రూ.100,000 చెల్లింపగా, ఆ మొత్తం సరిపోదని, మిగిలిన డబ్బులు కడితేనే ఆమెను ఇండియాకు పంపుతామని చెప్తూ బాధితురాలిని బాధించగా, రాయవరం లో ఉండే ఆమె కుమార్తె వెంటనే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ కు కోనసీమ వలసదారుల కేంద్రం ద్వారా పిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కు ఆదేశాలు జారీ చేయగా కోనసీమ సెంటర్ టీం సభ్యులు మస్కట్ దేశంలోని హవాలా కార్యాలయంతో పూర్తిస్థాయిలో సంప్రదింపులు జరిపి బాధితురాలిని స్వదేశమైన ఇండియాకు తీసుకువచ్చి ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు జిల్లా రెవిన్యూ అధికారి నోడల్ ఆఫీసర్ కె మాధవి, సమన్వయ అధికారి గోళ్ళ రమేష్ లు తెలిపారు.

## ఆఫ్రికా నత్తలపై రైతులు జాగ్రత్తలు తీసుకోండి..



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండల ఉద్యాన శాఖ అధికారి రీని క్షేత్ర స్థాయిలో పర్యటన చేశారు. ఈ నేపథ్యంలో ఆఫ్రికా నత్తలు ఆశించిన పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆమె రైతులకు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నత్తలు మామూలుగా తోటలో కనిపించేవి కాదని, ఆఫ్రికాదేశం నుంచి వలస వచ్చిన జాతి అన్నారు . ఒక్కొక నత్త 1000 నుంచి 1200 గుడ్లు పెడుతుందని, నివారణ చర్యలు రైతులు సామూహికంగా చేపట్టాలని ఆమె వివరించారు. నివారణ చర్యలు: తోటలో కనిపించిన నత్తలను చేతులకు గ్లౌజులు వేసుకుని ఒక్కొకటిగా నత్తలు ఏరి 1 కేజీ ఉప్పు 5 లీటరు నీటిలో కలుపుకున్న ద్రావణం లో నత్తలను వేసినట్లు అయితే సమగ్రవంతంగా నివారించవచ్చాన్నారు. ఉధృతి ఎక్కువ ఉన్నట్లు అయితే 1లీ నీటికి 3 గ్రాముల చిలెటెడ్ కాపర్ మరియు 3 గ్రాముల చిలెటెడ్ ఐరన్ కలపి చెట్ల మీద పిచికారి చేసుకుంటే అవి వెంటనే రాలిపోయి చనిపోతాయని తెలిపారు. ఒకతోట నుండి వేరొక తోటకి వ్యాప్తి చెందకుండా సరిహద్దులో అక్కడక్కడ ఉప్పునీరు చల్లిన గోనె పట్టలను పరిస్తే వాటి వ్యాప్తి నివారించవచ్చని సూచించారు. పైన తెలిపినవి కాక వీటికి ఏ పురుగు మందును పిచికారి చేయకూడదని, ఎరీస్ కంపెనీ సిబ్బందితో కలిసి రైతుల తోటల్లో కెమికల్ డెమోన్స్ట్రేషన్ కూడా చేయిస్తున్నామని రినీ తెలిపారు.

## రాజకీయాల్లో నాకు నాన్నే ఆదర్శం : పెందుర్తి

**నాపై అసత్య ప్రచారం చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు - లోకేష్‌ని ముఖ్యమంత్రి చేయడానికి ప్రాణాలైనా ఇస్తా.. ప్రజా సేవకు త్వరలో సీతానగరంలో కార్యాలయం**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజకీయాల్లో నీతి నిబద్ధత దృఢ సంకల్పంతో ప్రజలకు సేవలు అందించిన తన పితృదేవులు రాజానగరం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ తనకు ఆదర్శమని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పెందుర్తి అభిరాం అన్నారు. ఆదివారం కోరుకొండ తెదేపా కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాజా నగరం నియోజకవర్గంలో రెండుసార్లు శాసన సభ్యులుగా గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజలకు విశేష సేవలు అందించి, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యక్రమాలలో ముఖ్య భూమిక పోషిస్తున్న తన పితృదేవులు పెందుర్తి వెంకటేష్ ఆదర్శమని అభిరామ్ తెలిపారు. నా తండ్రి హయాంలో నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధే అజెండా తప్ప, రౌడీయిజం, అల్లరి మూకల అకృత్యాలు, ప్రకృతి వనరుల దోపిడి వంటివి లేవన్నారు. విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి, యువత భవిష్యత్తుకి, కార్యకర్తల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. తాను చచ్చేంత వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ నారా లోకేష్‌ని ముఖ్యమంత్రి చేసే వరకు ప్రజా సేవే పరమావధిగా సాగుతానన్నారు. నియోజకవర్గంలోని విద్య, వైద్యం, అన్ని విధాలుగా అండదండగా ఉంటూ ప్రజలకు చేరువవుతున్న తనపై తెదేపాకు చెందిన ఒక వర్గం అసత్య ప్రచారాలు చేస్తుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశానని, దీనికి సంబంధించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్నారు. తన తప్పు ఉంటే ఏ శిక్ష కైనా సిద్ధమన్నారు. మరో వర్గం తప్పయితే క్షమించేదే లేదని, అభిరామ్ దెబ్బ తప్పక చూపిస్తానన్నారు. స్వార్థ రాజకీయాలకు పెద్దాపురం ప్రజలను బలి పశువులను చేశారని, తనకు పార్టీ మరో అవకాశం ఇస్తే రాజానగరం ప్రజలను ముంచడానికి సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. సాక్షాలతో సహా వీరి బండారం త్వరలోనే బయట పెడతానన్నారు. నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి సీతానగరంలో త్వరలో కార్యాలయం ప్రారంభిస్తామన్నారు. 2029 ఎన్నికల్లో కూడా బత్తుల కుటుంబమే శాసనసభ్యులుగా కొనసాగుతుందని గంటా పాదంగా చెప్పారు. పార్టీ తనకు అవకాశం ఇచ్చిన నియోజకవర్గ ప్రజలను విడిచి వెళ్ళనన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మింగి లక్ష్మీనారాయణ, నాగులపాటి బాలాజీ, కామిశెట్టి దొరబాబు, శివ, శ్రీను, రాజేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

### మద్యం మత్తులో బైక్‌తో

## కారు పైకి దూసుకెళ్లిన యువకుడు

**రాంగ్ రూట్ లో బైక్‌పై వచ్చిన యువకుడు**



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా.. కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం చొప్పెల్ల జాతీయ రహదారిపై ఒక యువకుడు రాంగ్ రూట్‌లో బైక్ నడుపుతూ, మద్యం మత్తులో అతివేగంగా వస్తున్న కారుపైకి దూసుకెళ్లాడు. యువకుడు నడుపుతున్న బైక్ నేరుగా ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో, కారు ముందు భాగం (బానెట్, బంపర్) తీవ్రంగా ధ్వంసమైంది. ప్రమాద తీవ్రతకు బైక్ పూర్తిగా నుజ్జునుజ్జు అయి రోడ్డుపై పడిపోగా, బైక్ నడుపుతున్న యువకుడు కారు బానెట్‌పై, విండ్‌షీల్డ్ పగిలిన చోట కూర్చుండిపోయాడు. ప్రమాదం జరిగిన సమయంలో యువకుడు మద్యం సేవించి ఉన్నాడని స్థానికులు తెలిపారు. రోడ్డుపై వాహనాలు రాకపోకలు నిలిచిపోగా, స్థానికులు మరియు ప్రయాణికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, అలాగే యువకుడి ఆరోగ్య పరిస్థితిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## ప్రకృతి వ్యవసాయంలో మహిళల పాత్ర కీలకం : బ్రెజిల్ బృందం ప్రశంస



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయం అమలులో మహిళల పాత్ర అభినందనీయమని బ్రెజిల్ బృందం ప్రశంసించింది. ప్రకృతి వ్యవసాయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకునే క్రమంలో బ్రెజిల్, యూఏఈ, మరియు శ్రీలంకకు చెందిన 30 మంది ప్రతిష్టాత్మక నిపుణుల బృందం రెండవ రోజు (5 అక్టోబర్ 2025) కాపవరం, కురుకూరు మరియు ఎర్నగూడెం గ్రామాలను సందర్శించింది. ఈ పర్యటన రైతు సాధికార సంస్థ (ఆర్‌వైఎస్ఎస్) మరియు నౌ భాగస్వాములు (నౌ పార్టనర్స్) సంయుక్తంగా నిర్వహించారు. నౌ పార్టనర్స్ వ్యవస్థాపకులు వాల్టర్ లింక్‌తో పాటుగా బ్రెజిల్ మంత్రిత్వ శాఖకు చెందిన థామస్ మరియు మారియో బ్రగా డి కూడా పాల్గొన్నారు. పర్యటనలో ప్రతినిధుల బృందాన్ని రెండు బృందాలుగా విభజించి, ఆంధ్రప్రదేశ్ ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ (ఏపీసీఎన్ఫ్) నమూనాలు, వినూత్న పద్ధతులు, మరియు ప్రకృతి వ్యవసాయ విస్తరణలో మహిళల కీలక పాత్రను పరిశీలించారు. మొదటి బృందం కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో శ్రీ సత్యనారాయణ నిర్వహిస్తున్న 13 ఎకరాల హార్టికల్చర్ పాలీక్రాపింగ్ క్షేత్రాన్ని సందర్శించి, డ్రాగన్, చెరుకు, అరటి, కంద మరియు బొప్పాయి వంటి పంటలను పరిశీలించింది. రైతుతో సంభాషిస్తూ, ప్రకృతి వ్యవసాయంలో అనుభవం, పంటల దిగుబడి, రసాయన వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ధరలు గురించి వివరాలు తెలుసుకున్నారు. మొక్కల నాణ్యత మరియు ఆరోగ్యంను స్పష్టం చేసీ బ్రిక్స్ విలువను స్వయంగా పరిశీలించారు. అనంతరం, బృందం స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమై, రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మార్చడంలో మహిళల పాత్ర, చేపడుతున్న చర్యలు, మరియు క్షేత్రస్థాయిలో మహిళ సంఘాల ఆవశ్యకతను తెలుసుకుంది. ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ (ఐసిఆర్‌పి) పార్వతి ద్వారా, మహిళలు ప్రతి రైతు కుటుంబంలో ప్రకృతి వ్యవసాయం విస్తరించేందుకు ఏ విధంగా సహకరిస్తున్నారు అనీ విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, రిసోర్స్ పర్సన్ల పాత్ర మరియు కృషిని బృందం ప్రశంసించింది. అనంతరం, నాగిరెడ్డి కృష్ణారావు నిర్వహిస్తున్న ఎ-గ్రేడ్ మరియు ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్ ( ఐఎఫ్ఎస్) వరిసాగులో అంతరపంటలు, జీవవైవిద్యత, పంటల ఆరోగ్యం, మరియు పంటల ఏర్పాటు పై అవగాహన చెందారు. ఆ తర్వాత పి. గోపాలకృష్ణ నిర్వహిస్తున్న ఎనీ టైం మనీ (ఎటిఎం) నమూనా సందర్శించి, నమూనా వివరాలు, పంటల ఏర్పాటు, జీవవైవిధ్యత, పంట రకాలు, ఆదాయం మరియు వ్యయాలు తెలుసుకున్నారు. రెండవ బృందం దేవరపల్లి మండలం కురుకూరు గ్రామం లో జే. సతీశ్ నిర్వహిస్తున్న 5 ఎకరాలలో కొబ్బరి 5 అంతస్తుల నమూనాను పరిశీలిం చింది. ప్రధాన పంట కొబ్బరి లో అంతర పంటలుగా కోకో, వక్క, మిరియాలు, జాజికాయ, పైనాపిల్ సాగు విధానాలను పరిశీలించారు. రైతు ద్రవజీవామృతం తయారీ మరియు ఆటోమేటిక్ ఫిల్టర్ సిస్టమ్ ద్వారా ఎలా పంటకు అందచేస్తారో వివరించారు. కోకో బీన్ పంటను ప్రాసెసింగ్ చేసే విధానం, క్యాడ్బరీ సంస్థకు సరఫరా విధానం, ఆదాయ వ్యయాల సమాచారం వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో అనుసరించే వినూత్న విధానాల కారణంగా వివిధ సంస్థలచే 3 అవార్డులను సొంతం చేసుకోవడం పట్ల రైతు సతీష్ ను బృందం ప్రసంశించారు .తదుపరి, భాస్కర్ రావు 5 ఎకరాల్లో సాగిస్తున్న పామ్ ఆయిల్ వ్యవసాయ క్షేత్రంను పరిశీలించి, ప్రధాన పంట పామ్ ఆయిల్, వైవిధ్య పంటలు, మరియు డ్రిప్ సిస్టమ్ ద్వారా ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్ల వినియోగం తెలుసుకున్నారు. తరువాత, శ్రీ సాయి లక్ష్మి బయో రిసోర్స్ సెంటర్‌ను సందర్శించి ఘన జీవామృతం తయారీ విధానంపై అవగాహన పొందారు. అదే గ్రామంలో కొయ్యలమూడి సోమాలమ్మ ఇంటి పరిసరాలలో 20 సెంట్ల విస్తీర్ణంలో సాగుచేయ తలపెట్టిన ఎనీ టైం మనీ (ఎటిఎం) నమూనాలో బృంద సభ్యులు స్వయంగా మొక్కలను నాటారు. చివరగా ఎర్నగూడెం గ్రామంలో వరిలో మీథేన్ ఉద్గారాలను తగ్గించే వినూత్నసాగు ప్రక్రియ ఆల్టర్నేటివ్ వెట్ అండ్ డ్రై, రీసెర్చ్ ప్లాట్ సందర్శించి పర్యటనను ముగించారు ఈ పర్యటన విజయవంతం కావడానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధాకర్, జాకీర్, స్వాతి, హుమయున్, ప్రకాష్, హేమ సుందర్, మధుమోహన్ (అగ్రికల్చర్ ఆఫీసర్), నాగ ప్రమీల రాణి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు, ఉప వ్యవసాయ సంచాలకులు చింతా శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి గంగాధర్ రావు, హార్టికల్చర్ అధికారి రమేష్, వ్యవసాయ అధికారి కమల్ రాజ్ మరియు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు

### కలెక్టరేట్లో యధావిధిగా

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 6వ తేదీ సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించా రు అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాక పోయినా, లేదా తమ ఫిర్యా దులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడా నికి 1100 నెంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవ డానికి "మీకోసం డాట్ ఏపీ డాట్ జీవోవి డాట్ ఇన్" వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసు కోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం కోరాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 6 వ తేదీన సోమవారం స్థానిక కలెక్టరేట్ లోనీ గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమా న్ని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిం చడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొం టారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబం ధించి అర్జీలను వ్రాత పూర్వకంగా అందజే యాలన్నారు సమస్య పరిష్కారమైనప్పుడు అర్జీ దారుని ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీ దారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్సాప్‌లో పంపడం జరుగుతుంద న్నారు.మండల, డివిజన్, పురపాలక సంఘ స్థాయిలలో పిజిఆర్ఎస్ కార్యక్రమాలు ఆ యొక్క స్థాయి సమస్యలపై యధావిధిగా కొనసాగుతాయన్నారు. అర్జీదారులు కేవలం జిల్లాస్థాయిలో సమస్యల పరిష్కారం కొరకు మాత్రమే కలెక్టరేట్ నందుపిజిఆర్ఎస్ కార్య క్రమాన్ని సద్వినియో గం చేసుకోవాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## కంది కుప్పలో రోడ్డు ప్రమాదం



కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక మండల పరిధిలోని కందిపప్పు గ్రామంలో ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదం ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టుకోవడంతో ఈ ప్రమాదం జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఫైనాన్స్ వారి ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం వాడపల్లి గ్రామానికి చెందిన అమలాపురం బాబు (కృష్ణ తన ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయినట్లు కొవ్వూరు పట్టణ సిఐ పి విశ్వం తెలిపారు. వివరాల్లోకెళితే... మృతుడు కృష్ణ సుమారు నాలుగు నెలల క్రితం రాజమండ్రి శ్రీ దత్త సాయి ఫైనాన్స్లో సెకండ్ హ్యాండ్ డియో మోటార్ సైకిల్‌ను 9000 రూపాయల డౌన్ పేమెంట్ కట్టి తీసుకున్నట్లు, ఫైనాన్స్ వాయిదాలు కట్టనందన రికవరీ ఏజెంట్లు శనివారం ఉదయాన్నే మృతిని ఇంటి వద్దకు వచ్చే ఫైనల్స్ కట్టమని అడగగా అతను పెడతానని చెప్పారు. అయితే బండి ఎక్కడ ఉన్నది చూపించమనగా బండి చూపించకపోవడంతో మృతుడిని ఆఫీసులో ఉంచగా మృతుడి తండ్రి సత్యనారాయణ అదే గ్రామానికి చెందిన వీరబాబును రాజమండ్రి ఫైనాన్స్ కంపెనీకి తీసుకువెళ్లి సోమవారంలోగా 15000 కడతామని కాగితపు పూర్వకంగా రాసి కృష్ణను ఇంటికి తీసుకువచ్చినట్లు చెబుతున్నారు. రికవరీ ఏజెంట్లు తన కొడుకుని తీసుకువెళ్లి ఫైనాన్స్ కట్టకపోతే చంపేస్తామని బెదిరించినట్లు అందువల్ల తన కుమారుడు భయపడి ఇంటిలో ఉరివేసుకున్నట్లు, రికవరీ ఏజెంట్ల పై తగిన చర్యలు తీసుకోవాలని మృతుడి తండ్రి సత్యనారాయణ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## వైకాపా శ్రేణులలో నూతన ఉత్సాహం ఉప్పొంగింది : మాజీ శాసనసభ్యులు సత్తి

**కంటే వినయ్ తేజ ఆధ్వర్యంలో ఘనంగా జక్కంపూడి జన్మదిన వేడుకలు**





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో స్తబ్దతగా ఉన్న వైకాపాశ్రేణిలో వైఎస్ఆర్సిపి జిల్లా వ్యవసాయసలహా మండలి మాజీ సభ్యులు కంటే వినయ్ తేజ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా జన్మదిన వేడుకలు అధికార పార్టీ నాయకుల గుండెల్లో రైళు పరిగెట్టించి వైకాపాశ్రేణిలో నూతన ఉత్సాహం నింపిందని అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని బూరుగుపూడి గ్రామంలో కంటే వినయ్ తేజ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వయసులో చిన్నవాడైన పార్టీకి అధికారం లేకపోయినా ఇంతటి మహాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, జిల్లా వైకాపా నాయకులను ఒకచోట చేర్చి, ఇంత మంది గ్రామస్తులు, కార్యకర్తలలో మంచి నూతన ఉత్సాహాన్ని నింపడం పార్టీకి శుభ పరిణామన్నారు. వైఎస్ఆర్సిపి యువ నాయకులు జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ తమ కుటుంబం డబ్బు, హెూదా, పలుకుబడి కోసం రాజకీయాలకు రాలేదని, అధికారం ఉన్న లేకపోయినా ఎల్లవేళల ప్రజా సేవకు సంసిద్ధంగా ఉంటూ, తండ్రి స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్రావు ఆశయా సాధన ధ్యేయంగా పనిచేస్తామన్నారు. త్వరలోనే ఎన్డీఏ కోట, బీటలు వారడం ఖాయమని, మరల రాష్ట్రంలో ప్రజలు శ్రీరామచంద్రుడి వంటి జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టడం ఖాయమన్నారు. అనంతరం రాజాకు పాలాభిషేకం చేసి, భారీ బాణాసంచ మోతలతో జక్కంపూడి నినాదాలతో కేక్ కట్ చేసి, వైకాపాశ్రేణులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన నాయకులను కంటే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మేడపాటి షర్మిల రెడ్డి, నక్కా శ్రీ నగేష్, నక్కా రాంబాబు, గణేశుల పోసియ్య, పిట్టా కృష్ణ, అడబాల చిన్నబాబు, రోశయ్య, ఆరిఫ్, ఇజ్రాయిల్, జ్యోత్స్న, రమాదేవి, శ్రీహరి, వెంటపాటి దుర్గారావు, బొరుసు బద్రి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్‌గా మంద గాంధీ ప్రమాణ స్వీకారం

**ముఖ్యఅతిథిగా గిడ్డి సత్యనారాయణ**





**మామిడికుదురు, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం పాచర్లపూడి ప్రైమరీ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ (పిఏసిఎస్) చైర్మన్ మంద గాంధీ, డైరెక్టర్‌లుగా బొంతు మహాలక్ష్మి నాగకుమారి, యర్రం శెట్టి దుర్గా రాజేశ్వరి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ హాజరై నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్, డైరెక్టర్లుకి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం వ్యవసాయ అభివృద్ధి కోసం సొసైటీలు కీలక పాత్ర పోషించాలి ఎరువులు విత్తనాలు పంట రుణాలు సమయానికి రైతులు అందేలా గాంధీ కృషి చేయాలని ఆకాంక్షిస్తూ నేను ప్రజల సేవలో ఎల్లప్పుడూ ఉంటాను ఎవరికి ఏ అవసరం వచ్చినా నేను 24 గంటలు అందుబాటులో ఉంటానని ఇప్పటివరకు పి.గన్నవరం నియోజకవర్గంలో అనేక రహదారులు, తాగునీటి పను లు, పూర్తి చేశాం ఈ అభివృద్ధి యాత్రను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, సహకార సంఘాల నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆటో ప్రమాద బాధితునికి అండగా నిలుస్తాం

## నియోజకవర్గ యువ నాయకుడు మండలి వెంకట్రామ్

**చల్లపల్లి, మహానగర్**

ఆటో ప్రమాద బాధితునికి అండగా నిలుస్తామని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. చల్లపల్లి నారాయణరావు నగర్ ఎస్టీ కాలనీకి చెందిన కుంభా రవితేజ ఈ ఏడాది మార్చి నెలలో ఆటో ప్రమాదంలో గాయపడి, మంచానికే పరిమితం కావడంతో అతని వైద్య ఖర్చులకు దాతలు ఆదివారం రూ.20వేలను వెంకట్రామ్ చేతులమీదుగా అందచేశారు. గ్రామ పంచాయతీ ద్వారా సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి రూ.10వేలు, రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ రూ.8వేలు, మరొక దాత రూ.రెండు వేలు సమకూర్చారు. ఈ సహాయాన్ని మండలి వెంకట్రామ్ చేతుల మీదుగా అందజేశారు. దాతల సహాయం అభినందనీయం అని వెంకట్రామ్ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణకుమారి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితమైన రవితేజకు వైద్య సహాయం నిమిత్తం ఇటీవల జన సైనికులు రూ.20వేలు ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. రవితేజ తల్లి తమ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికురాలుగా సేవ చేస్తున్ సందర్భంగా గ్రామ పంచాయతీ తరపున తమవంతు సహాయం అందించామన్నారు. రవితేజ ఆరోగ్య పరిస్థితి గురించి ఎమ్మెల్యే తనయుడు నియోజవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్న తీరు అభినందనీయం అన్నారు. రావెళ్ల కృష్ణ ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్



మాట్లాడుతూ సర్పంచ్ కృష్ణ కుమారి ద్వారా రవితేజ పరిస్థితి తెలుసుకొని తమ ఫౌండేషన్ ద్వారా సహాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, పీఏసీఎస్ చైర్మన్ బొందలపాటి వీరబాబు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి మోర్ల శివ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరి, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా రాంబాబు, ఏపీ చంద్రశేఖర రావు (ప్రెస్ పూర్ణ), ఏఎంసీ డైరెక్టర్లు సూదాని నందగోపాల్, ఇబ్రహీం, నాయకులు అడపా రవి, గోళ్ళ ప్రసాద్, మిరియాల జితేంద్ర, మేడికొండ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకత కోసం 17 మార్పులు

**పట్నా**

బిహార్ శాసనసభ ఎన్నికల్లో 17 నూతన మార్పులు తీసుకొస్తున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ చెప్పారు. దీనివల్ల ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందని, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ఎన్నికల్లో వీటిని ప్రవేశపెట్టే అవకాశం ఉంటుందని వివరించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దేశానికి ఒక రోల్‌మోడల్ అవుతాయని అన్నారు. ఎన్నికల నిర్వహణతోపాటు ఓట్ల లెక్కింపులో ఈ కొత్త మార్పులు చేస్తున్నట్లు వెల్లడించారు.
బిహార్ రాజధాని పట్నాలో ఆదివారం ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సింధూ, వివేక్ జోషితో కలిసి జ్ఞానేశ్‌కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడారు. కొత్త ఓటర్ రిజిస్ట్రేషన్ తర్వాత 15 రోజుల్లోగా ఎలక్టర్ ఫొటో గుర్తింపు కార్డు(ఎపిక్)ను సంబంధిత ఓటర్‌కు అందజేయడానికి ప్రామాణిక నియమావళి (ఎస్‌ఓపీ)ని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు తమ మొబైల్ ఫోన్లను భద్రపర్చుకొనే సౌలభ్యం కల్పించబోతున్నామని వివరించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టంచేశారు.

**మార్పుల్లో కీలకమైనవి..**

బిహార్‌లో ప్రతి పోలింగ్ కేంద్రంలో 1,200 కంటే తక్కువ మంది ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. దీనివల్ల జనం బారులు తీరి గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం ఉండదు. త్వరగా ఓటు వేసి వెళ్లిపోవచ్చు. తక్కువ మంది ఓటర్లతో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న తొలి రాష్ట్రంగా బిహార్

**రికార్డుకెక్కనుంది.**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)లో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్యపై పరిమితి విధించారు. 1,500 నుంచి 1,200కు తగ్గించారు. దీనివల్ల బిహార్‌లో అదనంగా 12,817 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి వస్తోంది. మొత్తం కేంద్రాల సంఖ్య 90,712కి చేరుకోనుంది.



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం) బ్యాలె ట్లపై అభ్యర్థుల పేర్లు, పార్టీ గుర్తుల విషయంలో ఓటర్లు గందరగోళానికి గురికాకుండా ఈసారి కలర్ ఫొటోలు ముద్రించబోతున్నారు. పేర్లు, సీరియల్ నంబర్లు స్పష్టంగా కనిపెంచేలా పెద్ద అక్షరాల్లో ముద్రిస్తారు. ప్రస్తుతం ఈవీఎంలపై నలుపు తెలుపు రంగు ఫొటోలే ఉంటున్నాయి. దీనివల్ల అభ్యర్థులను గుర్తించడంలో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిహార్‌లో ఈ కష్టాలకు తెరపడినట్లే. దేశవ్యాప్తంగా ఇదే విధానం అమలు చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయానికి వచ్చింది. దేశంలో ఈవీఎంలపై కలర్ ఫొటోలు ముద్రించిన మొట్టమొదటి ఎన్నికలుగా బిహార్ అసెంబ్లీ ఎన్నికలు చరిత్రకెక్కబోతున్నాయి.
ఎన్నికల విధులు నిర్వర్తించే బూత్%-%లెవెల్ అధికారులకు అధికారికంగా గుర్తింపు కార్డులు జారీ చేయబోతున్నారు. తద్వారా ఓటర్లు వారిని సులభంగా గుర్తించడానికి వీలవుతుంది.
బిహార్ ఎన్నికల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ వంద శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కవరేజీని తప్పనిసరి చేశారు. అనుమానాలకు తావులేకుండా ప్రతి అంశాన్నీ సీసీటీవీ కెమెరాల్లో రికార్డు చేశారు.
పోలింగ్ కేంద్రాల వల్ల మొబైల్ ఫోన్లు భద్రపర్చుకోవడానికి ప్రత్యేకంగా ఒక గదిని కేటాయిస్తారు.
పోలింగ్ ఏజెంట్లకు ప్రిసైడింగ్ అధికారి ఫామ్ 17సీని అందజేస్తారు. ఫామ్ 17సీలోని వివరాలకు, ఈవీఎం కౌంటింగ్ యూనిట్లలోని ఓట్లకు మధ్య వ్యత్యాసం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమైతే దానికి సంబంధించిన వీవీప్యాట్లను రీకౌంటింగ్ చేస్తారు.
ఈవీఎంలలోని ఓట్లను లెక్కించడానికి ముందే పోస్టల్ బ్యాలెట్లు లెక్కిస్తారు.

**నవంబర్ 22లోగా బిహార్ ఎన్నికలు**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలను ఈ ఏడాది నవంబర్ 22వ తేదీలోగా నిర్వహిస్తామని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22న ముగుస్తుందని అన్నారు. రాష్ట్రంలో 243 శాసనసభ స్థానాలు ఉండగా, వీటిలో 38 ఎస్సీ, రెండు ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నట్లు చెప్పారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) కోసం బూత్%-%లెవెల్ అధికారులకు సైతం శిక్షణ ఇచ్చామన్నారు.
243 అసెంబ్లీ స్థానాలకు గాను 243 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులను(ఈఆర్ఓ) నియమించామని తెలిపారు. ఎస్ఐఆర్‌ను జూన్ 24న ప్రారంభించామని, ఈఆర్ఓతోపాటు బూత్%-%లెవెల్ అధికారుల సాయంతో గడువులోగా విజయవంతంగా పూర్తిచేశామని వివరించారు. ఎస్ఐఆర్ విజయవంతం అయినందుకు ఓటర్లకు జ్ఞానేశ్ కుమార్ అభినందనలు తెలియజేశారు. తమకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో చురుగ్గా భాగస్వాములు కావాలని బిహార్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఛత్ వేడుకలో పాల్గొన్నంత ఉత్సాహంగా ఎన్నికల పండుగలో పాల్గొనాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని సూచించారు. బిహార్‌లో 90,217 మంది బూత్ లెవెల్ అధికారులు ఎస్ఐఆర్ నిర్వహించారని, అద్భుతంగా పనిచేసి దేశానికి ఒక ఉదాహరణగా నిలిచారని జ్ఞానేశ్ కుమార్ ప్రశంసించారు. ఓటర్ల జాబితా శుద్ధీకరణ విషయంలో మొత్తం దేశానికే వారు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. బిహార్‌లో 22 ఏళ్ల తర్వాత ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేసినట్లు వెల్లడించారు.

# డార్జిలింగ్‌లో వరుణుడి బీభత్సం

**డార్జిలింగ్**

పశ్చిమ బెంగాల్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం డార్జిలింగ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. శనివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల వల్ల డార్జిలింగ్, ఆ జిల్లాలోని అనేక ప్రాంతాల్లో వరద పోటెత్తగా, చాలా చోట్ల పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో డార్జిలింగ్, ఆ జిల్లాలోని మిరీక్ సహా ఇతర ప్రాంతాల్లో ఆదివారం జరిగిన ఘటనల్లో పలువురు చిన్నారులు సహా 20 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక్క మిరీక్ ప్రాంతంలోనే 11 మంది ప్రాణాలు కోల్పోగా ఏడుగురు గాయపడ్డారని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ప్రకటించాయి. మిరీక్, సిలిగురి ప్రాంతాలను కలిపే బాలాసోన్ నదిపై దుదియాలో ఉన్న ఓ వంతెన కూలిపోయింది. దీంతో పరిసర ప్రాంతాలకు రాకపోకలు పూర్తిగా తెగిపోయాయి. కొండచరియలు విరిగి పడడంతో పెద్ద సంఖ్యలో ఇళ్లు ధ్వంసమై చాలా మంది నిరాశ్రయులవ్వగా.. పలువురి ఆచూకీ గల్లంతయింది. వర్షాలకు తోడు కొండచరియలు విరిగి పడుతుండడంతో డార్జిలింగ్‌లోని పర్యాటక ప్రదేశాలను తాత్కాలికంగా మూసేశారు. డార్జిలింగ్ అందాలను చూసేందుకు వచ్చిన వేల మంది పర్యాటకులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. సోమవారం వరకు డార్జిలింగ్‌లో భారీ వర్షాలు కొనసాగుతాయనే వాతావరణ శాఖ హెచ్చరించింది. మరోపక్క, భూటాన్‌లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశముందనే హెచ్చరికలు కూడా ఉన్నాయి. కాగా, డార్జిలింగ్‌లో విపత్కర పరిస్థితిపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరోవైపు,



నేపాల్‌లోనూ భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలతో నేపాల్‌లో 51 మంది ప్రాణాలు కోల్పోయారు.

### అర్హత లేని విద్యా సంస్థలను రద్దు చేసే దమ్ము

# ఈ ప్రభుత్వాలకు ఉందా..

- జైళ్లను తలపిస్తున్న నారాయణ, శ్రీచైతన్య విద్యా సంస్థలు..
- సరైన అక్షర జ్ఞానం లేని సినిమా హీరోలుతో ర్యాంకుల కోసం ప్రచార ప్రకటనలా !
- కొన్ని కార్పొరేట్ మీడియా సంస్థల వ్యాపారం విద్యా మాఫియాకు వరం గా మారింది
- మేడా శ్రీనివాస్ ఘాటు విమర్శ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇంటర్మీ డియట్ బోర్డులు పిల్లల పాలిట నరక కూపాలుగా వున్నాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆరోపణ చేసారు. ఈ సందర్భంగా మేడా మాట్లాడుతూ..విద్య ముసుగులో శ్రీచైతన్య, నారాయణ, తిరుమల మరికొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు పిల్లలను వేదిస్తు,హింసిస్తు చదివిస్తున్నారు.ఈ విద్యా సంస్థల ప్రాగణాలు ఆ నాడు స్వాతంత్ర్య సమర యోధులను, బ్రిటిష్ వ్యతిరేకులను, దేశ భక్తులను అండమాన్ దివుల్లో ప్రత్యేకంగా నిర్మించిన "కాలాపాని" జైల్లో నిర్బందించి హింసిస్తు వేధింపులకు గురి చేసిన ఆ నాటి చరిత్రను విద్య అనే సాకుతో నేడు విద్యార్థులు ప్రత్యేక్షంగా అనుభవిస్తున్నారు. బలవంతపు విద్యతో విద్యార్థులను మానసిక రోగులుగా మారుస్తున్న శ్రీ చైతన్య – నారాయణ విద్యా సంస్థల క్రూర చర్యలుపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రభుత్వాలు కన్నెర్ర చేయటం మాని వారికి ప్రత్యేక మర్యాదలు కల్పిస్తు ప్రభుత్వాలనే శాసించే స్థాయి కల్పిస్తున్నారు. విద్యార్థుల మేధస్సు ను వారి చురుకు తనాన్ని కొన్ని కార్పొరేట్ , ప్రైవేట్ శక్తుల కుట్రలతో వ్యూహాత్మకంగా నిర్వీర్యం చేస్తు కొన్ని వర్గాల బిడ్డల భవిష్యత్ కు మోకాలు అడ్డు పెడుతున్నారు. శ్రీ చైతన్య, నారాయణ మరి కొన్ని విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్డులు ఒకే రకమైన విద్యా అనువాదానికి బానిసలుగా మార్చుతు తల్లిదండ్రుల నుండి లక్షలకు లక్షలు దోచుకుంటున్నారని ఆయన తీవ్రంగా మండి పడ్డారు. జైళ్ళలో ఖైదీలకు అమలవుతున్న హక్కులు నారాయణ, శ్రీ చైతన్య, మరి కొన్ని విద్యా సంస్థల్లో మచ్చుకు కూడా అమలు కావటం లేదు. లక్షలకు లక్షలు ఫీజు కట్టి మరి నిర్భంద విద్యకు బానిసలుగా మారుతున్నారు. దూర ప్రాంతంలో వుండే తల్లిదండ్రులు బిడ్డలు సంతోషంగా వున్నారు. మంచి చదువులు పొందుతున్నారు అనే ఆశలతో వుంటు సొంత ఆస్తులను అమ్ముకుని విద్యా సంస్థలకు ఫీజులు చెల్లిస్తున్నారు. ప్రతి విద్యార్ధి ఆత్మహత్య కు ప్రైవేట్, కార్పొరేట్, శ్రీ చైతన్య, నారాయణ విద్యా సంస్థల యాజమాన్యమే కారణం అని ఆయన సూటిగా తెలిపారు. శ్రీ చైతన్య, నారాయణ కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదువుచున్న విద్యార్డులు ఏదో ఒక సబ్జెక్ట్ లో మాత్రమే బట్టి పట్టిస్తున్నారు. మిగిలిన సబ్జెక్ట్ లలో ప్రపంచ విద్యార్ధి లోకంతో పోటి పడలేక పోతున్నారు. విదేశీ కార్పొరేట్ సంస్థల కుట్రలతో మన విద్యార్థుల మేధస్సును ఉన్నత స్థానాలకు ఒక విషపూరిత కుట్రతో ఉన్నత స్థానాలకు చేరనీయటం లేదు.ఒకవేళ అగ్ర స్థానాలకు చేరే మేధస్సు వున్నా కార్పొరేట్స్ వద్ద బానిసలుగా బ్రతకటమే నన్నట్టు మన పాలకుల పనితీరుతో మన యువత జీవితాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన తీవ్ర మనస్థాపం చెందారు. సమావేశానికి అర్పిసి సీనియర్ సెక్యులర్ సిమ్మా దుర్గారావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి నాయకులు,మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

### చిర్ల జగ్గిరెడ్డిని మర్యాద పూర్వకంగా

# కలిసిన చింతా అనురాధ



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డిని వైయస్సార్ సిపి పార్టీ అధిష్టానం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సిఈసి మెంబర్గా నియమితులైన సందర్భంగాఅమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కుమ్మూరు పంచాయితీ సమస్యలు

# ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తాం..



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** రంపచోడవరం యంయల్ మిరియాల శిరీషాదేవి, మఠంభాస్కర్ ఆదేశానుసారం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పంచాయితి పరిధిలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పంచాయితి పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు హాజరైనారు. వారి పంచాయితిలో ఉన్న రోడ్లు, త్రాగునీరు, అంగన్వాడి, బోర్లు, రచ్చబండ, పోలవరం నష్టపరిహారం, మరియు పునరావాసం, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని మండల అధ్యక్షుల వారి దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే వరదల వల్ల పంటపొలాలు నీట మునిగి వరి పంటలు కుళ్ళి పోయాయని వ్యవసాయ అధికారులు సర్వేచేసి తమకు నష్ట పరిహారం ఇప్పించాలని కోరినారు. ప్రత్యాన్మయ పంటలైన మినుము, పెసర, జోన్నలు, నువ్వులు, విత్తనాలు అందజేయాలని కోరారు. గ్రామంలో ఉపాధి లేక వలసలు పోవాల్సి వస్తుందని ప్రత్నామాయంగా తమకు ఉపాధి చూపించాలని కోరారు. ఈ సంధర్భంగా మండల అధ్యక్షులు యండి జమాలాఖాన్ మాట్లాడుతూ పంచాయితీ పరిధిలోని అన్ని సమస్యలను యంయల్ మిరియాల శిరీషాదేవి దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరించడానికి పూర్తిస్తాయిలో కృషిచేస్తానని పంచాయితీ ప్రజలకు అండగా ఉంటామని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు యండి జహంగీర్, చిన్నారెడ్డి, మార్కెట్ కమిటి సభ్యుడు పి. సాల్మన్ రాజు. క్లష్టర్ ఇన్చార్జ్ ఓ. నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ అనిగిచంద్రయ్య, గ్రామకమిటి అధ్యక్షులు పొడియం రాంశెట్టి, కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు శ్యామలజయ, భాస్కర్, కుర్సం నాగిరెడ్డి, హరిబాబు, అనిగి రాజు, బుచ్చిరాజు. పాల్గొన్నారు.

## సంపన్న దేశాల.. ఆహార విధ్వంసం

ప్రపంచంలోని సంపన్న దేశాల ఆహారపుటలవాట్లు మారితే.. చాలావరకు కాలుష్యం తగ్గిపోతుంది! చెప్పాలంటే 30 శాతం సంపన్నుల వల్ల.. 70 శాతం ఆహార సంబంధ పర్యావరణ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి!! ప్రపంచ ప్రసిద్ధ 'ఈఏటీ %-% లాన్సెట్ కమిషన్' వెల్లడించిన వాస్తవమిది. ఇటీవలి కాలంలో ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ ఆహార తయారీలో వాడుతున్న రసాయనాలు, ప్లాస్టిక్స్, పురుగుమందులు.. ఇవన్నీ పెనుముప్పును తెచ్చిపెట్టనున్నాయి అని ఆందోళన వ్యక్తం చేసింది. ఆహార వ్యవస్థలు మారకపోతే భవిష్యత్తులో మానవాళికి ఆరోగ్యకరమైన ఆహారం కలగా మారిపోతుందని హెచ్చరించింది.
ఈఏటీ – లాన్సెట్ కమిషన్‌లో.. 6 ఖండాల్లో ఉన్న అనేక దేశాల్లోని పోషకాహార, వాతావరణ, ఆర్థిక, ఆరోగ్య, సామాజిక శాస్త్రాలకు చెందిన అంతర్జాతీయ నిపుణులు సభ్యులు. 'ఆహార ఉత్పత్తి, వినియోగం ద్వారా ఉత్పన్నమయ్యే ఉద్గారాలు.. శిలాజ ఇంధనాల కంటే ప్రమాదకరమైనవి' %-% వీళ్లంతా ముక్తకంఠంతో చెబుతున్న మాట ఇది. ఇప్పటికిప్పుడు శిలాజ ఇంధనాల వాడకాన్ని పూర్తిగా ఆపేసినా.. ప్రస్తుత ఆహార వ్యవస్థలు ఉష్ణోగ్రతలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పెంచగలవని వీరు హెచ్చరిస్తున్నారు. ఆహార వ్యవస్థల వల్ల ఏటా 16 %-% 17.7 గిగా టన్నుల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదల అవుతోంది. ఇవి మొత్తం భౌగోళిక ఉద్గారాల్లో 30 శాతం!

**5 లక్షల కోట్ల డాలర్లు!**

ఇప్పుడున్న ఆహార వ్యవస్థలు ఇలాగే కొనసాగితే.. ఏటా 15 లక్షల కోట్ల డాలర్ల నష్టం వాటిల్లుతుందని.. అనేక దేశాల శాస్త్రవేత్తలు సభ్యులుగా ఉన్న 'ఫుడ్ సిస్టమ్ ఎకనామిక్స్ కమిషన్' అంచనా వేసింది. అదే, ఈ ఆహార వ్యవస్థలకు కొత్త రూపు ఇస్తే ఆరోగ్యకరమైన సమాజం, పర్యావరణ వ్యవస్థల పునరుజ్జీవం వంటి పరిణామాల వల్ల ఏటా 5 లక్షల కోట్ల డాలర్లు ఆర్థిక వ్యవస్థలోకి వస్తాయని చెబుతోంది. ఈ మార్పులో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా రెడ్ మీట్ ఉత్పత్తి, ప్రాసెసింగ్, పంపిణీ వంటివి 33 శాతం తగ్గాలని తెలిపింది. పండ్లు, కూరగాయలు, గింజల ఉత్పత్తి 63 శాతానికి పెరగాలని సూచించింది.
ఇందుకోసం కమిషన్ మరో 8 పరిష్కార మార్గాలనూ ప్రపంచ దేశాల ముందు ఉంచింది. ఇవన్నీ అమలు జరిగితేనే.. 2050 నాటికి క్లిష్టమైన వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ భూమిపై ఉండే 960 కోట్ల జనాభాకూ ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని తెలిపింది.

**అష్ట పరిష్కారాలు**

ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో ఉంచడం
సంప్రదాయ వంటకాలు / ఆహారాలను పరిరక్షించడం
సుస్థిర ఉత్పత్తి పద్ధతులు అమలు చేయడం
అడవుల వంటి చెక్కుచెదరని పర్యావరణ వ్యవస్థలను కాపాడటం
ఆహార వృథాను అరికట్టడం
గౌరవప్రదమైన వృత్తి లేదా పని, తద్వారా గౌరవప్రదమైన సంపాదన
అణగారిన వర్గాలపై వివక్ష చూపకుండా ఉండటం
అణగారిన వర్గాల వారికి అన్ని అవకాశాలూ కల్పించడం

**పీహెచ్‌డీ ఆహారం**

ప్రపంచ ప్రజల ఆరోగ్య సమస్యలకు, వాతావరణ సమస్యలకు పరిష్కారంగా 'ప్లానెటరీ హెల్త్ డైట్ (పీహెచ్‌డీ)' ఆహారాన్ని ఈఏటీ %-% లాన్సెట్ కమిషన్ సూచించింది. ఇందులో మొక్కల నుంచి వచ్చే ఆహారం పాళ్లు ఎక్కువగా, జంతువుల నుంచి వచ్చే ఆహారం చాలా తక్కువగా ఉంటుంది. చక్కెరలు, సంతృప్త కొవ్వులు, ఉప్పు చాలా మితంగా ఉంటాయి. పీహెచ్‌డీ ఆహారం వల్ల టైప్ 2 మధుమేహం, హృద్రోగాలు, కేన్సర్ల వంటి తీవ్ర అనారోగ్య సమస్యలు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది ఆరోగ్యానికీ, పర్యావరణానికీ మంచిదని రుజువైంది.

# వాయుసేన ముందు సవాలు

గగనతల యుద్ధాల్లో అత్యంత ప్రభావం చూపే ఐదో తరం యుద్ధవిమానాల తయారీలో అమెరికా, చైనా.. ఇప్పటికే మిగతా దేశాలకు అందనంత దూరంలో ఉన్నాయి! అమెరికా వద్ద అద్భుతమైన స్టెల్త్ (శత్రుదేశ రాడార్లకు చిక్కని) సామర్థ్యాలున్న ఎఫ్–35లు, ఎఫ్–22లు ఉండగా.. చైనా వద్ద ఇప్పటికే 300కు పైగా జే–20 స్టెల్త్ ఫైటర్ జెట్లు ఉన్నాయి! ఇవి కాక జే–35లను చైనా తయారుచేస్తోంది. రేసులో మరింత ముందుకెళ్లి.. వైట్ ఎలిఫెంట్ (జే36) పేరిట ఆరో తరం యుద్ధ విమానాలనూ అభివృద్ధి చేస్తోంది. తాను తయారు చేసే జే–35లను 2030 నాటికి పాకిస్థాన్‌కు కూడా సరఫరా చేసేందుకు చైనా సిద్ధమైంది. అంటే.. మన దాయాదికి కూడా మరో ఐదేళ్లలో ఐదో తరం యుద్ధ విమానాలు అందుబాటులోకి వస్తాయన్నమాట. మరి ఈ రేసులో భారత్ ఎక్కడుంది? అంటే.. దశాబ్ద కాలం వెనకబడి ఉంది. మన వద్ద ప్రస్తుతం ఉన్నవి నాలుగో తరం యుద్ధవిమానాలే. రాఫెల్ యుద్ధవిమానాలు ఈ కోవలోకే వస్తాయి. ఐదోతరం ఫైటర్ జెట్ మనవద్ద ఒక్కటి కూడా లేదు సరికదా.. వాటిని సమకూర్చుకోవడానికి ఇంకా పదేళ్లు పడుతుందని రక్షణ రంగ నిపుణుల అంచనా! ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్థాన్‌ల నుంచి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఐదో తరం యుద్ధ విమానాల విషయంలో భారత్ ముందున్న ప్రత్యామ్నాయాలు మూడు. వాటిలో మొదటిది.. రూ.15 వేల కోట్లతో చేపట్టిన 'అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ–ఆమ్కా)'. ఇవి 2035 నాటికి వాయుసేనకు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. కానీ.. దానిపైనా పలు సందేహాలున్నాయి. ఎందుకంటే.. అసలు ఈ విమానాల తయారీకి ఏ ఇంజన్ వాడాలన్నదే ఇంకా తేలలేదు. ఫ్రెంచ్ కంపెనీ శాఫ్రాన్‌తో ఒప్పందానికి చర్చలు జరుగుతున్నాయి. అవి ఫలించి ఇంజన్ తయారీ మొదలుపెట్టినా, అవి అందుబాటులోకి వచ్చేసరికి 2033–2034 అవుతుంది. మరి అప్పటిదాకా చైనా, పాక్ ముప్పును ఎలా ఎదుర్కోవాలి? అనే ప్రశ్నకు సమాధానంగా మిగతా రెండు ప్రత్యామ్నాయాలూ తెరపైకి వస్తున్నాయి. అవి.. అమెరికన్ ఎఫ్–35లు, రష్యన్ సుఖోయ్–57లు.

**రెండింటితో కొన్ని సమస్యలు**

ఐదో తరం యుద్ధవిమానాలైన ఎఫ్–35లను భారత్‌కు విక్రయించడానికి ట్రంప్ సంసిద్ధత వ్యక్తం చేశారు. కానీ.. దాంతో చాలా సమస్యలు ఉంటాయి. ఎఫ్–35ల స్టెల్త్ సామర్థ్యం అద్భుతం. అయితే, వాటిని కొనాలంటే అమెరికా పలు షరతులు విధిస్తుంది. రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థకు దూరంగా ఈ విమానాలను ఉంచాలని పట్టుపడుతుంది. ఎఫ్–35లను డిటెక్ట్ చేసేవిధంగా ఎస్400ను ట్యూన్ చేసుకుంటామన్న భయమే ఇందుకు కారణం. రెండో సమస్య.. అమెరికా మనకు ఈ విమానాలను విక్రయించినప్పటికీ, సోర్స్ కోడ్ ఇవ్వదు. అలా ఇవ్వకపోతే మన బ్రహ్మోస్, అస్త్ర, రుద్రం వంటి క్షిపణులను ఆ యుద్ధవిమానాలతో ఇంటిగ్రేట్ చేయలేం. ఇదో పెద్ద సమస్య. అన్నిటికన్నా అతిపెద్ద సమస్య.. ఎఫ్–35 యుద్ధవిమానాల్లో కిల్ స్విచ్ ఉంటుంది. అంటే.. మనం చేసే యుద్ధం ఏదైనా అమెరికాకు నచ్చకపోతే.. మన దగ్గర ఉన్న ఎఫ్–35లేవీ పనిచేయకుండా అమెరికా రిమోట్‌గా ఆపేయగలదు. అందుకే.. భారత్ ఆ విమానాల కొనుగోలుకు మొగ్గు చూపట్లేదు. ఇక మిగిలిన ప్రత్యామ్నాయం.. రష్యా వద్ద ఉన్న ఎస్‌యు–57ల కొనుగోలు. కానీ, వీటికి చాలా సమస్యలున్నాయి. నిజానికి ఈ విమానాల తయారీలో తొలుత రష్యాతో భారత్ కూడా పాలుపంచుకుంది. కానీ.. రష్యన్లు ఈ విమానం తయారీలో అనుసరిస్తున్న విధానాలు మనకు నచ్చలేదు. విమానం మొత్తానికీ స్టెల్త్ సామర్థ్యం (ఏ వైపు నుంచీ కూడా శత్రు రేడార్లకు చిక్కకుండా ఉండే సామర్థ్యం) ఉండాలని భారత్ భావిస్తే.. ముందు భాగంలో మాత్రమే ఆ సామర్థ్యం ఉంటే సరిపోతుందని రష్యా భావించింది. దీనికితోడు.. ఎస్‌యు–57 సోర్స్ కోడ్ ఇవ్వడానికి కూడా రష్యా అప్పట్లో అంగీకరించలేదు. దీంతో ఆ ప్రాజెక్టు నుంచి భారత్ బయటకు వచ్చేసింది. దరిమిలా రష్యా ఎస్‌యు–57ల స్టెల్త్ సామర్థ్యం.. ఎఫ్–35, ఎఫ్–22, జె–20, జె–35లతో పోలిస్తే చాలా తక్కువగా ఉంది. ఎస్‌యు–57 రేడార్ క్రాస్ సెక్షన్ (ఆర్‌సీఎస్) వాటితో పోలిస్తే చాలా ఎక్కువ. ఒక యుద్ధ విమానం ఆర్‌సీఎస్ ఎంత తక్కువగా ఉంటే దానికి అంత ఎక్కువ స్టెల్త్ సామర్థ్యం ఉన్నట్టు. ఎఫ్–35ల ఆర్‌సీఎస్ 0.001 నుంచి 0.005 చదరపు మీటర్లు. అంటే.. శత్రు రేడార్లకు ఆ విమానం అంత చిన్నగా.. ఒక పురుగులాగా కనపడుతుందన్నమాట. జే–20ల ఆర్‌సీఎస్ 0.02 నుంచి 0.1 చదరపు మీటర్లు అని అంచనా. అదే ఎస్‌యు–57 ఆర్‌సీఎస్.. 0.1 నుంచి 0.5 చదరపు మీటర్లు. ఎఫ్–35, జే20, జే35.. దేంతో పోల్చినా రేడార్ స్క్రీన్ మీద ఇది చాలా పెద్దగా కనపడుతుంది. అంతేకాదు.. ప్రస్తుతం రష్యా తయారుచేస్తున్న ఎస్‌యు57 విమానాలకు సూపర్ క్రూయిజ్ (ఆఫ్టర్ బర్నర్లు లేకుండా సూపర్ సానిక్ వేగంతో ఎక్కువసేపు ప్రయాణించే) సామర్థ్యం లేదు. సూపర్ క్రూయిజ్ సామర్థ్యం ఉండే కొత్త ఇంజన్ అభివృద్ధికి రష్యా శ్రమిస్తోంది. ఇన్ని సమస్యలున్నప్పటికీ.. భారత్‌కు వీటిని కొనుగోలు చేయడం తప్ప ప్రస్తుతం వేరే గతి లేని పరిస్థితి. ఈ సంగతి తెలుసు కాబట్టే రష్యా మనతో వీటిని కొనిపించేందుకు ప్రయత్నిస్తోంది. 114 రఫేల్ యుద్ధవిమానాలు.. 60 ఎస్‌యు–57లు కొనుగోలు చేయాలన్న భారత్ ఆలోచనలకు భిన్నంగా.. మొత్తం 200 ఎస్‌యు–57 విమానాలను కొనుగోలు చేయాలని సూచిస్తోంది. అలా కొంటే.. ఈ విమానాల సోర్స్ కోడ్ ఇస్తామని.. వాటితో మన క్షిపణులను ఇంటిగ్రేట్ చేసుకోవచ్చని.. భారత్‌లోనే వాటిని తయారు చేసుకోవచ్చని.. కావాలంటే ఇతర దేశాలకు ఎగుమతి కూడా చేసుకోవచ్చని అంటోంది. ఈ ఏడాది డిసెంబరులో రష్యా అధ్యక్షుడు పుతిన్ వచ్చినప్పుడు వీటి కొనుగోలుకు సంబంధించి ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఒకవేళ ఒప్పందం కుదిరినా అవి మనకు అందుబాటులోకి రావడానికి పదేళ్లు పడుతుందని అంచనా! అయినా గత్యంతరం లేని పరిస్థితి. ఎఫ్–35లు, జే–20, జే–35లంత సమర్థమైనవి కాకపోయినా.. తప్పక వీటిని కొనాల్సిన పరిస్థితిలో భారత్ ఉందని చెప్పొచ్చు!!

**అప్పటిలోగా ఏంచేయాలి?**

ఇప్పటికే చైనా వద్ద 300కు పైగా జే–20లు ఉన్నాయి. 2035 నాటికి 1500 జే–20ల తయారీని ఆ దేశం లక్ష్యంగా పెట్టుకుంది. వాటిలో కొన్నింటిని పాకిస్థాన్‌కి ఇస్తే.. రెండు దేశాలూ భారత్‌కు పక్కలో బల్లెల్లాగా మారుతాయి. మనకు ఐదో తరం యుద్ధవిమానాలు అందుబాటులోకి రావడానికి పదేళ్లు పడుతుంది కాబట్టి.. అప్పటిదాకా ఆ లోటును పూడ్చుకోవడం కత్తిమీద సాములా ఉంటుంది. మనవద్ద ఉన్న, కొత్తగా కొనబోతున్న రఫేల్ యుద్ధవిమానాలకు ఫ్రంటల్ స్టెల్త్ ఉంటుంది కాబట్టి వాటిని సమర్థంగా వాడుకోవాలి. అలాగే.. మన మీదకి దూసుకువచ్చే స్టెల్త్ విమానాలను గుర్తించేలా మన రేడార్ వ్యవస్థలను, గగనతల రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలి.

**ఐదోతరం యుద్ధ విమానం అంటే?**

రిచర్డ్ పి.హాలియన్ అనే ఎయిర్ హిస్టారియన్ 1990లో.. యుద్ధవిమానాలను ఆరు తరాలుగా వర్గీకరించారు. వేగం, టెక్నాలజీ వంటివాటి ఆధారంగా ఆయన ఆ వర్గీకరణ చేశారు. అప్పటికి స్టెల్త్ సామర్థ్యం ఇంకా ఏ దేశానికీ అందుబాటులోకి రాలేదు కాబట్టి ఆయన వర్గీరణలో ఆ అంశం కనిపించదు. 2000 సంవత్సరం తర్వాత అమెరికా వాయుసేన, వైమానిక రంగ నిపుణులు రిచర్డ్ వర్గీకరణను నాలుగు జనరేషన్లకు కుదించి.. స్టెల్త్ సహా ఐదు సామర్థ్యాలు ఉన్న విమానాలను ఐదోతరంగా పేర్కొన్నారు. స్టెల్త్ సామర్థ్యం అంటే శత్రు రేడార్లకు దొరక్కుండా ఉండడం. మిగతా నాలుగూ.. సూపర్ క్రూయిజ్ సామర్థ్యం, అడ్వాన్స్‌డ్ సెన్సర్ ఫ్యూజన్, హైలీ ఇంటిగ్రేటెడ్ ఏవియానిక్స్, నెట్‌వర్క్ సెంట్రిక్ వార్‌ఫేర్ కేపబిలిటీ(ఫైటర్‌జెట్లు, డ్రోన్లు, రేడార్లు, ఉపగ్రహాలు, గ్రౌండ్ స్టేషన్లు ఒక డిజిటల్ నెట్‌వర్క్‌లాగా ఏర్పడతాయి. దీనివల్ల పైలట్‌కు.. తనకు కనిపించని కోణాల్లో ఉన్న శత్రువుల గురించి కూడా సమాచారం వస్తుంది. శత్రు లక్ష్యాలను ఛేదించడం సులువవుతుంది).. ఈ ఐదూ ఉండే వాటిని ఐదో తరం యుద్ధ విమానాలుగా పేర్కొంటారు.

# దగ్గు మందు తయారీపై బీ కేర్‌ఫుల్

న్యూఢిల్లీ, భోపాల్, నాగపూర్

దగ్గు మందు తయారీపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. ఆ శాఖ ఆదివారం అత్యవసరంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఆరోగ్య శాఖల కార్యదర్శులు, డ్రగ్ కంట్రోల్ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కోల్డ్రిఫ్ దగ్గు మందును వాడటం వల్ల కనీసం 14 మంది చిన్నారులు మరణించిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. భవిష్యత్తులో ఇటువంటి విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా చూడటం కోసం మందులను సహేతుకంగా సూచించేలా, నిఘా వ్యవస్థలను విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్రం చెప్పింది. రివైజ్డ్ షెడ్యూల్ ఎమ్‌ను కట్టుదిట్టంగా పాటించాలని ఔషధాల తయారీ కంపెనీలన్నిటికీ చెప్పింది. దీనిని పాటించని కంపెనీల లైసెన్సులు రద్దవుతాయని హెచ్చరించింది. వైద్యులు దగ్గు మందులను సూచించేటపుడు హేతుబద్ధంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం తెలిపింది. ముఖ్యంగా చిన్నారులకు మందులను సూచించేటపుడు జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పింది. బాల్యంలో వచ్చే దగ్గు చాలా వరకు దానంతట అదే తగ్గుతుందని, ఔషధపరమైన చికిత్స అవసరం ఉండదని గుర్తు చేసింది. నిఘాను పెంచాలని, ఆరోగ్య కేంద్రాల్లో ఏమైనా ప్రతికూల పరిస్థితులు, సంఘటనలు జరిగితే, వెంటనే సకాలంలో తెలియజేయాలని చెప్పింది. ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్ కిందనున్న కమ్యూనిటీ రిపోర్టింగ్ టూల్ గురించి అవగాహనను పెంచాలని తెలిపింది. రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని పెంచుకోవాలని కూడా సూచించింది. ఈ సమావేశం కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ అధ్యక్షతన జరిగింది.

**స్రేసన్ ఫార్మాస్యూటికల్స్‌పై చర్యలకు సిఫారసు**

ఎపిడమాలజిస్టులు, మైక్రో బయాలజిస్టులు, ఎంటమాలజిస్టులు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో కూడిన కేంద్ర నిపుణుల బృందం మధ్య ప్రదేశ్‌లోని ఛింద్వారా, నాగపూర్‌లలో పర్యటించింది. బాలల మరణాలపై రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుని, విశ్లేషణ జరిపింది. క్లినికల్, ఎన్విరాన్‌మెంటల్, ఎంటమాలాజికల్, డ్రగ్ శాంపిల్స్‌ను సేకరించి, పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, నాగపూర్‌లోని ఎన్ఈఈఆర్ఐ, ముంబైలోని సెంట్రల్ డ్రగ్ లేబరేటరీలకు పంపించింది.
సాధారణ అంటు వ్యాధుల అవకాశాలను ప్రాథమిక పరీక్షల ఫలితాలు తోసిపుచ్చాయి. ఒక కేసులో మాత్రమే లెప్టోస్పిరోసిస్ పాజిటివ్ కనిపించింది. చిన్నారులు వాడిన 19 మెడిసిన్ శాంపిల్స్‌ను ప్రైవేట్ ప్రాక్టీషనర్స్, సమీపంలోని రిటెయిల్ స్టోర్స్ నుంచి సేకరించారు. 10 శాంపిల్స్ కెమికల్ విశ్లేషణలో 9 నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు వెల్లడైంది. కోల్డ్రిఫ్ దగ్గు మందులో డీఈజీ అనుమతించదగిన పరిమితి కన్నా అధికంగా ఉన్నట్లు వెల్లడైంది. దీంతో కోల్డ్రిఫ్‌ను తయారు చేస్తున్న స్రేసన్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీపై తమిళనాడు రెగ్యులేటరీ అథారిటీ ఎఫ్‌డీఏ చర్యలు తీసుకుంది. దీని లైసెన్సును రద్దు చేయాలని సీడీఎస్‌సీఓ సిఫారసు చేసింది. ఈ కంపెనీపై క్రిమినల్ చర్యలను కూడా ప్రారంభించారు.




**కోల్డ్రిఫ్ ఇచ్చిన డాక్టర్ అరెస్ట్**

మధ్యప్రదేశ్‌లోని ఛింద్వారా జిల్లాలో ఉన్న పరాసియా ప్రజారోగ్య కేంద్రం పీడియాట్రిషియన్ డాక్టర్ ప్రవీణ్ సోనీని పోలీసులు శనివారం రాత్రి అరెస్ట్ చేశారు. కోల్డ్రిఫ్ దగ్గు మందు తీసుకుని 11 మంది చిన్నారులు మరణించగా, వీరిలో అత్యధికులకు దానిని సిఫారసు చేసినది సోనీనే. పరాసియా ప్రజారోగ్య కేంద్రం బ్లాక్ వైద్యాధికారి అంకిత్ సహ్లామ్ ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసును నమోదు చేశారు. సోనీతోపాటు కోల్ట్రిఫ్ సిరప్‌ను తయారుచేసిన స్రేసన్ ఫార్మాస్యూటికల్స్ ఆపరేటర్లపై ఆరోపణలు నమోదయ్యాయి. ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఆదేశాల మేరకు డాక్టర్ ప్రవీణ్ సోనీని తక్షణమే సస్పెండ్ చేశారు. చిన్నారులకు చికిత్స చేయడంలో నిర్లక్ష్యం వహించినందుకు ఈ చర్య తీసుకున్నారు. కోల్డ్రిఫ్ వాడటం వల్ల మరణించిన 11 మంది చిన్నారుల కుటుంబాలకు రూ.4 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రకటించారు.

**మూత్ర పిండాల సమస్యలకు ప్రధాన కారణం వెల్లడి కాలేదు**

కోల్డ్రిఫ్ దగ్గు మందు వాడిన చిన్నారులకు మూత్రపిండాల సమస్యలు రావడానికి ప్రధాన కారణం ఏమిటో ఇంకా గుర్తించలేదని నాగపూర్‌లోని కలర్స్ హాస్పిటల్ డైరెక్టర్ రితేష్ అగర్వాల్ చెప్పారు. తమ దవాఖానలో చేర్పించిన చిన్నారి మూత్రపిండాలు వాచిపోవడం, అత్యధిక క్రియాటినైన్ లెవెల్స్ సహా తీవ్రమైన సమస్యలు ఉత్పన్నమయ్యాయని తెలిపారు. చిన్నారికి జ్వరం వచ్చిందని, 24 గంటలపాటు మూత్ర విసర్జన చేయలేకపోయినట్లు ఆయన తెలిపారు. కోల్డ్రిఫ్ బాధితులకు ఛింద్వారా, నాగ్‌పూర్ దవాఖానల్లో చికిత్స చేయిస్తున్నారు. వీరికి డయాలసిస్ కూడా చేస్తున్నారు. డయాలసిస్ తర్వాత చిన్నారి కోలుకున్నట్లు రితేష్ చెప్పారు. చిన్నారి పరిస్థితి విషమం కావడానికి కారణం ఏదైనా వ్యాధి? ఔషధాలు లేదా ఏదైనా ఇతర రసాయనమా? అనే విషయం ఇంకా వెల్లడి కాలేదన్నారు. బాధిత చిన్నారి పురుగు మందులను అత్యధికంగా ఉపయోగించే వ్యవసాయ ప్రాంతం నుంచి వచ్చినట్లు తెలిపారు.

**మరో ఇద్దరు చిన్నారుల మృతి**

మధ్య ప్రదేశ్‌లోని బేటుల్ జిల్లా, ఆమ్లా బ్లాక్‌లో ఇద్దరు చిన్నారులు కోల్డ్రిఫ్ సిరప్ వాడిన తర్వాత మరణించారు. ఆమ్లా బ్లాక్ వైద్యాధికారి డాక్టర్ అశోక్ నర్వారే మాట్లాడుతూ, కమలేశ్వర్ గ్రామానికి చెందిన కబీర్ (4), జమున్ బిచువా గ్రామ చిన్నారి గర్మిత్(2.6) మరణించినట్లు తెలిపారు. జ్వరంతో బాధపడుతున్న ఈ చిన్నారులకు పొరుగున ఉన్న ఛింద్వారా జిల్లా, పరాసియాలో చికిత్స చేయించారన్నారు. వీరు కోల్డ్రిఫ్ సిరప్ వాడినందువల్లే మరణం సంభవించిందా? అనే అంశం నిర్ధారణ కాలేదన్నారు.

**ఇప్పటికీ జరగని శవ పరీక్షలు.. సెలవుల్లో అధికారులు**

కోల్డ్రిఫ్ వాడి, ప్రాణాలు కోల్పోయిన 11 మంది చిన్నారుల మృతదేహాలకు పోస్ట్‌మార్టం జరగలేదు. ఇందులో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని ఎన్డీటీవీ తన పరిశీలనలో వెల్లడించింది. ఈ సిరప్ కలుషితమైనట్లు తమిళనాడు ప్రభుత్వం 24 గంటల్లో గుర్తించి, తక్షణమే దాని అమ్మకాలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో మధ్య ప్రదేశ్‌లో మరణించిన చిన్నారుల తల్లిదండ్రులు "తమిళనాడు ప్రభుత్వం తక్షణమే స్పందించగలిగినపుడు, మధ్య ప్రదేశ్ ప్రభుత్వం 11 మంది చిన్నారులు మరణించే వరకు ఎందుకు వేచి చూసింది?" అని నిలదీస్తున్నారు.
మరణించిన 11 మంది చిన్నారులకు పోస్ట్‌మార్టం ఎందుకు జరగలేదని పరాసియా ఎస్‌డీఎం శుభం యాదవ్‌ను అడిగినపుడు, ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు ఇందుకు తిరస్కరించారని చెప్పారు. కానీ తల్లిదండ్రులు దీనిని ఖండించారు. పోస్ట్‌మార్టం నిర్వహించాలని ప్రభుత్వ అధికారులు కాని, దవాఖాన సిబ్బంది కాని తమకు చెప్పలేదన్నారు. అధికారులెవరూ తమతో మాట్లాడలేదని చెప్పారు. మరొకరు మాట్లాడుతూ, తన కుమారుని మృతదేహానికి పోస్ట్‌మార్టం పరీక్షలు నిర్వహించడంపై తనకు అభ్యంతరం లేదన్నారు. పోస్ట్‌మార్టం పరీక్షలు నిర్వహించకపోతే, ఫోరెన్సిక్ రుజువులు ఉండవు. జవాబుదారీతనం, బాధిత తల్లిదండ్రులకు ఉపశమనం ఉండవు.

# మార్పు కోసం మాట్లాడాలి.. మహిళా శక్తి చాటాలి



"మీరు మార్పు కోరుకుంటున్నారా? లింగ అసమానతలను ఛేదించాలనుకుంటున్నారా? అయితే మౌనంగా ఉండకండి. నోరు విప్పి మీ భావాలను పంచుకోండి. వివిధ వేదికల్లో, సోషల్ మీడియాలో మీ సొంత అనుభవాలను, కథనాలను, ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సాధించిన విజయాలను పంచుకోండి. ఇది మీరు కోరుకున్న సామాజిక మార్పునకు దోహదం చేస్తుంది" అంటున్నారు ప్రముఖ బాలీవుడ్ నటి, నిర్మాత, పర్యావరణ వేత్త దియా మీర్జా. ఇటీవల జరిగిన ఫ్యాబులస్ ఓవర్ ఫోర్టీ ఫెస్టివల్‌లో ఆమె లింగ భేదాలను ఛేదించడంలో మహిళా శక్తి గురించి అనేక విషయాలను వెల్లడించారు. ఫ్యాబులస్ ఓవర్ ఫోర్టీ ఫెస్టివల్ అనేది ఇండియాలో మొదటి మెనోపాజ్ వెల్‌నెస్ ఫెస్టివల్. అతి పెద్ద మహిళా ప్లాటఫారమ్ నడుపుతున్న విజనరీ షైలి చోప్రా దీనికి నేతృత్వం వహించగా అనేకమంది మహిళలు పాల్గొని తమ భావాలను వ్యక్త పరిచారు. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన మహిళలు ఇందులో పాల్గొని మిడ్‌లైఫ్, మెనోపాజ్ సమస్యలు, వెల్‌నెస్, కథలను స్పాట్‌లైట్‌లోకి తీసుకురావడం ద్వారా సామాజిక మార్పును కోరుకుంటారు. దియామీర్జా కూడా ఇందులో పాల్గొని తన వ్యక్తిగత, వృత్తిపరమైన కథనాలను పంచుకున్నారు. మిస్ ఇండియా రన్నర్–అప్ అండ్ మిస్ ఏషియా పసిఫిక్ 2000 సంవత్సరంలో, ఫెమినా మిస్ ఇండియా బ్యూటీ పేజెంట్‌లో రెండవ రన్నర్– అప్‌గా నిలిచాను. అదే సంవత్సరం మిస్ ఏషియా పసిఫిక్ టైటిల్‌ను గెలుచుకున్న. ఈ సక్సెస్ నాకు బాలీవుడ్‌లో అడుగు పెట్టడానికి అవకాశం కల్పించింది. దీంతో 2001లో 'రెహనా హై తేరే దిల్ మే' సినిమాతో యాక్టింగ్ జర్నీని ప్రారంభించాను. ఇది నాకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. వైల్డ్ డాగ్ (2000), కాఫిర్ (2020), గ్రే (2022) వంటి సినిమాలు, మరికొన్ని వెబ్ సిరీస్‌లలో నటించాను. ఇవి నాలోని నటనా సామర్థ్యాన్ని, విభిన్న పాత్రలను పోషించగలననే నమ్మకాన్ని నింపాయి. మహిళలు తమ సొంత కథలను, కథనాలను, విజయ గాథలను సమాజానికి చెప్పడం, చర్చించడం ద్వారా సామాజిక మార్పును తీసుకురావచ్చు. నేను నా నిర్మాణ సంస్థ బోర్న్ ఫ్రీ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా కాఫిర్ వంటి మహిళా–కేంద్రిత కథలను నిర్మించడం ద్వారా లింగ అసమానతలు, ముఖ్యంగా మహిళల సమస్యలు, మానవ సంబంధాలు, యుద్ధ ప్రభావాలు చర్చించాను. అది సమాజాన్ని ఆలోచింపజేసింది. సినీ పరిశ్రమలో పురుషాధిక్యత ఎక్కువ. కెరీర్ ప్రారంభంలో నా స్థానాన్ని కాపాడుకోవడానికి అనేక సవాళ్లను ఎదుర్కొన్నాను. ఇదంతా నేను మౌనంగా, నోర్మూసుకొని ఉండటంవల్ల సాధ్యం కాలేదు. అందరితో సమస్యలను పంచుకున్నాను. పరిష్కారాలను ఆలోచించాను. సక్సెస్ సాధించాను. తర్వాత నిర్మాతగా, నటిగా సామాజిక సమస్యలపై దృష్టి సారించే కథలను ఎంచుకోవడంలోనూ విజయం సాధించాను. ఇప్పటికే నేను చెప్పేదేంటంటే.. మహిళలు తమ స్వీయ కథనాలను, కథలను, సమస్యలను సమాజంతో పంచుకోండి. సమాలోచన చేయండి. తద్వారా సమాజంలో లింగ సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడగలిగే మార్గం, శక్తి రెండూ ఏర్పడతాయి. నేను అదే చేశాను.

# లవంగాల పొడిని పాలలో కలిపి తాగితే..



సరికాని ఆహారపు అలవాట్లు కడుపు నొప్పికి కారణమవుతాయి. ఉదయాన్నే మీ కడుపుని శుభ్రం చేయకపోవడం వల్ల రోజంతా అసౌకర్యం కలుగుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ కడుపుని శుభ్రం చేసుకోవడానికి కొన్ని సహజ ఇంటి నివారణలు అద్భుతంగా పనిచేస్తాయి. ఇందుకోసం ప్రతిరోజూ రాత్రిపూట గోరు వెచ్చని పాలు తాగడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీంతో మలబద్ధకం, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలు తగ్గుతాయి. అయితే, పాలలో వంటింట్లో లభించే ఒక మసాలా పదార్థాన్ని కలిపితే అది మరింత ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. లవంగాల పొడిని పాలలో కలిపి తాగితే షాకింగ్ ఫలితాలు ఉంటాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లవంగం పాలు తాగడం వల్ల శరీరంలోని రక్తపోటు స్థాయి అదుపులో ఉంటుంది. రక్తపోటును నియంత్రించే లక్షణాలు లవంగాల్లో ఉన్నాయి. అందుకే బీపీ రోగులు లవంగాల పాలు తాగాలని నిపుణులు చెబుతున్నారు. లవంగాల పాలు తాగితే జీర్ణవ్యవస్థను బలపడుతుంది. పొట్టను శుభ్రపరచడంలో లవంగాలు సాయపడతాయి. లవంగం పొడిని పాలలో కలిపి తాగితే జీవ క్రియ వేగవంతం అవుతుంది. లవంగం పాలు తాగటం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఈ పాలు తాగటం వల్ల పెద్దపేగును శుద్ధిచేసి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. లవంగం పాలు తాగితే దంతాలు, ఎముకలు బలపడతాయి. పంటి నొప్పి, నోటి దుర్వాసన, వాపు నుండి ఉపశమనం కలిగిస్తాయి. పంటి నొప్పి, చిగుళ్ళు వాపు, నోటి దుర్వాసన మొదలైన సమస్యల నుంచి దూరం చేస్తుంది. ఉదయం మీ కడుపు సరిగ్గా శుభ్రం కాకపోతే, రాత్రిపూట లవంగాలతో కలిపిన పాలు త్రాగండి. ఇది మీ నిద్రను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇందుకోసం ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక లవంగాన్ని వేసి బాగా మరిగించి, త్రాగడం వల్ల కడుపుకు ప్రయోజనకరంగా ఉంటుంది. లవంగాల పొడి కలిపిన పాలలో కార్మినేటివ్, స్టిమ్యులెంట్ పదార్థాలు ఉంటాయి. ఇవి బీపిని అదుపులో ఉంచుతాయి. అలసటగా ఉన్నప్పుడు ఓ కప్పు లవంగాల పొడి కలిపిన పాలు తాగితే బద్ధకం, అలసట, నీరసం అన్ని క్షణాల్లో మాయమవుతాయి. లవంగాలలో ఉండే కాల్షియం పంటి నొప్పి, నోటి దుర్వాసన, వాపు నుండి ఉపశమనం కలిగిస్తుంది. లవంగం పొడి కలిపిన పాలు తాగితే జీర్ణవ్యవస్థను బలపడుతుంది. పొట్టను శుభ్రపరచడంలో లవంగాలు సాయపడతాయి. ముఖ్యంగా లవంగం పాలు పురుషుల్లో సంతానోత్పత్తికి స్టామినా బూస్టర్‌గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## మందులో కూల్‌డ్రింక్, సోడా కలిపి తాగితే ఇంత డేంజరా?



ఆల్కహాల్‌ను సోడా, కూల్‌డ్రింక్ లేదా ఎనర్జీ డ్రింక్స్‌తో కలిపి తాగడం ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరం. ఈ మిశ్రమాలు శరీరం ఆల్కహాల్‌ను వేగంగా గ్రహించేలా చేసి, త్వరగా మత్తుకు గురిచేస్తాయి. డీహైడ్రేషన్, అలసట, రక్తంలో చక్కెర, కెఫిన్ స్థాయిలను పెంచుతాయి. వైన్ నిపుణురాలు సోనమ్ హాలండ్ ఈ అలవాట్ల వల్ల కలిగే తీవ్ర నష్టాలను వివరించారు. ఎలా తాగినా ఆల్కహాల్ ఆరోగ్యానికి హానికరం. కానీ కొన్నిసార్లు దానిని కొన్ని పదార్థాలతో కలిపి తాగితే అది మరింత ప్రమాదకరంగా మారుతుంది. ముఖ్యంగా విస్కీ, వోడ్కాను సోడా లేదా కూల్ డ్రింక్ వంటి ఎరేటెడ్ పానీయాలతో కలిపినప్పుడు అది ఆరోగ్యానికి మరింత హాని కలిగిస్తుందని వైన్ నిపుణురాలు సోనమ్ హాలండ్ అంటున్నారు. ప్రజలు తరచుగా ఆల్కహాల్ డ్రింక్స్‌తో తప్పు మిక్సర్‌లను ఉపయోగిస్తారు. ఈ కలయికలు అనేక విధాలుగా హాని కలిగిస్తాయని ఆమె అన్నారు. ఒక డ్రింక్‌ను మరొక డ్రింక్‌తో కలపడం వల్ల దాని ప్రభావం మారుతుంది. ఈ అలవాటు కొన్నిసార్లు శరీరానికి సమస్యలను సృష్టిస్తుంది. ఉబ్బరం, అలసట లేదా మరుసటి రోజు కూడా ఆ ప్రభావం ఉంటుంది. కూల్‌డ్రింక్ లేదా సోడాను విస్కీ, వోడ్కాతో కలపడం వల్ల కలిగే నష్టాల గురించి సోనమ్ హాలండ్ వివరించారు. కూల్‌డ్రింక్, సోడా, ఎనర్జీ డ్రింక్స్‌ను విస్కీ, వోడ్కాతో కలిపినప్పుడు అవి శరీరం ఆల్కహాల్‌ను వేగంగా గ్రహించేలా చేస్తాయి. ఈ కలయికను తీసుకున్నప్పుడు, అది త్వరగా రక్తంలో కరిగిపోతుంది. ఆల్కహాల్ ప్రభావాలు చాలా వేగంగా స్పష్టంగా కనిపిస్తుందని ఆమె తెలిపారు. నిజానికి కార్బొనేషన్ వల్ల ఆల్కహాల్ శరీరంలోకి శోషించబడటానికి ఒత్తిడి ఏర్పడుతుంది. దీనివల్ల ఆల్కహాల్ వేగంగా కరిగి శరీరానికి వేగంగా చేరుతుంది. ఫలితంగా శరీరం మరింత డీహైడ్రేషన్‌కు గురవుతుంది. మరుసటి రోజు మీరు మరింత అలసిపోయినట్లు అనిపించవచ్చు. విస్కీ, వోడ్కా కోలా, సోడా లేదా ఎనర్జీ డ్రింక్స్ తో కలిపినప్పుడు అవి పానీయాన్ని గట్టిపరుస్తాయి. ఈ అలవాటు మరింత హానికరం. ఇది శరీరంలో చక్కెర, కెఫిన్ మొత్తాన్ని పెంచుతుంది, ఇది మిమ్మల్ని అలసిపోయేలా చేస్తుందని కూడా వెల్లడించారు.

# పిల్లలు భద్రం..! ఆ మందులపై కేంద్రం హెచ్చరిక

దీని అర్థం పిల్లల మరణాలకు ఔషధంతో నేరుగా సంబంధం లేదు, కానీ పిల్లల భద్రతకు ఈ హెచ్చరిక చాలా ముఖ్యమైనది. చాలా సందర్భాల్లో ఎలాంటి మందులు వాడకుండానే దగ్గు సమస్య దానంతట అదే తగ్గిపోతుంది. అందువల్ల రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు, జలుబు మందులు రాయడంకానీ, ఇవ్వడంకానీ చేయకూడదు. సాధారణంగా ఇలాంటివి 5 ఏళ్లలోపు చిన్నారులకు సిఫార్సు చేయరు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక ముఖ్యమైన ఆరోగ్య హెచ్చరిక జారీ చేసింది. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దగ్గు సిరప్‌లు ఇవ్వకూడదని స్పష్టంగా పేర్కొంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో దగ్గు సిరప్ వల్ల 11 మంది పిల్లలు మరణించినట్లు వార్తలు రావడంతో కేంద్రం ఇటువంటి హెచ్చరిక జారీ చేసింది. రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు, జలుబు మందులు సూచించడంకానీ, ఇవ్వడంకానీ చేయకూడదని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్దేశించింది. ఈమేరకు కేంద్ర వైద్యఆరోగ్యశాఖ శుక్రవారం అన్ని రాష్ట్రాల వైద్యారోగ్య సేవల డైరెక్టర్లకు లేఖలు రాసింది. పరీక్షించిన నమూనాలలో మూత్రపిండాలకు హాని కలిగించే విషపూరిత రసాయనాలు ఏవీ కనుగొనబడలేదని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీని అర్థం పిల్లల మరణాలకు ఔషధంతో నేరుగా సంబంధం లేదు, కానీ పిల్లల భద్రతకు ఈ హెచ్చరిక చాలా ముఖ్యమైనది. చాలా సందర్భాల్లో ఎలాంటి మందులు వాడకుండానే దగ్గు సమస్య దానంతట అదే తగ్గిపోతుంది. అందువల్ల రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు, జలుబు మందులు రాయడంకానీ, ఇవ్వడంకానీ చేయకూడదు. సాధారణంగా ఇలాంటివి 5 ఏళ్లలోపు చిన్నారులకు సిఫార్సు చేయరు. అంతకుమించిన వయసు వారికి ఇలాంటి మందులు వాడేట్లయితే తప్పనిసరిగా ఔషధ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ఎంత మోతాదు ఎంతకాలం ఇవ్వాలన్న విషయంలో నిబంధనలు పాటించాలని కేంద్రం తన లేఖలో పేర్కొంది.



# పీరియడ్స్ తర్వాత ఇలా జరుగుతుందా?



సాధారణంగా అమ్మాయిలకు 3 నుంచి 5 రోజులపాటు ప్రతి నెలా పీరియడ్స్ ప్రక్రియ కొనసాగుతుంది. ఆ తర్వాత రక్తస్రావం ఆగిపోతుంది. కానీ తెల్లటి ఉత్సర్గ (ల్యూకోరియా) వస్తుంది. ఇది ప్రతి ఒక్కరిలో కనిపించే సహజ ప్రక్రియ. ఎందుకంటే ఇది యోనిని శుభ్రం చేయడానికి, ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. అమ్మాయిల్లో పీరియడ్స్ సాధారణం. ఈ ప్రక్రియ ప్రతి నెలా జరుగుతుంది. ఇది ఒక నిర్దిష్ట వయస్సు వచ్చే వరకు కొనసాగుతుంది. సాధారణంగా 3 నుంచి 5 రోజులపాటు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఆ తర్వాత రక్తస్రావం ఆగిపోతుంది. కానీ తెల్లటి ఉత్సర్గ (ల్యూకోరియా) వస్తుంది. ఇది ప్రతి ఒక్కరిలో కనిపించే సహజ ప్రక్రియ. ఎందుకంటే ఇది యోనిని శుభ్రం చేయడానికి, ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కానీ కొంతమందిలో ఇది అధికంగా వెలువడుతుంది. మరికొందరిలో ఇది దుర్వాసన కూడా కలిగిస్తుంది. అటువంటి లక్షణం కనిపించినప్పుడు విస్మరించకూడదు. ఇవి ఒక రకమైన అసాధారణ లక్షణం. కాబట్టి పీరియడ్స్ తర్వాత తెల్లటి ఉత్సర్గ అధికంగా కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. నిజానానికి పీరియడ్స్ తర్వాత తెల్లటి ఉత్సర్గం ఒక రకమైన ఇన్ఫెక్షన్‌కు సంకేతం అని గైనకాలజిస్టులు అంటున్నారు. దీనిని నివారించడానికి మహిళలు ఎల్లప్పుడూ శుభ్రమైన లోదుస్తులను ధరించడం, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వంటి కొన్ని అలవాట్లను అలవర్చుకోవాలి. వీటన్నిటితో పాటు, కొన్ని ఇంటి నివారణలను కూడా ప్రయత్నించవచ్చు. సాధారణంగా పీరియడ్స్ తర్వాత, ఈస్ట్రోజెన్ స్థాయిలు పెరుగుతాయి. దీని వలన గర్భాశయంలో మరింత శ్లేష్మం ఉత్పత్తి అవుతుంది. ఇది తెల్లటి ఉత్సర్గ పెరుగుదలకు దారితీస్తుంది. అండోత్సర్గము సమీపిస్తున్న కొద్దీ ఉత్సర్గం మరింత పెరగవచ్చు. ఇది తెలుపు, క్రీము రంగులో ఉండవచ్చు. పీరియడ్స్ తర్వాత, అండం పరిపక్వం చెందడం ప్రారంభించినప్పుడు కొన్ని రోజుల పాటు తెల్లటి ఉత్సర్గ ఉండవచ్చు. కానీ పీరియడ్స్ తర్వాత తెల్లటి ఉత్సర్గం ఉండటం సాధారణమా కాదా? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. అండోత్సర్గము సమయంలో పీరియడ్స్ ప్రారంభానికి ముందు తెల్లటి ఉత్సర్గం కనిపించడం ప్రతి ఒక్కరిలో జరుగుతుంది. కానీ ఇది దురద, దుర్వాసన కలిగి ఉంటే విస్మరించకూడదు.

# బిజినెస్

## ఈ దీపావళికి బంగారం కొనడం మరింత కష్టం!



దీపావళి సమీపిస్తున్న కొద్దీ, బంగారం, వెండి ధరలు చారిత్రాత్మక గరిష్టాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, పండుగ డిమాండ్, సెంట్రల్ బ్యాంక్ విధానాల వల్ల పసిడి ధరలు మరింత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో బంగారం ధరలు ఇప్పటికే 10 గ్రాములకు రూ .1,18,000 దాటగా, వెండి కిలోకు రూ .1,44,000 దాటింది. దీపావళి రోజు అంటే అక్టోబర్ 21 నాటికి బంగారం రూ .1.22 లక్షలు, వెండి రూ .1.50 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ఆజ్యం పోస్తున్న ప్రపంచ పోకడలు**

అంతర్జాతీయంగా, బంగారం ఔన్స్ కు 3950%–% 4000 డాలర్లకు చేరుకుంటుందని, అలాగే వెండి ఔన్స్ కు 49%–% 50 డాలర్లకు పెరుగుతుందని అంచనా. ఈ ధరల వేగానికి విశ్లేషకులు చెబుతున్న కారణాలు.. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ డోవిష్ (తక్కువ వడ్డీ రేట్లు, వృద్ధికి ప్రాధాన్యం) వైఖరి, బలహీనపడుతున్న అమెరికన్ డాలర్, బలమైన ఈటీఎఫ్ ఇన్‌ఫ్లోలు, భారతదేశ పండుగ, వివాహ సీజన్ల నుండి బలమైన డిమాండ్.

**వెండికి పారిశ్రామిక డిమాండ్**

సౌరశక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ టెక్నాలజీస్ వంటి రంగాల నుండి పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్ కూడా వెండి ర్యాలీకి మద్దతు ఇస్తోంది. సరఫరా పరిమితులు, రూపాయి విలువ తరుగుదల మరింత ఊపందుకుంటోంది.

## విండోస్ 10 వాడుతున్నారా?

## అయితే కొన్ని రోజులే గడువు

విండోస్ 10 వాడుతున్న వారికి త్వరలోనే మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ సపోర్ట్ ఆగిపోనుంది. 2025, అక్టోబర్ 14వ తేదీ నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ విడుదల చేయమని స్పష్టం చేసింది. విండోస్ 10కు సపోర్ట్ ఆపేస్తామని దాదాపు రెండేళ్ల క్రితమే మైక్రోసాఫ్ట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ గడువు కొన్ని రోజుల్లోనే ముగియనుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం విండోస్ 10 వాడుతున్న వారు ఏం చేయాలో మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యూసఫ్ మెహ్దీ తెలిపారు. తన బ్లాగ్ పోస్టులో ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. విండోస్ 10కు మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేసినా ఎప్పటి మాదిరిగానే ఓఎస్ పని చేస్తుందని కంపెనీ తెలిపింది. అయితే, సెక్యూరిటీ అప్డేట్ మాత్రం రావని తెలిపింది. దీంతో భద్రతాపరమైన రిస్కులు, మాల్ వేర్, కంపాటబిలిటీ వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా ఆన్ లైన్‌లో బ్రౌజింగ్ చేసే వారికి హై రిస్క్ ఉంటుంది. సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ అప్డేట్స్ మాత్రం 2028 అక్టోబర్ వరకు కొనసాగుతాయని మైక్రోసాఫ్ట్ తెలిపింది. ఇది ప్రాథమిక స్థాయిలో భద్రతను మాత్రమే అందిస్తామని కంపెనీ తెలిపింది. అలాగే ఆపరేటింగ్ సిస్టమ్ సెక్యూరిటీ అప్డేట్స్ తో పోలిస్తే యాంటీ వైరస్‌లు ఇచ్చే భద్రత అంతంత మాత్రంగానే ఉంటుందని పేర్కొంది. ఒక వేళ పూర్తి స్థాయిలో భద్రత కావాలనుకునే వారు ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్డేట్స్ ప్రోగ్రామ్‌ను ఎంపిక చేసుకోవచ్చని మైక్రోసాఫ్ట్ తెలిపింది. దీనికి కొంత చెల్లించాల్సి ఉంటుంది. 2025, అక్టోబర్ 15వ తేదీ నుంచి డివైజ్ సెట్టింగ్స్‌లో సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్ అందుబాటులోకి ఉంటుందని పేర్కొంది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10ని లక్షలాది మంది వాడుతున్నారు. వారంతా విండోస్ 11కు అప్‌గ్రేడ్ అయ్యేలా చూడాలని మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. అందుకే విండోస్ 11కు అప్‌గ్రేడ్ అవ్వకపోతే సెక్యూరిటీ అప్‌డేట్స్ ఆగిపోతాయి. ఏదైనా కారణంతో విండోస్ 10 కొనసాగించాల్సి వస్తే డబ్బులుపెట్టి ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్డేట్ ప్రోగ్రమ్ కింద ప్రత్యేక సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇందులో కేవలం సెక్యూరిటీ అప్డేట్స్ మాత్రమే వస్తాయి. కొత్త ఫీచర్లు, డిజైన్ మార్పిడి రిక్వెస్టులు, నాన్ సెక్యూరిటీ రిక్వెస్టులు ఉండవు. విండోస్ 10 వినియోగిస్తున్న వారు 11కు మారిపోవడం మంచిదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

## వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలో అందుబాటులోకి డయలర్ హబ్ ఫీచర్..!

ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్ వాట్సాప్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మెటా కంపెనీ యాప్‌ను ఉపయోగిస్తున్నారు. వాట్సాప్‌కు 3.5 బిలియన్లకుపైగా యూజర్లు ఉన్నారు. మేసేజింగ్, ఫొటోలు, వీడియోలు, వాయిస్ కాల్స్, వీడియో కాల్స్, మనీ ట్రాన్స్‌ఫర్ ఫీచర్స్ ఉన్నాయి. అదే సమయంలో ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్స్‌ను తీసుకువస్తూ యూజర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నది. తాజాగా మరో ఫీచర్‌ను తీసుకురాబోతున్నది. ఈ డయలర్ హబ్ ఫీచర్ సాయంతో కాంటాక్ట్ నంబర్ సేవ్ చేసుకునే వీలు కల్పిస్తున్నది. అలాగే ప్రత్యేకంగా చాట్ విండోను సైతం ఓపెన్ చేయాల్సి అవసరం ఉండదు. చాలామంది తమ పనులపై ఎవరికైనా వాట్సాప్ కాల్ చేయాలనుకున్నప్పుడు ప్రస్తుతం నంబర్ సేవ్ చేసుకొని మాట్లాడుతుంటారు. కొత్త వ్యక్తులకు ఎక్కువ ఫోన్లు చేయాల్సిన వచ్చిన సమయంలో ప్రతిసారీ కాంటాక్ట్ నంబర్‌ను సేవ్ చేయాల్సిన ఇబ్బంది ఉంది. అదే సమయంలో మొబైల్ కాంటాక్ట్ లిస్ట్ భారీగా పెరుగుతుంది. వాట్సాప్ తీసుకువస్తున్న కొత్త అప్‌డేట్‌తో మీరు ఇకపై ఎవరికైనా కాల్ చేయడానికి



చాట్‌ను ఓపెన్ చేయాల్సిన అవసరం గానీ.. నంబర్‌ను సేవ్ చేయాల్సిన పని ఉండదు. ఆండ్రాయిడ్, ఐవోఎస్ యూజర్ల కోసం కొత్త కాల్ హబ్ అన్ని కాలింగ్ ఫీచర్స్‌ను ఒకే చోటుకు తీసుకువస్తున్నది వాట్సాప్. యూజర్లు ఇకపై వేర్వేరు స్క్రీన్‌లకు నావిగేట్ చేయకుండా కాల్స్‌ను చేయొచ్చు. కాల్ షెడ్యూల్ పెట్టొచ్చు. డయలర్‌ను ఉపయోగించవచ్చు. కొత్త కాల్స్ ట్యాబ్ ఇప్పుడు ఏకీకృత ఇంటర్‌ఫేస్‌ను కలిగి ఉంది. ఇక్కడి నుంచే యూజర్లు నేరుగా కాల్ చేసుకోవచ్చు. కాల్స్‌ను కాల్‌లను షెడ్యూల్ చేయడంతో పాటు డయలర్ నుంచి నంబర్‌కి డయల్ చేయొచ్చు. ఈ మార్పు కాలింగ్‌ను వేగంగా, సులభతరంగా ఉండనున్నది. యూజర్లు మొదట కాల్స్ బటన్‌పై క్లిక్ చేయాల్సి. ఆ తర్వాత కుడివైపున పైన పస్ల్ గుర్తు కనిపిస్తుంది. ఇందులో న్యూ కాల్ లింక్, కాల్ ఏ నంబర్, న్యూ కాంటాక్ట్, షెడ్యూల్ కాల్స్ ఆప్షన్ కనిపిస్తాయి. ఇందులో ఇందులో కాల్ ఏ నంబర్‌పై క్లిక్ చేస్తే డయలర్ ఓపెన్ అవుతుంది. ఏ నంబర్‌కు అయితే ఫోన్ చేయాలనుకున్నారో ఆ నంబర్ నెంబర్‌ను ఎంటర్ చేసి కాల్ చేయవచ్చు. కాల్‌ను సైతం షెడ్యూల్ చేసుకునే వీలుంటుంది. కొత్త షెడ్యూలింగ్ ఫీచర్ ముందుగానే కాల్‌లను ప్లాన్ చేసుకోవడానికి, చాట్ ద్వారా వివరాలను పంచుకోవడానికి అనుమతి ఉంటుంది. ఇక బిజెనెస్ అకౌంట్స్ ఇప్పుడు వెరిఫికేషన్ బ్యాడ్జ్ అందుకుంటాయి. ఖాతా నిజమైనదా? కదా? అని యూజర్లు సులభంగా గుర్తించేందుకు వీలుంటుంది. ఈ ఫీచర్ మోసాల బారినపడకుండా కాపాడుతుంది. కొత్త కాల్ హబ్ ఫీచర్ కాలింగ్‌ను సులభతరం చేస్తుంది.

## చిన్న బిజినెస్.. పెద్ద మ్యాజిక్!



నేటి రోజుల్లో చిన్న చిన్న వ్యాపార యజమానులందరూ సులభంగా, వేగంగా, సురక్షితంగా పని చేయాలనుకుంటే, ఒక్కసారి ఈ స్మార్ట్ టూల్స్ ప్రయత్నించాల్సిందే!

**పేపర్ ప్లస్ డిజిటల్ మ్యాజిక్**

ఒకప్పుడు నోట్స్ రాస్తే కేవలం కాగితాలకే పరిమితం అయ్యేది. ఒక్క కాగితం మిస్ అయినా, రాసిన మాట, గీసిన డ్రాయింగ్ అంతా మాయం అవుతుంది. ఇప్పుడు 'హుయిన్ డిజిటల్ నోట్‌బుక్'తో ఆ భయం పూర్తిగా తొలగింది. ఇది కేవలం ఒక నోట్‌బుక్ కాదు, పేపర్ ప్లస్ డిజిటల్ టాబ్లెట్. ఇందులో రాసిన ప్రతి అక్షరం, గీసిన ప్రతి లైన్ వెంటనే మీ డివైస్‌లో స్టోర్ అవుతుంది. ఆడియో రికార్డ్ ఫీచర్‌తో, మీ వాయిస్ కూడా నోట్స్‌తో కలిసి రికార్డ్ అవుతుంది. ఒక్క క్లిక్‌తో షేర్ చేసుకోవచ్చు కూడా. పేజీలను మిళితం చేయడం, విడగొట్టడం చాలా సులభం. ముఖ్యమైన విషయాలను హైలైట్ చేయడానికి సులభమైన టూల్స్ కూడా ఉన్నాయి. ధర రూ. 7,105 ల ప్యాక్‌లో ఒక హుయిన్ నోట్, ఏ ఐ నోట్ ప్యాడ్, యూఎస్బీ కేబుల్, మాగ్నెటిక్ పెన్ స్లీవ్, రీఫిల్స్, ప్లాస్టిక్ పెన్ నిబ్స్, మార్గదర్శక పుస్తకంతో వస్తుంది.

**ఒక్క కార్డు చాలు!**

ఒకప్పుడు పాత పేపర్ విజిటింగ్ కార్డ్ అంటే స్టేటస్ సింబల్. 'ఇదిగో నా కార్డ్' అంటూ ఇచ్చేసి స్టయిల్ కొట్టేవాళ్లు. కాని, నిజం చెప్పాలంటే ఆ కార్డుల ఫ్యూచర్ బాగుండేది కాదు. రోజుల తరబడి జేబులో ముడిగి, కాఫీ కప్పుల కింద నలిగి, చివరికి ఏ డస్ట్‌బిన్‌లోనో ఎండ్ అయ్యేది. అలాంటప్పుడు వాటికోసం అనవసరంగా ఖర్చు ఎందుకు చేయటం. కేవలం, ఒక్క టాప్‌తోనే మీ పేరు, నంబర్, వెబ్‌సైట్, సోషల్ మీడియా అన్నీ ఎదుటివారి మొబైల్‌లో బజ్ అయ్యే మాయ చేస్తుంది ఈ 'టాప్‌మో స్మార్ట్ బిజినెస్ కార్డ్'. ఇందులో చిన్న లోగో, క్యూ ఆర్ కోడ్, లైఫ్‌టైమ్ వాలిడిటీ అన్నీ రెడీ! యాప్ డౌన్‌లోడ్ అనే తలనొప్పి లేదు, 'కార్డులు అయిపోయాయి' అనే టెన్షన్ లేదు. ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవచ్చు కూడా. ధర కేవలం రూ. 599 మాత్రమే! స్మాల్ బిజినెస్ ఓనర్స్‌కు కస్టమర్ డేటా, ఫైనాన్స్ రికార్డులు, ప్రాజెక్ట్ ఫైల్స్ అన్నీ రక్షించుకోవాలంటే పెద్ద సర్వర్ అవసరమా? లేనే లేదు! బిజినెస్ డీటైల్స్ అన్నీ ఒకే చోట, సురక్షితంగా ఉంచాలంటే 'అప్రికార్న్ ఏజిస్ ప్యాడ్‌లాక్' బెస్ట్ ఆప్షన్. 480 జీబీ స్టోరేజ్, 256%–%బిట్ ఎన్‌క్రిప్షన్, రగ్‌డ్ బాడీ, టూ స్టెప్ వెరిఫికేషన్‌తో ఏ ఫైల్ అయినా సేఫ్‌గా స్టోర్ చేస్తుంది. ఇది కేవలం స్టోరేజ్ సర్వర్ మాత్రమే కాదు, చిన్న బిజినెస్‌కి నమ్మకమైన డేటా గార్డు. ఆఫీస్‌లోనైనా, ఇంట్లోనైనా, ట్రావెల్‌లోనైనా సులభంగా ఉపయోగించవచ్చు. చిన్న, పోర్టబుల్ బాడీతో జేబులోనైనా పెట్టుకుని క్యారీ చేయవచ్చు. ఏకకాలంలో డేటా యాక్సెస్, బ్యాకప్, షేర్ అన్నీ సులభం. ధర రూ. 49,325.

## భారత్ నా మాతృభూమి, దేవాలయం లాంటిది పాకిస్తాన్ మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు

భారత మూలాలున్న పాకిస్తాన్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఇటీవలికాలంలో తరుచూ పాకిస్తాన్ క్రికెట్ బోర్డును ఎండగడుతూ, భారత్‌పై ప్రేమను వ్యక్తపరుస్తున్న డానిష్.. తాజాగా మరోసారి అలాంటి వ్యాఖ్యలే చేశాడు. భారత్‌పై అతి ప్రేమను ఒలకబోస్తున్నాడని ?కొందరు పాకిస్తానీలు కామెంట్లు చేస్తున్న నేపథ్యంలో డానిష్ ఇలా స్పందించాడు. ఇటీవలికాలంలో కొందరు పాకిస్తానీలు నన్ను ప్రశ్నిస్తున్నారు. భారత మూలాలున్నా, క్రికెటర్‌గా ఎదిగేందుకు పాకిస్తాన్ ఇన్ని అవకాశాలు ఇస్తే.. భారత్‌కు సానుకూలంగా ఎందుకు మాట్లాడతావని నిలదీస్తున్నారు. భారత పౌరసత్వం కోసం ప్రయత్నిస్తున్నావని కామెంట్లు చేస్తున్నారు. నాపై సోషల్‌మీడియా వేదికగా జరుగుతున్న ఈ మాటల దాడిపై స్పందించాల్సిన సమయం వచ్చింది. ముందుగా పాకిస్తాన్ ప్రజలకు నేను కృతజ్ఞుడిని. వారి నుంచి నాకు ఎంతో ప్రేమ లభించింది. అయితే కొందరు మాత్రం నా పట్ల చాలా వ్యతిరేక భావంతో వ్యవహరించారు. ముఖ్యంగా



పాకిస్తాన్ క్రికెట్ బోర్డు. పీసీబీలోని కొందరు అధికారుల నుంచి నేను తీవ్ర వివక్షను ఎదుర్కొన్నాను. ఓ దశలో బలవంతంగా మతం మార్పించేందుకు కూడా ప్రయత్నాలు జరిగాయి. కొందరు నేను భారత పౌరసత్వం ఆశిస్తున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ ప్రస్తుతానికి నాకు అలాంటి ఉద్దేశం లేదు. భవిష్యత్తులో అలాంటి అవసరం ఉన్నా, %జూూూ% లాంటి చట్టాలు అందుబాటులో ఉన్నాయి. పౌరసత్వం కోసం నేను భారత్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తున్నాననడం చాలా తప్పు. భారత్ నా పూర్వీకుల భూమి. అది నాకు దేవాలయం లాంటిది. పాకిస్తాన్ నా జన్మభూమే. కానీ భారత్ నా మాతృభూమి అంటూ తన '%శ%' ఖాతాలో రాసుకొచ్చాడు. కాగా, డానిష్ కనేరియా పాకిస్తాన్‌లో పుట్టి పెరిగనప్పటికీ.. అతని పూర్వీకుల మూలాలు భారత్‌లోని గుజరాత్ ప్రాంతంలో ఉన్నట్లు తెలుస్తుంది. 1980 డిసెంబర్ 16న పాకిస్తాన్‌లోని లాహోర్‌లో జన్మించిన డానిష్.. 61 టెస్టుల్లో 261 వికెట్లు, 18 వన్డేల్లో 15 వికెట్లు తీసి పాక్ తరఫున గొప్ప స్పిన్నర్‌గా పేరు తెచ్చుకున్నాడు. అయితే స్పాట్ ఫిక్సింగ్ వివాదంలో ఇరుక్కోవడంతో అతని కెరీర్ అర్ధంతరంగా ముగిసింది. దీని కారణంగా అతను జీవితకాల నిషేధం ఎదుర్కొన్నాడు. ప్రస్తుతం అతను కుటుంబంతో పాటు అమెరికాలో ఉంటున్నాడు.

## మహిళల వరల్డ్ కప్... పాక్‌తో మ్యాచ్‌లో భారత్ ఫస్ట్ బ్యాటింగ్

ఇంటర్నెట్ డెస్క్: మహిళల వన్డే ప్రపంచ కప్‌లో మరో ఆసక్తికరమైన పోరుకు వేళైంది. కొలంబో వేదికగా భారత్ – పాకిస్థాన్ మ్యాచ్ మరికాసేపట్లో జరగనుంది. పురుషుల ఆసియా కప్‌లో ఇరు జట్ల మధ్య వివాదాలు చోటు చేసుకోవడం తెలిసిందే. ఇప్పుడు మహిళా జట్ల మధ్య పోటీపైనా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో టాస్ నెగ్గిన పాకిస్థాన్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత టీమ్ఇండియా బ్యాటింగ్ చేయనుంది. శ్రీలంకపై హాఫ్ సెంచరీ చేసిన అమన్ జ్యోత్‌కు బదులు రేణుకా సింగ్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చింది.

**తుది జట్లు:**

భారత్: ప్రతీకా రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), జేమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్ కీపర్), స్నేహ్ రాణా, రేణుకా సింగ్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి

పాకిస్థాన్: మునీబా అలీ, సదాఫ్ షర్మాస్, సిద్రా అమిన్, అలియా రియాజ్, సిద్రా నవాజ్ (వికెట్ కీపర్), ఫాతిమా సనా (కెప్టెన్), నటాలియా పర్వేజ్, డయానా బేగ్, నష్రా సంధు,



సాదియా ఇక్బాల్

**అలాంటి ప్రశ్నలకు అవకాశం లేదు**

భారత్ – పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్‌కు ముందు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు జరిగాయి. టీమ్ఇండియా తరఫున బౌలింగ్ కోచ్ అవిష్కర్ సాల్వి హాజరయ్యాడు. అతడి ముందు పాక్‌కు చెందిన ఓ జర్నలిస్ట్ 'ఆసియా కప్' వివాదాలను తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. అయితే, మీడియా మేనేజర్ వెంటనే కలగజేసుకొని 'ఆ ప్రశ్నకు ఇక్కడ సమాధానం ఇవ్వడం జరగదు' అని స్పష్టం చేశారు. భారత్ – పాక్ మధ్య ఇప్పటి వరకు అంతర్జాతీయంగా 27 మ్యాచుల్లో తలపడ్డాయి. అయితే, 24–3 తేడాతో భారత్‌దే ఆధిపత్యం. ఇక వన్డేల్లో ఒక్కసారి కూడా భారత్‌పై పాక్ గెలవలేదు. ఆ మూడు మ్యాచులు కూడా టీ20ల్లోనే విజయం సాధించింది.

# స్పోర్ట్స్

## వన్డే కెప్టెన్‌గా ఎంపిక.. శుబ్‌మన్ గిల్ 'బోల్డ్' రియాక్షన్



టీమిండియా వన్డే కెప్టెన్‌గా ఎంపిక కావడం పట్ల శుబ్‌మన్ గిల్ హర్షం వ్యక్తం చేశాడు. వన్డేల్లోనూ జట్టుకు సారథ్యం వహించడం తనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నాడు. వరల్డ్‌కప్ గెలవడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా గిల్ పేర్కొన్నాడు. కాగా ఆస్ట్రేలియా పర్యటన నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి వన్డే, టీ20 జట్లను శనివారం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అనూహ్య రీతిలో రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించిన బోర్డు.. అతడి స్థానంలో గిల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించింది. వన్డే వరల్డ్‌కప్–2027 టోర్నీని దృష్టిలో పెట్టుకుని ముందుగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు.

**ప్రపంచకప్ గెలవడమే లక్ష్యం**

ఈ నేపథ్యంలో తాను వన్డే కెప్టెన్‌గా ఎంపిక కావడం పట్ల టెస్టు సారథి శుబ్‌మన్ గిల్ స్పందించాడు. "వన్డే క్రికెట్‌లో జాతీయ జట్టును ముందుకు నడిపించడం నాకు దక్కిన గొప్ప గౌరవం. చాంపియన్ జట్టుకు సారథిగా ఎంపిక కావడం గర్వంగా ఉంది. నేను కూడా జట్టును గొప్పగా ముందుకు నడిపించాలనే ఆశిస్తున్నా. వరల్డ్‌కప్ కంటే ముందు మేము 20 వరకు వన్డేలు ఆడబోతున్నాము. ప్రపంచకప్ గెలవడమే లక్ష్యంగా ముందుకు సాగుతాం. ప్రతి ఒక్క ఆటగాడు తమ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలనే కోరుకుంటాడు. నేను కూడా అంతే. సౌతాఫ్రికాలో జరిగే ఐసీసీ టోర్నీకి మేము పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతాము. వరల్డ్‌కప్ గెలుస్తాం" అని శుబ్‌మన్ గిల్ పేర్కొన్నాడు.

**రోహిత్ ఖాతాలో రెండు**

కాగా చివరగా 2011లో మహేంద్ర సింగ్ ధోని సారథ్యంలో వన్డే వరల్డ్‌కప్ గెలిచిన టీమిండియా.. 2023లో సొంతగడ్డపై రోహిత్ శర్మ కెప్టెన్సీలో రన్నరప్‌గా నిలిచింది. అయితే, ఈ ఏడాది ఐసీసీ వన్డే చాంపియన్స్ ట్రోఫీ–2025లో మాత్రం విజేతగా నిలిచింది. తద్వారా కెప్టెన్‌గా రోహిత్ శర్మ ఖాతాలో రెండు ఐసీసీ టైటిళ్లు చేరాయి. అంతకుముందు టీ20 ప్రపంచకప్–2024 టోర్నీలోనూ కెప్టెన్ హోదాలో రోహిత్ భారత్‌ను చాంపియన్‌గా నిలిపిన సంగతి తెలిసిందే.

**అనూహ్య రీతిలో**

ఆ తర్వాత అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ.. ఇటీవలే టెస్టులకు కూడా రిటైర్మెంట్ ప్రకటించాడు. వన్డేల్లో కొనసాగుతానని స్పష్టం చేసిన రోహిత్ శర్మ పది కిలోల బరువు తగ్గి ఫిట్‌నెస్‌ను మరింత మెరుగుపరచుకున్నాడు. వన్డే వరల్డ్‌కప్–2027 ఆడటమే లక్ష్యంగా తనను తాను తీర్చిదిద్దుకుంటున్న తరుణంలో అనూహ్య రీతిలో కెప్టెన్సీ కోల్పోయాడు. కాగా 2027లో సౌతాఫ్రికా– జింబాబ్వే– నమీబియా ఉమ్మడిగా వన్డే వరల్డ్‌కప్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వబోతున్నాయి.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్




# నాగశౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తిక్' టీజర్ వచ్చేది అప్పుడే.!

యువ హీరో నాగశౌర్య ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. గతంలో ఆయన నటించిన పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఎలాగైన హిట్ కొట్టాలానే కసితో ఉన్నాడు. ఈ క్రమంలోనే వరుస సినిమాలను ఓకే చేస్తున్నాడు. ఈ క్రమంలోనే కొత్త దర్శకుడు రామ్ దేశిన డైరెక్షన్‌లో నాగశౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తిక్' అనే ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నాడు. శ్రీవైష్ణవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే తాజాగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా టీజర్‌ను రేపు ఉదయం 11.57 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

# ఓటీటీలోకి 'త్రిబాణధారి బార్బరిక్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!




నటులు సత్యరాజ్, ఉదయభాను, వశిష్ఠ ఎన్.సింహ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం త్రిబాణధారి బార్బరిక్. ఈ సినిమాకు మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించగా.. సత్యం రాజేశ్, సాంచీ రాయ్, వీటీవీ గణేశ్, క్రాంతి కిరణ్, మేఘన తదితరులు కీలక పాత్రల్లో నటించారు. విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించగా ఇన్‌ఫ్యూజన్ బ్యాండ్ సంగీతం అందించింది. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశను పరిచింది. మరోవైపు ఈ సినిమా డిజాస్టర్ అవ్వడం వలన మనస్థాపం చెందిన దర్శకుడు భావోద్వేగానికి గురవ్వడంతో పాటు తన కష్టానికి తగిన ఫలితం దక్కలేదని మీడియా ముందే చెప్పుతో కొట్టుకున్నారు. దీంతో ఈ మూవీ గురించి వైరల్ అయింది. అయితే వివాదాస్పదంగా మారిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక సన్ నెక్ట్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. శ్యామ్ కుమార్ (సత్యరాజ్), పేరుగాంచిన మానసిక వైద్య నిపుణుడు. తన కొడుకు, కోడలు మరణించడంతో, మనవరాలు సుధ (మేఘన)ని అతను ప్రేమగా, జాగ్రత్తగా పెంచుకుంటున్నాడు. ఒక రోజు సుధ స్కూల్‌కు వెళ్లిన తర్వాత అదృశ్యమవుతుంది. దీంతో ఆందోళన చెందిన శ్యామ్ వెంటనే పోలీసులను సంప్రదిస్తాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తారు. అయితే, ఆ తర్వాత ఏం జరిగింది? సుధ అదృశ్యానికి గల కారణం ఏమిటి? ఈ ఊరిలోని రహస్యమైన వ్యక్తి రామ్ (వశిష్ఠ ఎన్. సింహా) లేదా కుఖ్యాత లేడీ డాన్ వాకిలి పద్మ (ఉదయభాను)కు ఈ ఘటనతో ఏదైనా సంబంధం ఉందా? వీరిద్దరూ డబ్బు కోసం చేస్తున్న రహస్య, అక్రమ వ్యవహారాలు ఏమిటి? సుధ మిస్సింగ్ కేసులో దాగిన నిజాలు ఏమిటి? శ్యామ్ తన మానసిక నైపుణ్యాన్ని ఉపయోగించి ఈ కేసును ఛేదించగలిగాడా? లేక ఆ రహస్యం అలాగే మిగిలిపోయిందా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# తమిళ నటుడు సూరి, సుహాస్ సినిమా షూటింగ్‌లో ప్రమాదం.. సముద్రంలో పడవ బోల్తా..

ప్రముఖ తమిళ నటుడు సూరి మరియు తెలుగు నటుడు సుహాస్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'మండాడి' సినిమా షూటింగ్‌లో పెద్ద ప్రమాదం జరిగింది. తమిళనాడులోని రామనాథపురం జిల్లా, తొండి సముద్రతీర ప్రాంతంలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్న సమయంలో సాంకేతిక నిపుణులు ప్రయాణిస్తున్న పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పడవలో ఉన్న ఇద్దరు వ్యక్తులు నీట మునిగిపోయారు. అలాగే, సుమారు కోటి రూపాయల విలువైన కెమెరాలు, ఇతర సాంకేతిక సామాగ్రి పూర్తిగా ధ్వంసమై, నీటిలో మునిగిపోయాయి. దీంతో యూనిట్ సభ్యులు వెంటనే అప్రమత్తమై నీట మునిగిన ఇద్దరిని కాపాడటంతో ప్రాణనష్టం తప్పింది. నటులు సూరి, సుహాస్ ఈ సమయంలో పడవలో లేకపోవడం వల్ల సురక్షితంగా ఉన్నారు. జాతీయ అవార్డు గ్రహీత వెట్రిమారన్ నిర్మాతగా, మాతిమారన్ పుగళేంధి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ సినిమా ద్విభాషా చిత్రంగా (తమిళం, తెలుగు) తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో సూరి హీరోగా నటిస్తుండగా.. సుహాస్ విలన్‌గా నటిస్తున్నాడు.





# జాక్వెలిన్ ఫెర్నాండేజ్ అందం చూడతరమా..? ఫ్యాషన్ వీక్‌లో మెరుపులు

గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ ఇండియావైడ్‌గా సూపర్ క్రేజ్ సంపాదించుకున్న భామల్లో ఒకరు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఎప్పటికప్పుడు కొత్త కొత్త లుక్స్‌లో కనిపిస్తూ సోషల్ మీడియాను షేక్ చేస్తుంటుంది. లండన్ ఫ్యాషన్ వీక్ అనామిక ఖన్నా షోలో హొయలు పోతూ కెమెరాకు ఫోజులిచ్చిన జాక్వెలిన్ ఫెర్నాండేజ్ తాజాగా మరో ఈవెంట్‌లో తళుక్కున మెరిసింది. ఈసారి పారిస్ ఫ్యాషన్ వీక్ 2025లో బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో సందడి చేసింది. జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వేలాడుతున్న హియర్ రింగ్స్‌తో చేతిలో హ్యాండ్ పర్స్ పట్టుకొని లైటింగ్స్ మధ్య హొయలు పోతూ కెమెరాలకు ఫోజులిచ్చింది. బ్లాక్ డ్రెస్‌లో నక్షత్రంలా మెరిసిపోతూ కుర్రకారు మతులు పోగొడుతోంది. కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్ సినిమాలతో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న జాక్వెలిన్ త్వరలో తెలుగులో ఓ సినిమా చేసేందుకు రెడీ అవుతుందంటూ సోషల్ మీడియాలో ఓ వార్త హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ భామ టాలీవుడ్ డైరెక్టర్‌తో ఫీ మేల్ సెంట్రిక్ సబ్జెక్టుతో ఓ సినిమా చేసేందుకు రెడీ అయిందని తెలుస్తుండగా.. దీనిపై రానున్న రోజుల్లో ఏమైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి.

# డ్యూడ్ 'సింగారి చిన్నదాని' గురించి విన్నావా?




తమిళ డబ్బింగ్ చిత్రాల ద్వారా ప్రదీప్ రంగనాథన్ టాలీవుడ్‌కు దగ్గరయ్యాడు. ఈ క్రమంలోనే లవ్‌టుడే, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ చిత్రాలతో మెప్పించాడు. అయితే, ఆయన తాజాగా డ్యూడ్ అనే కొత్త సినిమాతో వస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ నుంచి మరో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. దర్శకుడు కీర్తీశ్వరన్ తెరకెక్కిస్తున్నారు. ప్రేమలు సినిమాతో గుర్తింపు పొందిన మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. సంగీతం సాయి అభ్యంకర్ అందిస్తున్నారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 17న ఈ చిత్రం విడుదల కానుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com